ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

తాడేపల్లిగూడెం
: fb.com/vaartha Digital

Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam

24-5-2025 శనివారం సంపుటి: 31 సంచిక: 113 పేజీలు: 10+4 వెల: 6.50

హింసను వీడుతున్న ఈశాన్యం: ప్రధాని మోడీ

రాజీనామా యోచనలో బంగ్లా చీఫ్ యూనస్

5లో

# అమరావతిని నోటిఫై చేయండి

## కేంద్రాన్ని కోరిన సిఎం చంద్రబాబు

ఢిల్లీలో కేంద్ర మంత్రులు అమిత్‌షా, రాజ్‌నాథ్, నిర్మలా సీతారామన్, జితేంద్రసింగ్, ప్రహ్లాద్ జోషి, సిఆర్ పాటిల్‌తో భేటీ

పునర్విభజన చట్టం హామీలు అమలు చేయాలి

నిధుల బకాయిలు పూర్తిగా ఇవ్వాలి

ఢిల్లీలో మీడియాతో సిఎం చంద్రబాబు

కేంద్రమంత్రులు రాజ్‌నాథ్‌సింగ్, నిర్మలా సీతారామన్, జితేంద్రసింగ్, ప్రహ్లాద్‌జోషి, సిఆర్ పాటిల్‌తో శుక్రవారం సిఎం చంద్రబాబు న్యూఢిల్లీలో సమావేశమయ్యారు. రాష్ట్ర అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలు, కేంద్రం నుంచి లభించవలసిన సాయంపై వారితో క్షుణ్ణంగా చర్చించారు.



శుక్రవారం న్యూఢిల్లీలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో భేటీ అయిన సిఎం చంద్రబాబు. చిత్రంలో కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు

**విజయవాడ మే 23 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర విభజన జరిగి 10 ఏళ్ల పూర్తయినందున అమరావతిని రాజధానిగా పునర్విభజన చట్టంలో పెట్టి నోటిఫై చేయాలని కేంద్రాన్ని కోరినట్టు ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. శుక్రవారం ఢిల్లీ పర్యటనలో భాగంగా పలువురు కేంద్ర మంత్రులతో భేటీ అనంతరం సిఎం చంద్రబాబు మీడియాతో మాట్లాడారు. 2019-24 మధ్య ఏపిలో భారీగా విధ్వంసం జరిగింది. వైకాంగ్రెస్‌పార్టీ చేసిన విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని గాడిన పెట్టాలంటే పదేళ్లు పడుతుంది. మా ప్రభుత్వం రాగానే రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చాం. అందుకు అనుగుణంగా అన్ని ప్రయత్నాలు చేస్తున్నాం. గత ప్రభుత్వం రూ.1.20 లక్షల కోట్ల బిల్లులు చెల్లించకుండా బకాయిలు పెట్టింది. ఈ ఏడాదిలో రాష్ట్రానికి అత్యధికంగా పెట్టుబడులు వచ్చాయి. ఢిల్లీకి వచ్చిన ప్రతిసారి ఏడుగురు కేంద్రమంత్రులను కలుస్తున్నాం. సూర్యఘర్ కింద 35 లక్షల కుటుంబాలకు విద్యుత్ ఇవ్వాలని ఆకాంక్షించాం. ఈపథకంకింద ప్రతి నియో >>2

# రూ. 2,065 కోట్లతో ఓర్వకల్లు, కొప్పర్తి ప్రాజెక్టు

## మౌలిక సదుపాయాలతో పాటు 'వాక్ టు వర్క్' విధానం

**విజయవాడ,మే 23,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ఓర్వకల్లు,కొప్పర్తి పారిశ్రామిక నోడ్‌లను రూ.2,065 కోట్లతో ప్రభుత్వం అభివృద్ధి చేస్తోంది. దీనికి సంబంధించిన ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్‌మెంట్ అండ్ ఇంప్లిమెంటేషన్ ట్రస్ట్(నిక్‌డిట్) ఆమోదించింది. సంబందిత సమాచారాన్ని మీడియాకు విడుదల చేసింది.ఓర్వకల్లు నోడ్‌లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి రూ.1,120.81 కోట్లు,కొప్పర్తిలో రూ.944.30 కోట్లను ఖర్చు చేయనుంది. ప్రాజెక్ట్ మొదటి దశలో సర్వే, డిజైన్లు, నిర్మాణం, టెస్టింగ్,రోడ్లు,డ్రెయిన్లు, కల్వర్టులు,వంతెలను,పార్కులోని పరిశ్రమలకు అవసరమైన నీటి సరఫరా పనులు,మురుగునీటి శుద్ధి ప్లాంట్లు, విద్యుత్ సరఫరా పనులకు ఈ మొత్తాన్ని ఖర్చు చేయనుంది. మల్టీ ప్రొడక్ట్ ఇండస్ట్రియల్ క్లస్టర్లుగా నోడ్‌ను అభివృద్ధి చేసేలా ప్రతిపాదించింది. ప్రపంచస్థాయి మౌలిక సదుపాయాలతో పాటు వాక్ టు వర్క్ విధానానికి ప్రాధాన్యం కల్పించేలా నోడ్‌ల అభివృద్ధి చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ పనుల నిర్వహణకు గుత్తేదారుల ఎంపిక కోసం ఎపిఐఐసి ఇపిసి విధానంలో టెండర్లు పిలిచింది. బిడ్‌ల దాఖలుకు జూన్ 12 తుది గడువుగా నిర్థేశించింది. అదే రోజు సాంకేతిక బిడ్‌ల పరిశీలన పూర్తి చేస్తామని అధికారులు తెలిపారు. పనులు దక్కించుకున్న గుత్తేదారుకు 30 రోజుల్లో లెటర్ ఆఫ్ అవార్డు (ఎల్‌వోఏ) అందిస్తామని పేర్కొన్నారు. రెండు నోడ్‌లు అందుబాటులోకి వస్తే రాష్ట్రంలో ఉపాధి అవకాశాలు,ఎగుమతులు గణనీయంగా పెరిగే అవకాశం ఉందని ప్రభుత్వం పేర్కొంది.ఓర్వకల్లు నోడ్ హైదరాబాద్-బెంగుళూరు ఇండస్ట్రియల్ కారిడార్(హెచ్‌బిఐసి)లోభాగంగా కర్నూలు జిల్లాలో ఓర్వకల్లు దగ్గర సుమారు >>2



ప్రమాదంలో నుజ్జునుజ్జయిన కారు

## లారీ, కారు ఢీ: ఆరుగురు దుర్మరణం

### ప్రకాశం జిల్లాలో ఘోర ప్రమాదం

**ఒంగోలు, ప్రభాతవార్త:** ప్రకాశం జిల్లా కొమరోలు మండలం తాటిచెర్ల మోటు గ్రామ సమీపంలోని అమరావతి అనంతపురం జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. లారీ, కారు ఢీకొన్న సంఘటనలో ఆరుగురు అక్కడికక్కడే మృతి చెందారు. మరో ఇద్దరు చిన్నారులకు తీవ్ర గాయాలు కావడంతో వారిని 108 వాహనంలో గిద్దలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతులలో ఇద్దరు మహిళలు నలుగురు పురుషులు ఉన్నారు. మృతులుబాపట్ల మండలం >>2



# త్వరలో వెంకన్న సత్వర దర్శనం

## ఎఐతో సామాన్యభక్తులకు అందుబాటులోకి

### గూగుల్, టిసిఎస్ సహకారంపై టిటిడి అడుగులు

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** రోజులు...గంటల తరబడి ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనానికి నిరీక్షణ లేకుండా సకాలంలో వీలైనంత త్వరగా భక్తులకు దేవుని వీక్షణభాగ్యం కలిగించేలా తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు కసరత్తు చేస్తున్నారు.కొండకు వస్తే నాలుగుగంటల్లోనే ఆ దేవుని దర్శనభాగ్యం చేయించాలనే ప్రణాళికలు ఆచరణలోకి తీసుకువచ్చే దిశగా టిటిడి ఛైర్మన్ బొల్లినేని రాజగోపాల్‌నాయుడు, టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపుఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరి కృత్రిమమేధ (ఏఐ-ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్)సహకారం గూగుల్, టిసిఎస్‌తో ఒప్పందం కుదుర్చుకునేలా అధ్యయనం చేస్తున్నారు. ఇప్పటికే టిటిడి అధికారులు టెండర్లు కూడా ఆహ్వానించింది. తిరుమలలో భక్తులు వేచివుండే వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్ కంపార్టుమెంట్లు, వెలుపల క్యూలైన్ల వద్ద ఏఐ కెమెరాలను ఏర్పాటు చేయనున్నారు. ఏఐ సేవలకోసం ప్రతి భక్తుడికి >>2

# కోవిడ్‌పై ఆందోళన వద్దు

## జాగ్రత్తలు అవసరం: మంత్రి సత్యకుమార్ యాదవ్




శుక్రవారం కోవిడ్ వ్యాప్తిపై సమీక్ష జరుపుతున్న మంత్రి సత్యకుమార్ యాదవ్

**విజయవాడ,మే23,ప్రభాతవార్తప్రతినిధి:**రాష్ట్రంలో తరుణ వ్యాధులను నియంత్రించేందుకు అన్ని ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు వైద్యఆరోగ్యశాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. రాష్ట్రంలో ప్రారంభంకానున్న వర్షాకాలంలో సంక్రమించే వ్యాధుల నివారణ కోసం సంబంధిత అన్ని శాఖల సమన్వయంతో సమర్థవంతంగా కృషి చేయాలని ఆరోగ్య శాఖా మంత్రి అధికారుల్ని ఆదేశించారు. కొవిడ్ సంక్రమణలు,తరుణ వ్యాధులను అరికట్టేందుకు సమాయత్తంపై మంత్రి సమీక్షను ఆయన శుక్రవారం తన కార్యాలయంలో నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అపరిశుభ్రత, కలుషిత నీరు మరియు దోమ కాటు ద్వారా కలిగే సీజనల్ వ్యాధుల వలన ప్రజల జీవన నాణ్యత, ఉత్పాదకతలు దెబ్బతింటున్న నేపథ్యంలో ఈ రానున్న వర్షాకాలంలో ఆయా వ్యాధులను అదుపు చేయడానికి అవసరమైన అన్ని చర్యలూ తీసుకోవాలని మంత్రి సూచించారు. వర్షాకాలపు వ్యాధులు, కొన్ని చోట్ల వెల్లడవుతున్న దృష్ట్యా ఆధునిక టెక్నాలజీతో దోమలపై యుద్ధం డ్రోన్లు, మస్కటీర్ వంటి యాప్‌లను వినియోగించుకుని రానున్న వర్షాకాలం, తదనంతరం దోమల వ్యాప్తిపై పటిష్టమైన చర్యలు చేపట్టాలని, ఈ దిశలో సత్ఫలితాలతో వ్యాధుల్ని అరికట్టవచ్చని మంత్రి సత్యకుమార్ యాదవ్ వ్యాఖ్యానించారు. అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం జిల్లాలతో పాటు దోమలు ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో డ్రోన్ల ద్వారా దోమల నిరోధక రసాయనాలను చిమ్మటంతో మంచి ఫలితాలుంటాయని అన్నారు. అదే విధంగా దోమల సాంద్రతను గుర్తించడానికి ఉపయోగపడే మస్కటీర్ యాప్ ను కూడా వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు.

సమిష్టి పోరాటం అవసరం అపరి శుభ్రత, నీటి కాలుష్యం, నీటి నిల్వ, డ్రైనేజీ వ్యవస్థ వైఫల్యం, బహిరంగ మల విసర్జన వలన సంక్రమించే వ్యాధులను అరికట్టడానికి ఆయా శాఖల స్థానిక అధికారులతో సమన్వయం చేసుకుని మంచి ఫలితాల్ని సాధించేందుకు స్థానిక జిల్లా, క్షేత్ర స్థాయి అధికారులు కృషి చేయాలని మంత్రి సూచించారు.

గత సంవత్సరాల డేటా ఆధారంగా ఈ సమస్యలు ఎక్కువగా ఉన్న ప్రాంతాల(హాట్ స్పాట్స్) వివరాల్ని ఆయా శాఖల అధికారులకు తెలిపి తగు నివారణ చర్యలు చేపట్టేలా చూడాలని మంత్రి ఆదేశించారు. అవసరాల మేరకు బ్లీచింగ్ పౌడరు మరియు క్లోరిన్ ట్యాబ్లెట్లు అందుబాటులో ఉండేలా ఆయా శాఖలను అప్రమత్తం చేయాలని అన్నారు. >>2

### కడపలో కరోనా పాజిటివ్ కేసు

**కడప, మే 23:** దేశవ్యాప్తంగా కరోనా వ్యాప్తి చెందుతుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా కరోనా కేసులు నమోదు అవుతున్నాయి. ఈ కోవలోనే నంద్యాల జిల్లాకు చెందిన వ్యక్తి తీవ్ర జ్వరంతో కడప రిమ్స్‌లో చేరారు. ఆయనకు కరోనా పాజిటివ్‌గా వైద్యులు నిర్ధారించారు.

## కొడాలి నానిపై త్వరలో లుకవుట్ నోటీసులు?

**విజయవాడ,మే 23,ప్రభాతవార్త ప్రతినిధి:** మాజీ మంత్రి,వైఎస్సార్సీ నేత కొడాలి నానిపై త్వరలో లుకౌట్ నోటీసులు జారీ అయ్యే అవకాశముంది. నాని అక్రమాలపై ఇప్పటికే విజిలెన్స్ విచారణ జరుగుతోంది. ఈ నేపథ్యంలో తప్పుడు చిరునామాతో పాస్‌పోర్టు సృష్టించి విదేశాలకు వెళ్లే అవకాశమున్నందున ఆయనపై చర్యలు తీసుకోవాలని సిఐడి అదనపు డిఐజి కృష్ణా జిల్లా ఎస్పీ ఆర్.గంగాధరరావు లేఖ రాశారు. దీంతో ఈ అంశాన్ని సంబంధిత అధికారులు పరిశీలిస్తున్నారు. తెలంగాణ చిరునామాతో కొడాలి నాని పాస్‌పోర్టు సృష్టించుకొని విదేశాలకు వెళ్లేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు పోలీసు వర్గాలు గుర్తించి >>2

# ఆర్డిటిపై కేంద్రంలో కదలిక

## కొత్తగా ఎఫ్‌సిఆర్ఎ కింద దరఖాస్తు చేసుకోవాలని కేంద్రం ఆదేశం, రంగంలోకి దిగిన మంత్రి నారాలోకేష్

### కేంద్ర ప్రభుత్వ అధికారులతో ఎంపిల బృందం భేటీ



**అనంతపురం, మే 23 ప్రభాతవార్త బ్యూరో :** ప్రముఖ స్వచ్ఛంద సంస్థ రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ (ఆర్డిటి)కి ఫారిన్ కాంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ యాక్ట్ (ఎఫ్‌సిఆర్ఎ) కింద విదేశీ నిధులు వచ్చేందుకు మళ్లీ కొత్తగా దరఖాస్తు చేసుకోవాలని కేంద్ర ప్రభుత్వంలోని ముఖ్య అధికారులు ఆదేశించడం, ఆమేరకు ఆర్డిటి తాజాగా దరఖాస్తు చేసుకోవడం చకచక జరిగిపోయినట్లు విశ్వస నీయ వర్గాల సమాచారం. టిడిపి రాష్ట్ర యువనేత, మంత్రి నారాలోకేష్ స్వయంగా పర్యవేక్షిస్తుండటంతో ఆర్డిటిపై కేంద్ర స్థాయిలో కదలిక వచ్చినట్లు సమాచారం. తాజాపరిణామాలు ఆశాజనకంగా ఉన్నట్లు ఆర్డిటి వర్గాలు భావిస్తున్నాయి. ఆర్డిటికి ఎఫ్‌సిఆర్ఎ కింద విదేశీ నిధులు ఆగిపోయిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల స్పందించి రాష్ట్రానికి చెందిన ఇద్దరు ఎంపిల బృందానికి కీలక బాధ్యతలు అప్పగించినట్లు సమాచారం. అందులో భాగంగా రాష్ట్రంలో ముఖ్య హోదాల్లో ఉన్న ఎంపిల బృందం మంత్రి నారాలోకేష్ చొరవ మేరకు ఢిల్లీకి వెళ్లి ఎఫ్‌సిఆర్ఎ ఉన్నతాధికారులతో సమావేశమై ఆర్డిటి చేస్తున్న ఎన్నో ఏళ్లుగా చేస్తున్న సేవ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించి వారి సందేహాలను నివృత్తి చేసినట్లు తెలియవచ్చింది. అందులో భాగంగా ఢిల్లీలోని ఎఫ్‌సిఆర్ఎ ఉన్నతాధికారులు కూలంకుశంగా చర్చించిన తర్వాత పాత యాక్టును కొనసాగించడం వీలుకాదని, కొత్తగా దరఖాస్తు చేసుకోవాలని ఎంపిల బృందానికి చెప్పడంతో ఆర్డిటి తగు రీతిలో స్పందించినట్లు సమాచారం. ఆర్డిటి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మాంఛో ఫెర్రర్ నేతృత్వంలో సంబంధిత ఆర్డిటి డైరెక్టర్లు, ఇతర ముఖ్యులు సమావేశమై ఫారిన్ కాంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ యాక్ట్ కింద విదేశీ నిధులు ఆర్డిటి సంస్థకు వచ్చే విధంగా సంబంధిత నిబంధనల ప్రకారం తాజాగా దరఖాస్తు చేసుకున్నట్లు తెలియవచ్చింది. ఇందుకు సంబంధించి కేంద్ర ప్రభుత్వ పరిశీలనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఎఫ్‌సిఆర్ఎ కింద విదేశీ నిధులు వచ్చేందుకు కొత్త దరఖాస్తుకు అనుమతించేందుకు రాష్ట్రంలోని చంద్రబాబు సర్కార్ గట్టి ప్రయత్నం చేయడం, ఈ విషయంలో మంత్రి నారా లోకేష్ >>2



# దేశవ్యాప్తంగా 50 కొత్త ఎయిర్‌పోర్టులు

## వచ్చే ఐదేళ్లలో నిర్మిస్తాం: కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు

**విజయవాడ, మే23,ప్రభాతవార్తప్రతినిధి:** దేశవ్యాప్తంగా రాబోయే ఐదేళ్లలో 50 కొత్త విమానాశ్రయాలు నిర్మిస్తామని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరపు రామ్మోహననాయుడు పేర్కొన్నారు. శ్రీకాకుళంలో జరిగిన పార్లమెంట్ స్థాయి మినీ మహానాడు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అత్యంత చిన్న వయస్సులో కేంద్ర మంత్రిగా నాకు అవకాశం ఇచ్చారు. నేను ఎలా పనిచేస్తున్నానని ప్రధాని మోడీ తూకం వేస్తుంటే.. రాష్ట్రానికి ఎన్ని నిధులు తీసుకొస్తున్నానని ముఖ్యమంత్రి చంద్రబాబు తూకం వేస్తున్నారు. అందుకే ఐదేళ్ళలో 50 విమానాశ్రయాలు నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఇప్పటికే కొన్ని ప్రారంభం కాగా,మరికొన్నింటికి ప్రణాళికలు రూపొందిస్తున్నాం.

రాష్ట్రంలో శ్రీకాకుళం, నెల్లూరు, కుప్పం, అమరావతిల్లో విమానాశ్రయాలను త్వరలో ప్రారంభిస్తాం. వీటితో పాటు మరో మూడు చోట్ల ఏర్పాటు చేసేందుకు పరిశీలిస్తున్నాం. అమరావతికి రూ.48 వేల కోట్లు,పోలవరానికి రూ.12 వేల కోట్లు,విశాఖ ఉక్కు పరిశ్రమకు రూ.10,500 కోట్లు తెచ్చుకోగలిగాం. రైల్వే జోన్‌కు శంకు >>2

## 2 రోజుల పోలీసు కస్టడీకి వల్లభనేని

### నకిలీ ఇళ్ల పట్టాల కేసు

**విజయవాడ,మే23,ప్రభాతవార్తప్రతినిధి:** నకిలీ ఇళ్ళ పట్టాల కేసులో వైకాపా నేత గన్నవరం మాజీ ఎంఎల్ఏ వల్లభనేని వంశీని రెండు రోజుల పోలీసు కస్టడీకి కోర్టు అనుమతించింది. ఈ కేసులో సమగ్ర దర్యాప్తు నిమిత్తం వంశీని ఏడు రోజులు కస్టడీకివ్వాలని హనుమాన్‌జంక్షన్ పోలీసులు ఈ నెల 19న పిటీషన దాఖలు చేశారు. దీనిపై నూజివీడు సెకండ్ అడిషనల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టులో ఈ నెల 20న వాదనలు వినిపించారు. తుది విచారణ అనంతరం వంశీని రెండు రోజులు కస్టడీకిస్తూ, న్యాయాధికారి శ్రావణి గురువారం ఆదేశాలు జారీ చేశారు. దీంతో శుక్ర,శనివారాల్లో పోలీసులు ఆయన్ను విచారించను >>2

# మరో ఐదుగురు మావోయిస్టుల ఎన్‌కౌంటర్

- గడ్చిరోలిలో నలుగురు, సుక్మాజిల్లాలో ఒకరు
- మూడు రోజుల్లో 32 మంది హతం

**చర్ల, మే 23 ( ప్రభాతవార్త ):** టార్గెట్ 2026 మార్చి 31 ని యుద్ధ ప్రాతిపదికన అమలు చేస్తుంది కేంద్ర ప్రభుత్వం.అనుకున్న సమయానికల్లా ముగింపు పలకాలని భీష్మించుకుంది. వరుసగా మూడురోజుల్లో భద్రతా బలగాలు మావోయిస్టుల మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో 32 మంది మావోయిస్టులు మరణించారు. బుధవారం నారాయణ్ పూర్ జిల్లా మాడ్ అడవులలో జరిగిన ఎదురుకాల్పులలో మావోయిస్టు పార్టీ అగ్రనేత, కేంద్రకమిటి ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు పార్టీ పత్రిక జంగ్ ఎడిటర్ నాగేశ్వరరావు లతో సహా 27 మందిని హతమార్చిన సంఘటన నుండి మావోయిస్టులు కోలుకోకముందే వారిపై మరిన్ని దాడులు జరుగుతున్నాయి.తాజాగా గురువారం బీజపూర్ జిల్లా తుమ్రెల్ అటవీప్రాంతంలో జరిగిన ఎదురుకాల్పులలో ఒక మావోయిస్టు ఒక డిఆర్జి జవాన్ మృతి చెందారు. శుక్రవారం సుక్మా జిల్లా కిష్టారం అటవీప్రాంతంలో జరిగిన ఎదురుకాల్పులలో ఒక మావోయిస్టు మృతి చెందాడు.

మహారాష్ట్ర ఛత్తీస్‌ఘడ్ సరిహద్దులోని గడ్చిరోలీ జిల్లా కవండే నెల్గుండ అటవీప్రాంతంలోని ఇంద్రావతి నది ఒడ్డున జరిగిన ఎదురుకాల్పులలో నలుగురు మావోయిస్టులు మృతి చెందారు. ఇంద్రావతి నది ప్రాంతంలో మావోయిస్టులు సంచరిస్తున్నారనే నిఘా వర్గాల సమాచారంతో డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీస్ రమేష్ ఆద్వర్యంలో సి 60కు >>2

# సజ్జల భార్గవ రెడ్డికి 'సుప్రీం'లో చుక్కెదురు

**విజయవాడ,మే23,ప్రభాతవార్తప్రతినిధి:** వైకాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా మాజీ కన్వీనర్ సజ్జల భార్గవరెడ్డికి సుప్రీం కోర్టులో చుక్కెదురైంది. సోషల్ మీడియాలో అసభ్య పోస్టులకు సంబంధించిన కేసుల్లో ఆయనకు ముందస్థు బెయిలు ఇచ్చేందుకు అత్యున్నత న్యాయస్థానం నిరాకరించింది. అరెస్ట్ నుండి 2వారాల పాటు మధ్యంతర ఉపశమనం కల్పించింది. ఆ లోపు ట్రయల్ కోర్టును ఆశ్రయించాలని ఆదేశించింది. విచారణ సందర్భంగా సజ్జల భార్గవరెడ్డిపై జస్టిస్ పంకజ్ మిత్తల్,జస్టిస్ ఎస్వీఎన్ భట్టి ధర్మాసనం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. సోషల్ మీడియాలో ఆయన పెట్టిన పోస్టులపైనా తీవ్ర అభ్యంతరం తెలిపింది. సోషల్ మీడియాలో మీరు పెట్టిన పోస్టులు మాకు అర్థం కాలేదనుకున్నారా?ఏ ఆలోచనతో పోస్టులు పెట్టారో ఆ మాత్రం తెలుసుకోలేమా? ఆ పోస్టులు భరించరాని స్థాయికి వెళ్లాయి. తప్పు ఎవరు చేసినా తప్పే.ఇలాంటి వాటిని వ్యవస్థ క్షమించదు. తప్పక శిక్షిస్తుంది. సోషల్ మీడియా దుర్వినియోగం కేసుల్లో త్వరగా బెయిలు వస్తుందనుకోవద్దు.అలా బెయిల్ వస్తే ప్రతి ఒక్కరూ ఇష్టారీతిన వ్యవహరిస్తారు అని సుప్రీం కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది.

**రాజ్ కెసిరెడ్డికి సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ**

ఎపి మద్యం కుంభకోణం కేసులో రాజ్ కెసిరెడ్డికి సుప్రీం కోర్టులో ఎదురుదెబ్బ >>2




శుక్రవారం న్యూఢిల్లీలో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్, కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి జితేంద్రసింగ్‌తో భేటీ అయిన సిఎం చంద్రబాబు

# అంతరిక్ష రంగంలో ముందుకు..

## కేంద్ర మంత్రులు, రాజ్‌నాథ్ సింగ్, నిర్మలా సీతారామన్, జితేంద్రసింగ్, సిఆర్ పాటిల్, ప్రహ్లాద్ జోషితో సిఎం చంద్రబాబు వేర్వేరుగా భేటీ

**విజయవాడ,మే23,ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో సీఎం చంద్రబాబు శుక్రవారం ఢిల్లీలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రక్షణ, ఏరోస్పేస్‌రంగాల్లో ఆంధ్రప్రదేశ్ దూరదృష్టిని కేంద్ర రక్షణ మంత్రికి సీఎం వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లోని కీలక ప్రాంతాల్లో పారిశ్రామిక వృద్ధికి అవసరమైన మౌలికసదుపాయాలు, పరిశోధన సహకారం, వ్యూహాత్మక సంస్థాపనలతో కూడిన సమగ్ర ప్రణాళికను వివరించారు. ఈ ప్రతిపాదనలలో ఇంటిగ్రేటెడ్ డిఫెన్స్ యూనిట్ల అభివృద్ధి, కీలక తయారీ యూనిట్ల పునరుద్ధరణ, స్వదేశీ విమానయాన కార్యక్రమాలకు మద్దతు, టెస్టింగ్, శిక్షణ కేంద్రాల ఏర్పాటు, ప్రత్యేకంగా స్థానికంగా లభించే సామర్థ్యాలను ప్రోత్సహించడానికి తగ్గ రక్షణ కేంద్రాల సృష్టి ఉన్నాయన్నారు. పటిష్ఠమైన మౌలిక సదుపాయాలు, నైపుణ్యం కలిగిన శ్రామికశక్తి, క్రియాశీలక విధాన వాతావరణంతో ఆత్మనిర్భర్ భారత్‌ను రక్షణ ఉత్పత్తి, ఆవిష్కరణల ద్వారా ముందుకు తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషించే దానికి ఆంధ్రప్రదేశ్ సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. దేశరక్షణ,ఉగ్రవాద శక్తుల అణచివేత తదితరంశాల్లో ఏపి కేంద్రానికి పరిపూర్ణ మద్దతును ఇస్తుందని తెలిపారు.

**నిర్మలా సీతారామన్‌తో..**

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో సీఎం చంద్రబాబు ఢిల్లీ భేటీ అయ్యారు. రాష్ట్రానికి కేంద్రబడ్జెట్‌లోను,విభిన్న కేటాయించిన నిధుల విడుదల తదితరాంశాలపై సీఎం ఆమె చర్చించారు. రాజధాని అమరావతి నిర్మాణ పనులు ఆరంభమయ్యాయని,ఈ దిశలో రాష్ట్రానికి కేటాయించిన నిధుల సకాలంలో విడుదల చేయాలని విజ్ఞప్తి చేసారు.రూ.30వేల కోట్ల మేరకు వివిధ రూపాల్లో రాష్ట్రానికి ఇచ్చే దిశలో కేంద్రపరంగా అందుతున్న సహకారం పట్ల చంద్రబాబు ఆమెకు ధన్యవాదాలు తెలిపారు.రాష్ట్రానికి బడ్జెట్‌లో కేటాయింపులు పెంచాలని కోరారు. పోలవరం ప్రాజెక్ట్ పూర్తిగతి,ఆ ప్రాజెక్ట్ లింక్ ప్రాజెక్టు బనకచర్లకు సహకరించాలని కోరారు.

**జితేంద్రసింగ్‌తో..**

అంతరిక్ష తయారీ, ఆవిష్కరణలకు కీలక కేంద్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దేందుకు కేంద్ర ప్రభుత్వ మద్దతు ఇవ్వాలని సీఎం చంద్రబాబు కేంద్ర మంత్రి జితేంద్రసింగ్‌ను కోరారు. ఈ మేరకు ఆయనకు ఒక సమగ్ర ప్రతిపాదనను సీఎం సమర్పించారు. ఈ సందర్భంగా ఈ ప్రతిపాదనలో రాష్ట్ర మద్దతుతో రెండు స్పేస్ సిటీల అభివృద్ధికి సంబంధించిన వివరాలున్నాయి. వీటిలో ఒకటి ఇస్రో షార్ అంతరిక్ష కేంద్రం సమీపంలో, మరొకటి లేపాక్షి వద్ద ఉంటాయి. ఉపగ్రహ ఉత్పత్తి, ప్రయోగ వాహనాల అభివృద్ధి, పరిశ్రమల సహకారానికి ఇవి సమగ్ర కేంద్రాలుగా ఉపయోగపడనున్నాయి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి అంతరిక్ష సాంకేతిక సలహాదారుగా ఇస్రో మాజీ ఛైర్మన్ డా.ఎస్. సోమనాథ్ నియామకం గురించి కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి ప్రత్యేకంగా తెలియజేశారు. ఆయన మార్గదర్శకత్వంలో అంతర్జాతీయంగా పోటీపడే అంతరిక్ష ఎకోసిస్టంను నిర్మించడంలో రాష్ట్ర ప్రయత్నాలు ఈ నియామకం దిశానిర్దేశం చేస్తుందని వివరించారు.

**'పోలవరం-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టుకు సహకరించండి'**

కేంద్ర జలశక్తి మంత్రి సిఆర్ పాటిల్‌ను ఢిల్లీలో సిఎం చంద్రబాబు కలిశారు. ఈ సమావేశంలో పోలవరం - బనకచెర్ల అనుసంధాన ప్రాజెక్టు ప్రతిపాదనను సమర్పించారు. ఈ ప్రాజెక్టు నిర్మాణానికి అన్ని విధాలుగా సహకరించాలని కోరారు.ఈ ప్రాజెక్టు నిర్మాణం వలన రాష్ట్రమంతటా సాగు,మంచినీటి సమస్య ఉండదని తెలిపారు.గోదావరి వరద నీటిని ఎపిలోని కరువు పీడిత ప్రాంతాలకు మళ్లించడమే ఈ ప్రతిపాదిత ప్రాజెక్టు లక్ష్యమన్నారు.

# త్వరలో వెంకన్న సత్వర దర్శనం

>> శాశ్వత ఐడి కేటాయించనున్నారు. దేవదేవుని దర్శనాలకోసం టిటిడి ప్రస్తుతం రోజువారీగా ఆన్‌లైన్‌లో, ఆఫ్‌లైన్‌లో, సిఫార్సు లేఖల ద్వారా, ప్రత్యేక దర్శనాలు ఇలా 70వేలవరకు భక్తులకు జారీచేస్తున్నారు. ఎలాంటి దర్శన టిక్కెట్లు, టోకెన్లు లేకుండా సామాన్యభక్తులు నేరుగా తిరుమలకు వచ్చినా క్యూకాంప్లెక్స్‌ల వెలుపల అదనపు క్యూలైన్లలోగానీ, వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్ కంపార్టుమెంట్లలో కిలోమీటర్లు, గంటలు తరబడి నిరీక్షణకు చెక్‌పెట్టనున్నారు. ఇందుకు అవసరమైన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)పనితీరును ప్రయోగాత్మకంగా పరిశీలించాలని నిర్ణయించారు.

**భక్తుల ఆధార్, ముఖగుర్తింపుతో టోకెన్:**

తిరుమలకు రోజువారీగా లక్షమందివరకు భక్తులు వస్తుండటం, తిరుమలలో వైకుంఠమ్ 1, వైకుంఠమ్ 2 క్యూకాంప్లెక్స్‌లలో 62కంపార్టుమెంట్లు ఉన్నాయి.ఒక్కోకంపార్టుమెంట్ సామర్థ్యం 450మంది భక్తులు. వచ్చిన వారిలో గంటకు 4,700మంది వరకు మహాలఘులో గోవిందుని దర్శనమ్ చేయిస్తున్నా రోజులో సరాసరి 80వేలమందికి మించి దర్శనభాగ్యమ్ కల్పించలేకపోతున్నారు. దర్శనాల్లో గంటలతరబడి నిరీక్షణకు చెక్‌పెట్టాలనేది టిటిడి అధికారుల ఆలోచన. ఇందుకోసం ప్రయోగాత్మకంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సహాయంతో దర్శనానికి తిరుమలకు చేరుకున్న భక్తులకు వారి ఆధార్‌కార్డు నంబర్, ముఖగుర్తింపు ఆధారంగా చేసుకుని టోకెన్ జారీచేయనున్నారు. ఇందులో భక్తులకు దర్శనసమయం కేటాయించబడుతుంది. టోకెన్ పొందిన భక్తులు వారికి కేటాయించిన సమయానికి వైకుంఠమ్ క్యూలైన్లోకి ప్రవేశిస్తే అక్కడ కూడా భక్తుల ముఖగుర్తింపు స్కాన్‌చేసి ఆ తరువాత దర్శనానికి అనుమతినిస్తారు. అక్కడ ప్రవేశించిన భక్తుడు గంట,గంటన్నర సమయంలోనే ఆలయంలోనికి చేరుకుని ఇష్టదైవం ఏడుకొండలవాడిని సంతోషంగా దర్శనం చేసుకుని ఆలయం వెలుపలకు వచ్చే అవకాశం త్వరలోనే కలగనుంది.

# మావోయిస్టులు ఎన్‌కౌంటర్

>> చెందిన 12 బృందాలు సిఆర్పీఎఫ్ బలగాలు సంయుక్తంగా కూంబింగ్ నిర్వహించాయి. కవండె నెల్గుండ అటవీప్రాంతంలో మావోయిస్టులు ఎదురుపడటంతో ఇరువర్గాల నడుమ హోరాహోరీగా కాల్పులు జరిగాయి.ఈ ఎదురుకాల్పులలో నలుగురు మావోయిస్టులు మృతిచెందగా వారి మృత దేహాలను భద్రతా బలగాలు స్వాదీన పరుచుకున్నారు. సంఘటనా ప్రాంతం నుండి ఒక ఆటోమెటిక్ కార్గో రైఫిల్, రెండు 303 రైఫిల్స్, ఒక రివాల్వర్, పక వాకీటాకీ, మావోయిస్టు సామగ్రి, విప్లవ సాహిత్యం స్వాదీన పరుచుకున్నారు. తప్పించుకున్న మావోయిస్టుల కొరకు కూంబింగ్ కొనసాగుతున్నట్లు పోలీస్ వర్గాలు తెలిపాయి.

# ఓర్వకల్లు, కొప్పర్తి ప్రాజెక్టు

>> 9,305 ఎకరాల్లో అభివృద్ధి చేసేలా ప్రతిపాదించారు. మొత్తంగా 8 ప్రాంతాల్లో నోడ్‌ను అభివృద్ధి చేయాలని నిర్ణయించారు. కొప్పర్తినోడ్‌లో విశాఖ-చెన్నై పారిశ్రామిక కారిడార్(విసిఐసి)లో భాగంగా వైఎస్సార్ కడప జిల్లాలోని కొప్పర్తి పారిశ్రామిక నోడ్‌ను 2,595.74 ఎకరాల్లో అభివృద్ధిచేయనుంది. మొదటి దశలో డిజైన్లు,కన్‌స్ట్రక్షన్,టెస్టింగ్,కమీషనింగ్ పనులను నిర్వహించనుంది. విశాఖపట్నం,చెన్నై మధ్యలో పారిశ్రామిక నోడ్ ఉండటం కలిసొస్తుంది. ఈ పనుల పర్యవేక్షణ కోసం ఎపి ఇండస్ట్రియల్ కారిడార్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ పేరిట ప్రత్యేక ప్రణాళిక నైపౌకని ప్రభుత్వం ఏర్పాటు చేసింది.

## మద్యం కేసు నిందితుల కస్టడీ పిటిషన్ల విచారణ వాయిదా

**విజయవాడ మే 23 ప్రభాతవార్త ప్రతినిధి:** మద్యం కుంభకోణం కేసుల అరెస్టై జ్యుడిషియల్ కస్టడీలో ఉన్న సిఎంవో మాజీ కార్యదర్శి కె.ధనుంజయరెడ్డి జగన్ ఓఎస్డీ కృష్ణమోహన్‌రెడ్డి, భారతి సిమెంట్స్ డైరెక్టర్ గోవిందప్ప బాలాజీలను వారం రోజుల పాటు కస్టడీకి ఇవ్వాలంటూ సిట్ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణను విజయవాడ ఎసిబి కోర్టు ఈ నెల 26 కి వాయిదా వేసింది. మద్యం కుంభకోణం కేసులఅరెస్టై జ్యుడిషియల్ కస్టడీలో ఉన్న సిఎంవో మాజీ కార్యదర్శి కె.ధనుంజయరెడ్డి జగన్ ఓఎస్డీ కృష్ణమోహన్ రెడ్డి భారతి సిమెంట్స్ డైరెక్టర్ గోవిందప్ప బాలాజీలను వారం రోజుల పాటు కస్టడీకి ఇవ్వాలంటూ సిట్ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణను విజయవాడ ఏసీబీ కోర్టు ఈ నెల 26కి వాయిదా వేసింది. ప్రధాన నిందితుడు రాజ్ కెసిరెడ్డిని మరోసారి కస్టడీకి ఇవ్వాలని కోరుతూ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ కూడా అదే రోజుకు వాయిదాపడింది. ధనుంజయరెడ్డి కృష్ణమోహన్‌రెడ్డి, గోవిందప్ప బాలాజీ, రాజ్ కెసిరెడ్డిలు విచారణకు సహకరించలేదని వారిని కస్టడీకి ఇవ్వాలని సిట్ తరపు న్యాయవాదుల కోరారు.

## 'సుప్రీం'లో చుక్కెదురు

>> తగిలింది. కెసిరెడ్డి ఉపేంద్రరెడ్డి,రాజ్ కెసిరెడ్డి పిటీషన్లను సర్వోన్నత న్యాయస్థానం కొట్టివేసింది. ఇప్పటికే కస్టడీలో ఉన్నందున బెయిలు కోసం సంబంధిత కోర్టును ఆశ్రయించాలని సూచించింది. తన కుమారుడి అరెస్ట్ సమయంలో నిబంధనలు పాటించలేదని ఉపేంద్రరెడ్డి పిటీషన్ వేసిన విషయం తెలిసిందే. మరోవైపు తన అరెస్ట్ అక్రమమని రాజ్ కెసిరెడ్డి పిటీషన్ దాఖలు చేశారు. పక్క రాష్ట్రంలో ఉంటే అరెస్ట్ చేసే అధికారి ఏపీ సీఐడీకి లేదని అందులో పేర్కొన్నారు.

# కేంద్రంలో కదలిక

>> స్వయంగా పర్యవేక్షిస్తుండటం గమనించ దగ్గ విషయం. ఈ నేపథ్యంలో మంత్రి నారాలోకేష్ నేతృత్వంలో ఎంపిల బృందం ఢిల్లీలో సంబంధిత ఉన్నతాధికారులపై ఒత్తిడి తెచ్చి త్వరగా ఎఫ్‌సిఆర్‌ఏ కింద విదేశీ నిధులు ఆర్డిటికి వచ్చే టట్లు అనుమతి ఇప్పించేందుకు ప్రత్యేక చొరవ తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఆర్డిటి సేవలు అందిస్తోంది. ఆంధ్రతోపాటు, తెలంగాణలోని కొన్ని జిల్లాల్లో ఆర్డిటి సేవలందిస్తున్న విషయం తెలిసిందే. ముఖ్యంగా ఉమ్మడి అనంతపురం జిల్లా, కర్నూలు జిల్లాల్లో ఎన్నో గ్రామాల్లో విద్య, వైద్య, ఇతర రంగాల్లో అభివృద్ధి కార్యక్రమాలతోపాటు వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ వస్తోంది. గత ఏడాది నుంచి ఎఫ్‌సిఆర్‌ఏ కింద విదేశీ నిధులు ఆర్డిటి సంస్థకు ఆగిపోతూ వస్తున్నాయి. ఈ ఏడాది పూర్తిగా నిలుపుదల చేశారు. ఈ పరిస్థితుల్లో ప్రజలకు సేవలు అందించడంలో కీలకంగా గుర్తింపు తెచ్చుకున్న ఆర్డిటి సంస్థ చిక్కుల్లో పడింది. ఆర్డిటి సంస్థ ద్వారా ఎందరో విద్యార్థులను ఉన్నత చదువులను చదివించే విద్య పథకాన్ని నిధుల లేమితో నిలుపుదల చేసింది. బత్తలపల్లి, కళ్యాణదుర్గం లాంటి ఎన్నో ఆసుపత్రుల్లో గణనీయమైన సేవలను ఆర్డిటి నిర్వహిస్తోంది. ఆసుప్రతుల్లో కూడా సేవలు నిలిచిపోయే పరిస్థితి ఏర్పడింది. ఆర్డిటి సంస్థకు విదేశీ నిధులు ఆగిపోవడంతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేక మాంఛో ఫెర్రర్ నేతృత్వంలోని ఆర్డిటి సంస్థ ఆందోళనకు గురవుతోంది. 55 ఏళ్ల చరిత్ర కలిగిన ఆర్డిటి సగటున ఏడాదికి 350 కోట్ల నుంచి దాదాపు 500 కోట్ల వరకు బడ్జెట్ ఉంటూ వచ్చింది. ఆర్డిటి వ్యవస్థాపకులు దివంగత విన్సెంట్ ఫెర్రర్, అన్నేఫెర్రర్ నేతృత్వంలో దశాబ్దాల కాలం కృషి చేసిన ఫలితంగా ఆర్డిటి సంస్థ ఒక పెద్ద సంస్థగా మారిపోయింది. ఆర్డిటి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మాంఛోఫెర్రర్, వై.మల్లారెడ్డి లాంటి ఎందరో డైరెక్టర్లు ఆర్డిటి సిబ్బంది చేసిన కృషి ఫలితంగా ఆర్డిటికి మంచి పేరు వచ్చింది. దేశంలో టాప్ 10 ఎన్జీఓలలో ఆర్డిటి ఒక సంస్థగా నిలిచింది. అయితే విదేశీ నిధులు ఎఫ్‌సిఆర్‌ఏ కింద ఆగిపోవడంతో ప్రతి యేటా 8.5 లక్షల మందికి వస్తరించే దాదాపు 300 కోట్ల రూపాయల విలువైన వైద్య సేవలు నిలిచిపోయే ప్రమాదం కనిపిస్తోంది. అందులో పని చేసే 3వేల మంది సిబ్బంది నిరుద్యోగులుగా మారే అవకాశం కనిపిస్తోంది. బత్తలపల్లి, కళ్యాణదుర్గం ఆసుపత్రుల్లో ఎంతో మంది ఔట్ పేషంట్లు వస్తున్నారు. కోవిడ్ సమయంలో బత్తలపల్లిలో 300 పడకల ఆసుపత్రి చేసిన సేవలు అపారం. ఆర్డిటి 264 మంది విద్యార్థులతో 3 ఇన్‌క్లూజివ్ రెసిడెన్షియల్ పాఠశాలలు, 466 మంది విద్యార్థులతో రెండు ఇన్‌క్లూజివ్ ఉన్నత పాఠశాలలు నిర్వహిస్తోంది. ఈ విధంగా విద్య, వైద్య, గృహ నిర్మాణం, వికలాంగులకు సేవలు, రైతులు, రైతు కూలీలకు సహాయం వివిధ రూపాల్లో ఆర్డిటి సంస్థ అభివృద్ధి, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల హృదయాల్లో నిలిచిపోయింది. ప్రస్తుతం ఆర్డిటి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మాంఛోఫెర్రర్ నేతృత్వంలో ఆర్డిటి సంస్థ డైరెక్టర్లు, ఇతర సిబ్బంది అంకిత భావంతో పని చేస్తూ ఆర్డిటిని ముందుకు తీసుకెళ్తున్నారు. ఈ నేపథ్యంలో ఎఫ్‌సిఆర్‌ఏ కింద విదేశీ నిధులు వచ్చే విధంగా కొత్తగా ఆర్డిటి చేసుకున్న దరఖాస్తుపై కేంద్రం త్వరితగతిన చర్యలు తీసుకునే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అనంతపురం జిల్లాలో ఆర్డిటికి విదేశీ నిధులు నిలుపుదలపై అన్ని రాజకీయ పార్టీలు రాజకీయాలకు అతీతంగా స్పందించాయి. వివిధ సంఘాలు, స్థానిక ప్రజా ప్రతినిధులు కూడా ఉద్యమం బాట పట్టారు. అనంతపురం జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు కాలవ శ్రీనివాసులు, పరిటాలసునీత, అమిలినేని సురేంద్ర బాబు, దగ్గుపాటి ప్రసాద్ తదితరులు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని కలిసి ఆర్డిటి విషయంలో వినతిపత్రం సమర్పించారు. ఇటీవల కాలంలో మంత్రి నారాలోకేష్ జిల్లా పర్యటనకు వచ్చిన సందర్భంగా ఆర్డిటి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మాంఛోఫెర్రర్, ఇతర టిడిపి ప్రజా ప్రతినిధులు మంత్రి నారాలోకేష్‌ను కలిసి పరిస్థితిని వివరించారు. ఆ తర్వాత మంత్రి నారాలోకేష్ స్వయంగా రంగంలోకి దిగడంతో ఎంపిల బృందం కేంద్ర ప్రభుత్వ ముఖ్యులను కలవడం, ఆ తర్వాత ఆర్డిటి కొత్తగా దరఖాస్తు చేసుకోవడం చకచక జరిగిపో యాయి. ఈ నేపథ్యంలో త్వరితగతిన కేంద్రం అనుమతి ఇప్పించే విషయంలో రాష్ట్రంలో కూటమి సర్కార్‌లో ఉన్న టిడిపి, బిజెపి, జనసేన ముఖ్యులు తగిన రీతిలో స్పందిస్తారని జిల్లా ప్రజలు ఆశిస్తున్నారు.

# ఎయిర్‌పోర్టులు

>> స్థాపనచేసుకున్నాం. ఓర్వకల్లు, కొప్పర్తిలో 5వేల ఎకరాల్లో ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు చేయబోతున్నాం. రాష్ట్రంలో అనేక ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ వాటిని నాయకులే అనుభవించాలి తప్ప ప్రజలు ఇబ్బంది పడకుండా ఉండాలని సిఎం చంద్రబాబు పని చేస్తున్నారు. సంక్షేమం-అభివృద్ధి దిశగా రాష్ట్రాన్ని పరుగులు పెట్టిస్తున్నారు అని రామో మ్హన్‌నాయుడు అన్నారు.

# కస్టడీకి వల్లభనేని

>> న్నారు. ఉదయం 10నుండి సాయంత్రం 4 గంటల వరకూ మాత్రమే విచారణ చేయాలని, ఆయన తరపు న్యాయవాదిని అనుమతించాలని కస్టడీ ఉత్తర్వుల్లో న్యాయాధికారి సూచించారు. మరోవైపు ఇదే కేసులో ఈ నెల 16న వంశీకి రిమాండ్ విధించిన నేపథ్యంలో ఆయన తరపున వేసిన బెయిలు పిటీషన్‌పై గురువారం ఇదే కోర్టులో వాదనలు కొనసాగాయి. బెయిలు ఇస్తే సాక్షులను,సాక్ష్యాలను ప్రభావితం చేస్తారని ఏపీపీ ప్రసన్న వాదనలు వినిపించగా.. ఆరోగ్య కారణాల రీత్యా బెయిలు మంజూరు చేయాలని వంశీ తరపు న్యాయవాది కోరారు. దీనిపై తీర్పును ఈనెల 26కు వాయిదా వేశారు.

# నోటీసులు?

>> నట్లు సమాచారం. ఈ నేపథ్యంలోనే ఆయనపై లుకౌట్ నోటీసుల జారీకి సమాయత్తమవుతున్నట్లు తెలుస్తోంది. మరోవైపు నాని అక్రమాలపై విజిలెన్స్ విచారణ జరుగుతున్న నేపథ్యంలో ఆయన కదలికలపై నిఘా పెట్టాలని డిజీపికి తెదేపా ఫిర్యాదు చేసింది. ఈ మేరకు టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి కనపర్తి శ్రీనివాసరావు ఫిర్యాదు చేశారు.

# దుర్మరణం

>> స్టువర్టుపురం గ్రామానికి చెందిన వారుగా పోలీసులు గుర్తించారు. మృతులు గజ్జల అంకాలు (40) గజ్జల భవాని (25) గజ్జల నరసింహులు (20) బొచ్చు సన్నీ (30) కర్రెద్దుల దివాకర్ (30) గజ్జల బబ్బులు (30) గజ్జల జనార్ధన్ (30) గా పోలీసులు తెలిపారు. గాయపడ్డ చిన్నారులలో జీతన్ పరిస్థితి విషమంగా ఉండటగా శిరీషకు తీవ్ర గాయాలయ్యాయి. వీరు ప్రస్తుతం గిద్దలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. మీరు నంద్యాల జిల్లా డోన్‌లోని బంధువుల ఇంటికి పెళ్లికి వెళ్లి అక్కడినుండి మహానంది దర్శనం అనంతరం తిరిగి వస్తుండగా రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. కారు డ్రైవర్ దివాకర్ నిర్లక్ష్యంగా కారు నడపడం వల్లే రోడ్డు ప్రమాదం జరిగిందని విచారణలో పోలీసులు గుర్తించారు. ప్రమాద స్థలాన్ని డీఎస్పీ నాగరాజు పరిశీలించారు. మృతదేహాలన్నిటిని పోస్టుమార్టం కొరకు గిద్దలూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పోలీసులు కేసునమోదుచేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## వారం - వర్జ్యం

తేది : 24-05-2025, శనివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
వైశాఖ మాసం, ఉత్తరాయణం,
వసంత ఋతువు, కృష్ణ పక్షం
ద్వాదశి రా.7.17
రేవతి మ.1.45
వర్జ్యం ఉ.7.36-9.02
దు.శె.5.36-7.16
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం :** ఖర్చులు పెరుగుతాయి. భూవివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి. శ్రమ పెరుగుతుంది.

**వృషభం :** బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు. ఆర్థిక సమస్యలు ఎదురై చికాకులు పెడతాయి.

**మిథునం:** కుటుంబంలో సమస్యలు ఎదురైన అధిగమించి ముందుకు సాగుతారు. బాధలు తప్పవు.

**కర్కాటకం:** దూర ప్రయాణాలలో నూతన పరిచయాలు పెరుగుతాయి. ఆర్థికపరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది.

**సింహం:** ఆర్థిక లావాదేవీలతో పురోగతి సాధిస్తారు. విందు, వినోదాలు, శుభ కార్యాలలో చురుకుగా పాల్గొంటారు.

**కన్య :** పనులలో పురోగతి. జీవిత భాగస్వామి నుండి ధనలాభం పొందుతారు. వాహనయోగం.

**తుల :** కుటుంబంలో శుభకార్యాలు. నూతన ప్రయత్నాలు ఫలిస్తాయి. పనులలో అనుకూలత. ఆకస్మిక ధనలాభం.

**వృశ్చికం:** సన్నిహితులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు. ఆర్థిక ఇబ్బందులు ఎదురై చికాకులు పెడతాయి.

**ధనుస్సు:** పనులలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. ఋణబాధలు తప్పవు. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు.

**మకరం:** కుటుంబంలో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు. వ్యవహారాలు మందగిస్తాయి. వాహనయోగం.

**కుంభం:** ప్రముఖుల నుండి కీలక సమాచారం అందుకుంటారు. గృహ నిర్మాణ ఆలోచనలు కలిసివస్తాయి. ప్రయాణాలు.

**మీనం :** సంఘంలో మీ మాటకు విలువ పెరుగుతుంది. శ్రమపడ్డా ఫలితం ఉండదు. ఋణవత్తిడులు తప్పవు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



శుక్రవారం న్యూఢిల్లీలో క్రిమినల్ చట్టాలపై సమావేశంలో పాల్గొన్న కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, సిఎం చంద్రబాబు తదితరులు

# అమరావతిని నోటిపై చేయండి

>> జకవర్గంలో 10 వేల కుటుంబాలకు విద్యుత్ ఇస్తాం సూర్యఘర్ అమలుకు మద్దతు ఇవ్వాలని కేంద్రాన్ని కోరాం. మా ప్రభుత్వం ఎపి ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీని తీసుకొచ్చింది ఈ పాలసీ ప్రకారం 72 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీని ఉత్పత్తి చేయాలని. రూ.28346 కోట్ల విలువైన గ్రీన్ ఎనర్జీ కారిడార్ ఇవ్వాలని కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషీని కోరాం. అందుకు కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించారు.రాష్ట్రానికి సంబంధించి ముఖ్య అంశాలపై కేంద్ర మంత్రులతో చర్చించేందుకు నీతి అయోగ్ పాలకమండలం సమావేశంలో పాల్గొనేందుకు సిఎం చంద్రబాబు గురువారం రాత్రి ఢిల్లీ చేరుకున్నారు. శుక్రవారం ఉదయం నుంచి రాత్రి వరకూ హోంమంత్రి అమిత్‌షా సహా ఏడుగురు కేంద్ర మంత్రులను కలుసుకున్నారు. ఉదయం 10 గంటలకు కేంద్ర పునరుత్పాదక ఇంధన శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషీ 11 గంటలకు రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ మధ్యాహ్నం 12గంటలకు జలశక్తి మంత్రి సిఆర్ పాటిల్ ఒంటి గంటకు కేంద్ర శాస్త్ర సాంకేతిక వ్యవహారాలు శాఖ మంత్రి జితేంద్రసింగ్ 3 గంటలకు ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్‌లను కలుసుకున్నారు.సాయంత్రం షెడ్యూల్‌ను అనుసరించి ఆయన కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, ఎలక్ట్రానిక్స్ ఐటీ రైల్వే శాఖల మంత్రి అశ్వినీవైష్ణవ్‌లను సీఎం చంద్రబాబు కలుసుకున్నారు. గ్రీన్‌ఎనర్జీ ఆంధ్రప్రదేశ్‌లో రక్షణ ఉత్పత్తుల తయారీ ఏరోస్పేస్ హబ్ ఏర్పాటు పోలవరం ప్రాజెక్టు నిర్మాణం , జల్‌జీవన్ మిషన్ అమలుకు సహకారం రాష్ట్రానికి మెరుగైన ఆర్థిక సాయం ఎలక్ట్రానిక్స్ ఐటీ పరిశ్రమల ఏర్పాటులో సహకారం కొత్త క్రిమినల్ చట్టాల అమలు గురించి చర్చించనున్నారు. రాష్ట్రంలో కొత్తగా పరిశ్రమలు ఏర్పాటుచేసి యువతకు పెద్దఎత్తున ఉద్యోగాలు కల్పించాలని కూటమి ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నందున అందుకు కేంద్రం తరపున సహాకరం అందించాలని చంద్రబాబు కోరున్నారు. సాగునీరు, తాగునీరు, ఇతర మౌలిక వసతుల ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయడానికి ఆర్థికంగా అనుమతల పరంగా వేగంగా చేయూతను ఇవ్వాలని విజ్ఞప్తి చేయనున్నారు.

**నీత్ అయోగ్ పాలకమండలి సమావేశం నేడు**

భారత్ మండపంలో ప్రధాని మోడీ ఆధ్వర్యంలో శనివారం జరిగే నీతి అయోగ్ పాలకమండలి 10వ సమావేశంలో చంద్రబాబు పాల్గొననున్నారు. ఉదయం 8-45నుంచి సాయంత్రం 4వరకు సమావేశం ఉంటుంది.

# రైల్వే స్టేషన్‌లో బాలుడి మృతిపై నేడు విచారణ

## నలుగురు ఉన్నతాధికారులతో నిజనిర్ధారణ కమిటీ

**గుంతకల్లు రైల్వే,మే 23,ప్రభాతవార్త:** గుంతకల్లు రైల్వే స్టేషన్‌లో శుక్రవారం మణికంఠ అనే బాలుడు మృతిచెందిన సంఘటనకు సంబంధించి డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా విచారణకు ఆదేశించారు. కర్నూలుకు చెందిన వెంకటేశ్వర్లు కుటుంబం శుక్రవారం ఉదయం గుంతకల్లు నుంచి (అహ్మదబాద్ నుంచి తిరుచిరాపల్లి వెళ్లే నెంబర్ 09419ఎక్స్‌ప్రెస్‌లో) తమిళనాడుకు తీర్థయాత్రలకు వెళ్లాల్సి ఉంది. అయితే గుంతకల్లు రైల్వే స్టేషన్‌లో ప్లాట్ ఫాం నెంబర్ 6-7మధ్యనున్న వెయిటింగ్ హాల్‌లో విశ్రాంతి తీసుకుంటున్న సమయంలో శుక్రవారం తెల్లవారుజామున 4.30గంటల ప్రాంతంలో స్టేషన్ పై కప్పు పెచ్చులు మణికంఠపై విరిగిపడడంతో తలకు బలమైన, తీవ్రంగా గాయాలయ్యాయి. బాలుడు చికిత్స పొందుతూ మృతిచెందాడు. విషయం తెలుసుకున్న డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా, అదనపు డిఆర్ఎం సుధాకర్ డివిజన్‌కు చెందిన సంబంధిత ఉన్నతాధికారులకు చెందిన నలుగురు ఉన్నతాధికారులతో నిజనిర్ధారణ కమిటీని నియమించారు. ఈ కమిటీ విధుల నిర్వహణలో ఉన్న 15మంది రైల్వే సిబ్బందిని గుర్తించి వారిని శనివారం జరిగే విచారణకు హాజరు కావాలని ఆదేశాలు జారీ చేసింది.

## ధనుంజయ్, కృష్ణమోహన్‌రెడ్డిని స్పెషల్ కేటగిరిగా చూడాలి

**విజయవాడ మే 23 ప్రభాతవార్త ప్రతినిధి:** జైలు నిబంధనల ప్రకారం ధనుంజయ్‌రెడ్డి కృష్ణమోహన్ రెడ్డిలను స్పెషల్ కేటగిరీగా చూడాలని కోర్టు ఆదేశించింది. ధనుంజయ్‌రెడ్డి కృష్ణమోహన్‌కి జైలులో సౌకర్యాల కోసం పిటిషన్లపై ఏసీబీ కోర్టులో విచారణ జరిగింది.విచారణ సందర్భంలో నిందితుల తరపు న్యాయవాదులు తమ క్లైయింట్లుకు ప్రత్యేక సదుపాయాలు కల్పించాలని కోరారు.అంతేకాకుండా వారికి బయటనుంచి భోజనంఅందించాలని అభ్యర్దించింది.ఈ క్రమంలో నిందితులిద్దరికీ వారంలో మూడ్రోజులు సోమవారం, బుధవారం, శుక్రవారం బయటి భోజనానికిఅనుమతినిస్తూ ఆదేశాలు జారీ చేసింది.

# కొవిడ్‌పై ఆందోళన వద్దు

>> **కరోనాపై ఆందోళన వద్దుజాగ్రత్త చాలు**

రాష్ట్రంలో గురువారం నాడు విశాఖపట్నంలో ఒక కరోనా కేసు నిర్ధారణ జరిగిన నేపథ్యంలో మంత్రి సత్యకుమార్ యాదవ్ ఈ విషయానికి సంబంధించిన పలు అంశాలపై శాఖ ఉన్నతాధికారులతో విస్తృతంగా చర్చించారు. మొదటి కరోనా కేసుకు గురైన వ్యక్తి కుటుంబంలోనే మరో వ్యక్తితో పాటు, చికిత్సనందించిన ప్రభుత్వ వైద్యునికి కరోనా సోకినట్లు మంత్రి వెల్లడించారు. ఇరుగు పొరుగు రాష్ట్రాలతో పోల్చుకుంటే మన రాష్ట్రంలో కరోనా విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.....అయితే ఈ విషయంలో ప్రజలు తగు జాగ్రత్తలు పాటించడం మంచిదని మంత్రి అన్నారు. ఇప్పటి వరకు కేంద్ర ప్రభుత్వం ఎటువంటి సలహాలు,సూచనలు చేయలేదని, పరిస్థితిని నిశితంగా గమనిస్తున్నామని ఆయన అన్నారు.

# మద్యం మత్తులో తిరుమలలో ఎపిఎస్‌పి పోలీసులు హంగామా

## వాహనంతో సచివాలయం గోడను ఢీ, అదుపులో పోలీసులు

**తిరుమల,మే 23ప్రభాతవార్తప్రతినిధి:** కంచేచేనుమేసిన చందంగా శాంతిభద్రతలు కాపాడటం, పవిత్రంగా ఆలయం భద్రత విధుల్లో ఉండే ఎపిఎస్‌పి పోలీసులు ముగ్గురు మద్యంసేవించి మత్తులో హంగామా సృష్టించారు. అంతేగాక వాహనంతో ఢీకొని అభాసుపాలయ్యారు. ఈ సంఘటన తాజాగా శుక్రవారం రాత్రి తిరుమలలో జరిగింది. పవిత్రపుణ్యక్షేత్రం తిరుమలలో వరుసవివాదాలు చోటుచేసుకుంటున్నాయి. ముగ్గురు ఎపిఎస్‌పి బెటాలియన్ పోలీసులు పీకలదాకా మద్యం సేవించి మత్తులో ఏం చేస్తున్నామనేది తెలియకుండా భక్తుల మధ్యలో హంగామా చేశారు. అంతేగాక ప్రయాణిస్తున్న వాహనంతో తిరుమలలోని సచివాలయం ఢీ కొన్నారు. వేగంగా వాహనాన్ని ఢీ కొనడంతో టైరు పంక్చరైంది. తిరుమలలో ఆలయం పైభాగంలో, ఆలయం ముందు,గొల్లమండపంపై ఎపిఎస్‌పి బెటాలియన్ పోలీసులు భద్రత విధులు నిర్వహిస్తారు. వీరికి పాంచజన్యం అతిదిగృహం సమీపంలో విశ్రాంతి భవనంఉంది. శుక్రవారం సాయంత్రం ముగ్గురుఎపిఎస్‌పి పోలీసులు కర్నూలుకు చెందిన బి.రాజశేఖర్, కె.ఓంకార్‌నాయక్, షేక్ సిరాజుద్దీన్ ఉన్నారు. వీరిలో సిరాజుద్దీన్ తప్పించుకోగా మిగిలిన ఇద్దరిని తిరుమల 2టౌన్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వైద్యపరీక్షలు చేయగా బ్రీత్‌అనలైజర్‌లో 300ప్లస్ పాయింట్లు నమోదైందని పోలీసులు తెలిపారు. తదుపరి వీరిపై చర్యలకు కర్నూలు ఎపిఎస్‌పి బెటాలియన్ కమాండెంట్‌కు నివేదికపంపారు. పోలీసులే భక్షకులుగా మారడంతో తిరుమల కొండపై భద్రత కూడా గాలిలో దీపంలా మారింది. గురువారం ఓ అన్యమతస్తుడు నమాజ్ చేయగా ఎపిఎస్‌పి పోలీసులు మద్యంసేవించి హంగామా చేయడం పోలీసుల ఉనికి పోయేలా మారింది.

# పెద్దిరెడ్డికి హైకోర్టులో ఎదురుదెబ్బ

**విజయవాడ మే 23 ప్రభాతవార్త ప్రతినిధి:** మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి ఏపీ హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వేసిన పిటిషన్లను ఎపి హైకోర్టు కొట్టివేసింది. తమ ఆధీనంలో ఉన్న అటవీభూముల్లో ప్రభుత్వ జోక్యాన్ని అడ్డుకోవాలని పెద్దిరెడ్డి వేసిన పిటిషన్ కొట్టివేసింది. అటవీభూముల ఆక్రమణ కేసులో క్రిమినల్ చర్యలు నిలిపివేయాలన్న పెద్దిరెడ్డి పిటిషన్ హైకోర్టు కొట్టివేస్తూ ఈ అంశంపై పెద్దిరెడ్డిని కొన్ని సున్నిత వ్యాఖ్యలు చేసింది.

# విశాఖ స్టీల్ ప్లాంట్‌లో అగ్నిప్రమాదం

## ఎస్ఎంఎస్2లో హైడ్రాలిక్ ఆయిల్ లీక్

## విద్యుత్ కేబుల్స్, గొట్టాలు దగ్ధం

**గాజువాక, మే 23, ప్రభాతవార్త:** విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌లో అగ్నిప్రమాదం సంభవించింది. శుక్రవారం ఉదయం 8.25గం లకు స్టీల్ మెల్టింగ్ స్టేషన్2 (ఎస్ఎంఎస్ 2) విభాగంలో ఈ ఘటన చోటుచేసుకుంది. సిసిఎం 2 ఒసిలేటర్ ట్యాంక్ నుంచి నూనెను తీసుకెళ్లుతున్న గొట్టం నుంచి ఆయిల్ లీకు అయ్యింది. లీక్ అయిన నూనెవేడివాతావరణంతో తాకడంవలన అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. దింతో కొన్నివిద్యుత్ వైర్స్, హైడ్రాలిక్ గొట్టాలు కాలిపోవడంతో మంటలు సంభవించాయి. ప్రమాదాన్ని గమనించిన సిబ్బంది వెంటనే అగ్నిమాపక శాఖకు సమాచారం అందించారు. అగ్నిమాపక దళాలు, రెస్క్యూ టీమ్‌లు ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. ఈ ప్రమాదంలో కార్మికులకు ఎటువంటి ప్రాణ నష్టం,గాయాలు జరగలేదని,పునరుద్దరణ పనులు వెంటనే ప్రారంభమయ్యాయని ఉక్కు యాజమాన్యం ఒక ప్రకటన ద్వారా తెలిపింది.

# రికార్డుస్థాయిలో భక్తుల దర్శనం

## అదనపు ఇఒ చొరవతో టిటిడి చరిత్రలో తొలిసారిగా గురువారం 73వేలమంది నమోదు



**తిరుమల,మే 23ప్రభాతవార్తప్రతినిధి:** అసలే వేసవి సెలవులు ఆపై గత వారంరోజులుగా తిరుమలలో భక్తుల తాకిడి పెరగడంతో త్వరితగతిన భక్తులకు దర్శనం చేయించేలా టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి చొరవ తీసుకుంటున్నారు. అందులో హనుమాన్ జయంతి పర్వదినం గురువారంరోజు తిరుమలేశుని ఆలయంలో ఆనందనిలయంలోని మూలవిరాట్టుకు ఉదయం తిరుప్పావడసేవ, ఆ తరువాత మధ్యాహ్నం పూలంగిసేవ ప్రత్యేకతలు నిర్వహిస్తారు. ఈ సేవల కారణంగా రెండు మూడు గంటలు సామాన్యభక్తుల దర్శనం సమయం తగ్గుతుంది. అలాంటిది కొండకు వచ్చిన సామాన్యభక్తులకు సకాలంలో దర్శనం చేయించడంలో టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ఆలయ అధికారులను సమన్వయం చేసుకుని గురువారంరోజు రికార్డుస్థాయిలో 72,579మంది భక్తులు వెంకన్నను దర్శించుకునేలా చూశారు. ఇందుకు తిరుమలలోని అన్ని విభాగాలను ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ దాదాపు పదివేల మందికిపైగా భక్తులకు గురువారంరోజు అదనంగా దర్శనం చేయించగలిగారు. దీంతో గురువారంరోజు తొలిసారిగా రికార్డుస్థాయిలో భక్తులు దర్శనం చేసుకోగలి గారు. అన్ని విభాగాల అధికారులను వెంకయ్యచౌదరి అభినందించారు.

సాధారణంగా తిరుమల ఆలయంలో ప్రతి గురువారం కేవలం 62వేలమందినుండి 63వేలమంది వరకు భక్తులు మాత్రమే దర్శనం చేసుకుంటారు. అయితే 22న గురువారం అనూహ్యంగా 12వేలమందికి అదనంగా దర్శనం చేయించారు. భవిష్యత్తులో కూడా ఇదే రీతిలో సామాన్యభక్తులకు త్వరగా దేవుని దర్శనం చేయించేలా, వారికి సౌకర్యాలు కల్పించేలా చూడటం అందరి బాధ్యత అన్నారు. అంతేగాక వేసవిసెలవుల్లో దేశం నలుమూలల నుండి దర్శనానికి వచ్చిన భక్తులు వెలుపల క్యూలైన్లలో ఉన్న వారికి సౌకర్యాలు, క్యూలైన్లలో భక్తుల సమస్యలు తెలుసుకునేందుకు శుక్రవారం వేకువజామున సామాన్యభక్తుడిలా తనవెంట సిబ్బంది కూడా లేకుండా వైకుంఠమ్ క్యూలైన్లలో కృష్ణతేజ విశ్రాంతి భవనంవద్ద లైన్లలో వెళ్ళి పంపిణీ చేస్తున్న అన్నప్రసాదాలు, పాలు, తాగు నీరు పరిశీలించారు. భక్తులనుపలకరించి దర్శనం సమయం, సౌకర్యాలపై ఆరా తీశారు.



## ఎస్వీ అన్నప్రసాదం ట్రస్ట్‌కు రూ.17లక్షలు విరాళం

**తిరుమల,మే 23ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వెంకన్న దర్శనానికి తిరుమలకు వస్తున్న భక్తులకు ఆకలి అనేది తెలియకుండా రుచిగా, శుచిగా అన్నప్రసాదాలు వడ్డిస్తున్న అన్నప్రసాదం కోసం దాతలు విరాళాలిస్తున్నారు. శుక్రవారం ఉదయం హైదరాబాద్‌కు చెందిన పవర్‌మెక్ ప్రాజెక్ట్సు లిమిటెడ్ ఎండి సత్యరోహిత్ ఎస్వీ అన్నప్రసాదానికి 17లక్షల రూపాయలు డిడిని టిటిడి అదనపుఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరికి అందజేశారు. ఆలయంలోపల రంగనాయకుల మండపంలో విరాళాలిచ్చి అన్నప్రసాద భవనంలో మధ్యాహ్నం ఒకపూట భోజనం భక్తులకు వడ్డించాలని కోరారు.




## దేవుని సేవకుడిగా సరైన వ్యక్తి

### స్వయంగా సిఎం చంద్రబాబుకు తెలిపిన కేంద్రమంత్రి ప్రహ్లాద్‌జోషి

**తిరుమల,మే 23ప్రభాతవార్తప్రతినిధి:** సహజంగానే తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి సన్నిధిలో క్రిందిస్థాయి సబార్డినేట్(అటెండర్)గా ఉన్నా దేశం నలుమూలల నుండి వచ్చే భక్తులకు అదో ప్రత్యేకత. అలాంటిది దేశంలోనేగాక విదేశాల్లోనూ టిటిడి ఛైర్మన్ పదవిలో ఉన్న వ్యక్తి గౌరవం, పేరుప్రఖ్యాతులు ఎలా ఉంటాయో వేరే చెప్పవలసిన అవసరం లేదు. అయితే ఆడంబరాలకు దూరంగా, దేవుని దర్శనానికి ప్రముఖులు వచ్చినపుడు సాదాసీదాగా వ్యవహరిస్తున్న ప్రస్తుత టిటిడి ఛైర్మన్ బొల్లినేని రాజగోపాల్ నాయుడు పనితీరు, ఆయన సేవల పట్ల కేంద్రమంత్రి ప్రహ్లాద్‌జోషి స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు వివరించడం ఇప్పుడు హాట్‌టాఫిక్‌గా మారింది. టిటిడి ఛైర్మన్ హోదాలో దేవునిచెంత సేవకుడిగా, ఎంతో విజ్ఞత నైపుణ్యం కలిగిన వ్యక్తి బిఆర్ నాయుడును నియమించారని వ్యాఖ్యానించారు. చంద్రబాబు ఢిల్లీపర్యటనలో శుక్రవారం ఉదయం టిటిడి ఛైర్మన్ సేవలు, పనితీరు, హుందాగా వ్యవహరించడం, సంయమనంతో భక్తుల సేవలపై దృష్టి పెట్టడం మంచివిధానమన్నారు. సరైన సమయంలో మంచి వ్యక్తిని ఛైర్మన్‌గా నియమించారంటూ జోషి సిఎం చంద్రబాబుతో అన్నారు. ఇటీవల తాను తిరుమల వెళ్ళానని, దేవుని దర్శనానికి ముందు, దర్శనం తరువాత బిఆర్‌నాయుడు సేవలు చూసిన తరువాత తనకు కలిగిన అభిప్రాయాన్ని సిఎంతో పంచుకున్నారు. తిరుమలలో పనితీరు అద్భుతంగా ఉందని అభినందించారు.

# గుంతకల్లు రైల్వేస్టేషన్‌లో పెచ్చులు పడి బాలుడు మృతి

**గుంతకల్లు రైల్వే,మే 23,ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు రైల్వే స్టేషన్‌లో పైకప్పు పెచ్చులు విరిగిపడి మణికంఠ(8) అనే బాలుడు మృతిచెందిన విషాద ఘటన శుక్రవారం చోటు చేసుకుంది. కర్నూలు నగరంలోని ఎన్ఆర్ పేటకు చెందిన వెంకటేశ్వర్లు కుటుంబం తమిళనాడులోని రామేశ్వరం వెళ్లేందుకు గుంతకల్లు రైల్వే స్టేషన్ ప్లాట్ ఫాం 6-7లో ఓపెన్ వెయిటింగ్ హాల్‌లో రైలు కోసం వేచి ఉండగా(వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులు గుంతకల్లు రైల్వే స్టేషన్‌లోని ప్లాట్ ఫారం 6-7 మధ్యలో ఉన్న ఓపెన్ వెయిటింగ్ హాల్‌లో) విశ్రాంతి తీసుకుంటున్న సమయంలో దురదృష్టవశాత్తు శుక్రవారం తెల్లవారుజామున 4.30 గంటల సమయంలో స్టేషన్ పైకప్పు పెచ్చులు విరిగి అక్కడ నిద్రిస్తున్న వారిఅబ్బాయి మణికంఠ తలపై పడ్డాయి. ఈ ఘటనలో బాలుని తలపై బలమైన తీవ్రగాయాలు కావడంతో పాటు రక్తస్రావం అధికం కావడంతో బాలుని తల్లిదండ్రులు రైల్వేఅధికారుల దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆర్‌పిఎఫ్,రైల్వేసిబ్బంది గాయపడిన బాలుడిని చికిత్స నిమిత్తం స్థానిక రైల్వే ఆసుపత్రికి పంపించారు. అక్కడ వారు మెరుగైన వైద్యంకోసం అనంతపురంజిల్లా ఆసుపత్రికి రెఫర్ చేయడంతో అనంతపురంలోని ఓ కార్పొరేట్ ఆసుపత్రికి తీసుకెళ్లారు. గాయపడిన బాలుడిని పరీక్షించిన వైద్యులు అప్పటికే మణికంఠ మృతి చెందినట్లు తెలిపారు. విషయం తెలుసుకున్న డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా, అదనపు డిఆర్ఎం సుధాకర్,రైల్వే అధికారులు ఘటనాస్థలానికి చేరుకుని సంఘటన వివరాలు అడిగి తెలుసుకుని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత ఉన్నతాధికారులను ఆదేశించారు.గుంతకల్లు జిఆర్‌పి పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు.



బాలుడిపై విరిగిపడిన రైల్వే స్టేషన్ పైకప్పు పెచ్చులు

# పంచాయితీరాజ్‌శాఖలో బదలీలకు మార్గదర్శకాలు

**విజయవాడ,మే23,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర పంచాయితీరాజ్,గ్రామీణాభివృద్ధి శాఖ, ఇంజనీరింగ్ విభాగాల్లో ఉద్యోగుల బదిలీల కోసం ప్రభుత్వం మార్గదర్శకాలు వెలువరించింది. ఒకే చోట ఐదేళ్ళకు పైగా పని చేస్తున్న ఉద్యోగులను విధిగా బదిలీ చేయనున్నారు. పనితీరు ఆధారంగా కౌన్సిలింగ్ నిర్వహించాలి. ఏసీబీ కేసుల్లో ఉన్న వారికి కీలక హోదాల్లో నియమించరాదు. ఎంపీడీవోలు, డిప్యూటీ ఎంపీడీవోలను సొంత డివిజన్లలో నియమించకూడదు. డివిజనల్ పంచాయితీ అధికారులు, పరిపాలన అధికారులు,మినిస్టీరియల్ సిబ్బందిని కూడ స్వంత డివిజన్లలో నియమించరాదు. జిల్లా పంచాయితీ అధికారి,డివిజనల్ పంచాయితీ అధికారి కార్యాలయాల్లోని మినిస్టీరియల్ సిబ్బంది బదిలీలకు సంబంధించి కలెక్టర్లకే పూర్తి అధికారం ఉంది,పంచాయితీ కార్యదర్శులకు వారి స్వంత మండలాల్లో పోస్టింగ్ ఇవ్వకూడదు.పనితీరు ఆశాజనకంగా లేని కార్యదర్శులను అప్రాధాన్య పంచాయితీలకు బదిలీ చేయాలి.డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లను సొంత రెవిన్యూ డివిజన్ల పరిధిలో నియమించవద్దు. అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, అసిస్టెంట్ ఇంజనీర్లను స్వంత సబ్ డివిజన్ పరిధిలో నియమించకూడదు.క్వాలిటీ కంట్రోల్ విభాగాల్లో పని చేస్తున్న ఇంజనీర్లను విధిగా డివిజన్,సబ్ డివిజన్,మండలాలకు బదిలీ చేయాలి.డిప్యుటేషన్‌పై పనిచేసే కాలాన్ని కూడ మాతృ సంస్థలోనే పని చేస్తున్నట్లుగా గుర్తించి బదిలీ చేయాలి.

# నేటి నుంచి హైదరాబాద్-కొల్లాం మధ్య ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే,మే 23,ప్రభాతవార్త:** ప్రస్తుత వేసవి సీజన్ ముగింపు నేపథ్యంలో ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకొని రైల్వే శాఖ ఈ నెల 24నుంచి జూన్ వరకు హైదరాబాద్-కొల్లాం-హైదరాబాద్‌ల మధ్య ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. హైదరాబాద్ నుంచి కొల్లాం వెళ్లే నెంబర్ 07193ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 24,31, జూన్ 7,14,21,28వ తేదీల్లో ప్రతి శనివారం రాత్రి 11.10గంటలకు హైదరాబాద్ నుంచి బయలుదేరి సోమవారం ఉదయం 7.10గంటలకు కొల్లాం చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో కొల్లాం నుంచి హైదరాబాద్ వెళ్లే నెంబర్ 07194ఎక్స్‌ప్రెస్ ఈ నెల 26, జూన్ 2,9,16,23,30వ తేదీల్లో ప్రతి సోమవారం ఉదయం 10.45గంటలకు కొల్లాం నుంచి బయలుదేరి మంగళవారం సాయంత్రం 5.30గంటలకు హైదరాబాద్ చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గమధ్యంలో తెలుగు రాష్ట్రాల్లో చర్లపల్లి,నల్గొండ, మిర్యాలగూడ, నడికూడి, సత్తెనపల్లి, గుంటూరు, తెనాలి, బాపట్ల, చీరాల, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, రేణిగుంట స్టేషన్లతో పాటు తమిళనాడు,కేరళ రాష్ట్రాలలోని ముఖ్యమైన స్టేషన్లలో నిలుస్తాయి.

# బదలీల్లో జేఎల్స్,ప్రిన్సిపాల్స్ పనితీరుకు పాయింట్లు

## మే 22 నుండి జూన్ 8 వరకు షెడ్యూలు విడుదల

**విజయవాడ,మే23,ప్రభాతవార్తప్రతినిధి:** ఇంటర్మీడియట్ విద్యామండలి పరిధిలోని బదిలీల్లో ప్రిన్సిపాళ్ళు,జూనియర్ లెక్చరర్లకు పనితీరు ఆధారిత పాయింట్లను నిర్ణయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇంటర్ ద్వితీయ సంవత్సర ఫలితాల ఆధారంగా వీటిని ఇవ్వనున్నారు. 0 నుండి 40 శాతం ఫలితాలు వస్తే ఎలాంటి పాయింట్లు ఉండవు. 41 నుండి 60 శాతానికి రెండు,61-80 శాతానికి నాలుగు,81 నుండి 100 శాతానికి ఆరు పాయింట్ల చొప్పున ఇస్తారు. ప్రిన్సిపాళ్ళకు జనరల్,వృత్తి విద్యా కోర్సులను కలిపి చూస్తారు. బోధనేతర సిబ్బంది,లెక్చరర్ల బదిలీలను వెబ్ కౌన్సిలింగ్ ద్వారా గురువారం నుండి జూన్ 8 లోపు పూర్తి చేస్తారు. మే 31 నాటికి ఒకే చోట ఐదేళ్ళు పనిచేసిన వారికి తప్పనిసరి బదిలీ ఉంటుంది. జూన్ 1 నుండి మే 31 వరకు అకడమిక్ సంవత్సరంగా పరిగణిస్తారు. ఒక సంవత్సరంలో తొమ్మిది నెలల సర్వీసు పూర్తి చేసుకున్నా సంవత్సరంగానే లెక్కిస్తారు. రెండేళ్ళు సర్వీసు పూర్తి చేసుకున్న వారు అభ్యర్థన బదిలీలకు ధరఖాస్తు చేసుకోవచ్చు. 2027 మే 31కి ముందు ఉద్యోగ విరమణ చేసే వారికి బదిలీల నుండి మినహాయింపు ఉంటుంది. హెచ్ఆర్ఏ 16 శాతంలో క్యాటగిరీ-ఎలో ఉన్నవారికి కేటగిరి- బి,సి,డీ ప్రాంతాలకు మారేందుకు అనుమతినిస్తారు. హెచ్ఆర్ఏ 12 శాతంతో క్యాటగిరీ-బీలో ఉన్నవారు క్యాటగిరీ-ఎ,బి,సీ,డీ ప్రాంతాలకు మారేందుకు అనుమతిస్తారు. హెచ్ఆర్ఏ 12 శాతంతో క్యాటగిరీ-బీలో ఉన్నవారు క్యాటగిరీ-ఎ,బి,సి,డిలకు వెళ్ళవచ్చు. హెచ్ఆర్ఏ 10 శాతంతో క్యాటగిరీ-సిలో ఉన్నవారు అన్ని క్యాటగిరీలకు మారేందుకు అవకాశం ఉంటుంది.

నోటిఫై చేసిన గిరిజన ప్రాంతాల్లో క్యాటగిరీ-డిలో పనిచేస్తున్న వారు సైతం అన్ని క్యాటగిరిల్లోకి బదిలీ కోరుకో వచ్చు. క్యాటగిరీ-ఏకు రెండు,బీకి నాలుగు,సీకి ఆరు,డీకి ఎనిమిది పాయింట్ల చొప్పున ఏడాదికి ఇస్తారు. అన్ని కళాశాలల్లోనూ కనీస రెగ్యులర్ సిబ్బంది ఉండేలా పోస్టులను బ్లాక్ చేస్తారు.

## మీ ప్రయత్నం ప్రశంసనీయం

### డి.సిఎం పవన్ కల్యాణ్‌ని అభినందించిన కేంద్ర మంత్రి లాలన్ సింగ్


**విజయవాడ, మే 23,ప్రభాతవార్తప్రతి నిధి:** రాష్ట్ర పంచాయితీరాజ్,గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్‌కళ్యాణ్ ప్రయోగాత్మకంగా ప్రారంభించిన మాటామంతి కార్యక్రమాన్ని కేంద్ర పంచాయితీ రాజ్ శాఖ మంత్రి లాలన్‌సింగ్ అభినందిస్తూ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. డిజటల్ వేదికల ద్వారా గ్రామీణ ప్రజల సమస్యలు తెలుసుకొని సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవడం విన్నూత్నం, ప్రశంసనీయమని ఆయన కొనియాడారు. ప్రధాని నరేంద్ర మోడీ గ్రామీణ మహోత్సవ్-2025 ఆశయానికనుగుణంగా నిర్వహిస్తున్న మాటామంతి విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షిస్తున్నట్లు కేంద్ర మంత్రి పేర్కొన్నారు. దీనిపై మంత్రి పవన్ కళ్యాణ్ స్పందించారు. ఏపీలో చేస్తున్న కార్యక్రమాలకు మీ మద్దతు ప్రకటిస్తున్నందుకు ధన్యవాదాలు, అభివృద్ధి అన్ని గ్రామాలకూ చేరినప్పుడే నిజమైన ప్రగతి అనే లక్ష్యంతో పనిచేస్తున్నాం.ప్రతి పౌరుడూ ఇందులో భాగస్వామి కావాలి.అప్పుడే నిజమైన గ్రామ స్వరాజ్య స్ఫూర్తి సాధించగలం. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో గ్రామ సభ,పల్లె పండగ,అడవితల్లి బాట, ఇప్పుడు మాటామంతి కార్యక్రమంలో ముందుకెళ్తున్నాం.ప్రధాని ప్రారంభించిన గ్రామీణ భారత్ మహోత్సవాన్ని ఉత్సాహంగా చేసుకుంటున్నాం అని పవన్‌కళాయణ్ పేర్కొన్నారు.

# రెండు కోచ్‌లతో విజయవాడ మెట్రో రైలు

## క్షేత్రస్థాయిలో సర్వే చేసిన అధికారులు, ప్రాజెక్టు కోసం ప్రాథమిక ప్రణాళికలు సిద్ధం

**విజయవాడ, మే23,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్టు కోసం ప్రాథమిక ప్రణాళికలను అధికారులు సిద్ధం చేశారు. క్షేత్రస్థాయిలో సర్వే చేసిన తరువాతే మెట్రో రైలు కార్పొరేషన్ అధికారులు తుది రూపు తీసుకొచ్చారు. దీనిని ఆచరణలోకి తీసుకొచ్చేందుకు రూ.205 కోట్లతో జనరల్ కన్సల్టెంట్ ఎంపిక కోసం టెండరు పిలిచారు. విజయవాడ మెట్రో ప్రాజెక్టుకు రుణం ఇచ్చేందుకు ఏఐఐబీ ఆసక్తి కనబరుస్తున్నట్లు కీలక సమాచారం.. ఇప్పటికే ఈ అంశంపై చర్చలు ప్రారంభమయ్యాయి. కేంద్ర ప్రభుత్వం నుంచి ఆమోదం వచ్చిన తరువాత దీనిపై పూర్తి స్పష్టత వచ్చే అవకాశం ఉంది. ఏది ఏమైనప్పటికీ నెల రోజుల్లో అన్ని అంశాలు కొలిక్కి వచ్చే వీలుంది.

ప్రారంభంలో ప్రతి రైలు రెండు బోగీలతో నడపనున్నారు. రెండు బోగీల్లో దాదాపు 500 మంది వరకు ప్రయాణించే వీలుంటుంది. ఉదయం 6 నుంచి రాత్రి 10 గంటల వరకు మెట్రో సర్వీసులు అందుబాటులో ఉండనున్నాయి. రద్దీ ఉంటే ఉదయం 5 నుంచి అర్ధ రాత్రి వరకు నడపనున్నారు. ఉదయం 9- 11, సాయంత్రం 5- 7 గంటల వరకు ప్రయాణికుల సంఖ్య ఎక్కువగా ఉంటుందని అధికారులు భావిస్తున్నారు. సెలవు రోజులు, ఆదివారాలు రద్దీ తక్కువగా ఉంటే సర్వీసులను కుదించనున్నారు. విజయవాడలో రానున్న మెట్రో రైలు ప్రాజెక్టు తొలి దశలో రెండు కారిడర్లను నిర్మించనున్నారు. 25.90 కిలో మీటర్లతో గన్నవరం విమానాశ్రయం నుంచి పీఎన్‌బీఎస్ వరకు ఒకటి, అదే విధంగా పెనమలూరు నుంచి పీఎన్‌బీఎస్ వరకు 12.50కిలో మీటర్ల పొడవుతో మరొకటి రానున్నాయి. ఈ రెండు మార్గాల్లో మొత్తం 33 స్టేషన్లను ప్రస్తుతానికి ప్రతిపాదించారు. మెట్రో స్టేషన్లను ఎక్కువగా ప్రజా రవాణా వ్యవస్థలైన ఆర్టీసీ, రైల్వే, ఎయిర్‌పోర్ట్ తో అనుసంధానం చేయనున్నారు. మెట్రో స్టేషన్ల వద్ద నుంచి అన్ని ముఖ్య ప్రాంతాలకు వెళ్లేలా సిటీ బస్సు సర్వీసులను నడపనున్నారు. విజయవాడ రైల్వేస్టేషన్, పీఎన్ బీఎస్, గన్నవరం విమానాశ్రయంతో మెట్రో స్టేషన్లను అనుసంధానించడం ద్వారా ప్రయాణికులకు మేలు కలగనుంది. మెట్రో స్టేషన్ల వద్ద భద్రతా చర్యల కోసం సీసీ కెమెరాలు, బ్యాగేజీ స్కానర్లు, మెటల్ డిటెక్టర్లను ఏర్పాటు చేస్తారు. ప్రతి ఒక్కరినీ క్షుణ్ణంగా తనిఖీ చేశాకే స్టేషన్‌లోకి అనుమతిస్తారు. మెట్రో స్టేషన్ల వద్ద వాహనాల పార్కింగ్ కోసం స్థలాన్ని కేటాయించనున్నారు. పాదచారులు, సైకిల్‌పై వచ్చే వారి కోసం స్థలం లభ్యత మేరకు వేరుగా దారులను కేటాయించేందుకు పరిశీలిస్తున్నారు. టిక్కెట్ల జారీ కోసం స్మార్ట్ కార్డులు, సింగిల్ జర్నీ కోసం క్యూఆర్‌తో కూడిన టిక్కెట్లను జారీ చేస్తారు. మెట్రో రైళ్లతో పాటు సిటీ బస్సుల్లోనూ ఉప యోగించుకునేలా కామన్ మొబిలిటీ కార్డులనూ జారీ చేయనున్నారు. పార్కింగ్‌ఫీజు కూడా ఈ కార్డుతో చెల్లించే అవకాశం ఉంటుంది. మెట్రో రైలు కోసం కేసరపల్లి, పీఎన్‌బీఎస్,పెనమలూరులో ప్రత్యేకంగా విద్యుత్తు సబ్‌స్టేషన్లు నిర్మించనున్నారు.



# మద్యం కుంభకోణం అరెస్ట్‌లతో జగన్‌కు వణుకు

## మంత్రి సత్యకుమార్

**విజయవాడ,మే23,ప్రభాతవార్త ప్రతినిధి:** వైకాంగ్రెస్ పాలనలో జరిగిన మద్యం కుంభకోణానికి సంబంధించిన అరెస్ట్‌లు చూసి, మాజీ సిఎం జగన్‌రెడ్డి వణికిపోతున్నారని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వ్యాఖ్యానించారు. మద్యం కుంభకోణంలో జగన్ సన్నిహితులు పోలీస్‌స్టేషన్లు,కోర్టుల చుట్టూ తిరుగుతున్నారని దీంతో తన పరిస్థితి ఏంటోనన్న భయం జగన్‌కు పట్టుకుందన్నారు. జగన్ గురువారం విలేకర్ల సమావేశంలో చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ మంత్రి ఓ ప్రకటన చేశారు. లిక్కర్ విక్రయాల్లో కొనుగోలుదారుల నుండి డిజిటల్ పేమెంట్లను రద్దు చేసి, మాన్యువల్ చెల్లింపుల ద్వారా అమ్మకాలెందుకు చేశారన్న దానిపై జగన్ స్పందించలేదు. గత వైకాపా పాలనలో బెవరేజెస్ కార్పొరేషన్ ఎండిగా ఉంటూ అడ్డగోలుగా వ్యవహరించిన వాసుదేవరెడ్డి,దీర్ఘకాలంపాటు జగన్‌కు సన్నిహితంగా మెలిగిన విజయసాయిరెడ్డి,మరో ప్రధాన నిందితులు రాజ్ కెసిరెడ్డి వాంగ్మూలాల విశ్వసనీయతను జగన్ ప్రశ్నించడం హాస్యాస్పదంగా ఉంది. ధనుంజయరెడ్డి,కృష్ణమోహానరెడ్డిలు సచ్ఛీలురని కితాబివ్వడం జగన్‌లో నెలకొన్న భయానికి నిదర్శనం. వైకాపా ప్రభుత్వ మద్యపాన విధానంతో ప్రజల ఆరోగ్యాన్ని మెరుగుపర్చినట్లు జగన్ మాట్లాడటం విడ్డూరంగా ఉంది అని మంత్రి మండిపడ్డారు.

# 1/2019 సర్క్యులర్ పునరుద్ధరణ

**విజయవాడ,మే23,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీఎస్ ఆర్టీసీలో 48 వేల మంది ఉద్యోగులకు ఊరట కల్పించేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంది. సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించే 1/2019 సర్క్యులర్ పునరుద్దరించాలని నిర్ణయించింది. ఆర్టీసీ ఉద్యోగ భద్రత కోసం 2019 లో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం 1/2019 సర్క్యులర్ ను తీసుకువచ్చింది. ప్రభుత్వంలో విలీనం చేసిన వైఎస్సార్సీపీ సర్కారు ఈ సర్క్యులర్ అమలును ఆపివేస్తూ ఆదేశాలు జారీ చేసింది. 1/2019 సర్క్యులర్ అమలు కోసం ఇటీవల ఎన్ఎంయూఎ నేతృత్వంలో ఉద్యోగుల ఆందోళనలు చేశారు. ప్రభుత్వ ఆదేశం మేరకు ఎన్ఎంయూ నేతలతో ఇటీవల ఆర్టీసీ యాజమాన్యం చర్చలు జరిపింది. ఉద్యోగులపై చిన్న తప్పిదాలకే పెద్ద శిక్షలు విధిస్తున్నారని నేతలు యాజమాన్యం దృష్టికి తెచ్చారు. అక్రమంగా సస్పెన్షన్లు, రిమూవల్స్ చేస్తున్నారని తెలిపారు. 1/2019 సర్క్యులర్ ను పునరుద్దరించి దానికి కట్టుబడి క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావును కోరారు. ప్రభుత్వంతో చర్చించిన అనంతరం ఉద్యోగుల విజ్ఞప్తి మేరకు ఎండీ సానుకూలంగా నిర్ణయం తీసుకున్నారు. సిబ్బందిపై క్రమశిక్షణ చర్యలు తీసుకునే ముందు 1/2019 సర్క్యులర్ లోని మార్గదర్శకాలు తప్పక పాటించాలని లిఖితపూర్వకంగా ఆదేశాలు ఇచ్చారు. ఈ మేరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని బస్ డిపో అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఆర్టీసీలో 1/2019 సర్క్యులర్ అమలుపై ఆదేశాలివ్వడంపై ఎన్ ఎంయూఎ నేతలు వై శ్రీనివాసరావు, రమణా రెడ్డి హర్షం ప్రకటించారు.

# శ్రీహరికోటనుంచి త్వరలోనే భారీ ఉపగ్రహ ప్రయోగం

## ఇస్రో, నాసా సంయుక్త ఆధ్వర్యంలో నిసార్ ఉపగ్రహం ప్రయోగానికి సిద్ధం

**శ్రీహరికోట (తడ), మే 23 ప్రభాతవార్త:** శ్రీహరికోట నుంచి మరో భారీ రాకెట్ ప్రయోగానికి శాస్త్రవేత్తలు సిద్ధమవుతున్నారు. ఇస్రో, నాసాలు సంయుక్తంగా రూపొందించిన నిసార్ ఉపగ్రహం షార్‌లోని ప్రయోగ వేదికలో తుది ఏర్పాట్లు జరుపుకుంటోంది. ఈ భారీ ఉపగ్రహాన్ని జిఎస్ఎల్వి-ఎఫ్17 ద్వారా ప్రయోగిస్తున్నారు. గతంలోనే నిసార్ ప్రయోగ సన్నాహ ఏర్పాట్లు చేశారు. అయితే పిఎస్ఎల్వి-సి61 రాకెట్ ప్రయోగం కారణంగా నిసార్ వాయిదా పడింది. ప్రస్తుతం ఇస్రో, నాసాల కలయికతో నిసార్‌కు శాస్త్రవేత్తలు సిద్ధమవుతున్నారు. రాకెట్ ప్రయోగం మొత్తం శ్రీహరికోటలోని ఇస్రో ఆధ్వర్యంలో జరుగుతుండగా, ఉపగ్రహానికి సంబంధించి ఇస్రోతో పాటు నాసా సంయుక్తంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఇది ప్రతిష్టాత్మక ప్రయోగం కాబట్టి శ్రీహరికోటలో జాగ్రత్తగా ప్రయోగ సన్నాహాల్లో నిమగ్నమయ్యారు.

# లక్షమంది మహిళా వ్యాపారవేత్తలే లక్ష్యం

## మెప్మా మిషన్ డైరెక్టర్ తేజ్ భరత్

విజయవాడ,మే23,ప్రభాతవార్తప్రతినిధి: రాష్ట్రం మొత్తంమీద లక్ష మంది మహిళా వ్యాపారవేత్తలు తయారు చేయాలన్న ఉద్దేశంతో నుంచి 123 మున్సిపాలిటీలో కనీసం 30వేల మంది మహిళా వ్యాపారవేత్తలు తయారు చేయడానికి మెప్మా సంస్థ ప్రణాళిక సిద్ధం చేసింది. దీనిలో భాగంగా అనేక పేరొందిన సంస్థలతో భాగస్వామ్యం వహిస్తుంది. అందులో భాగంగానే శుక్రవారం మెప్మా మిషన్ డైరెక్టర్ తేజ్ భరత్ ఆధ్వర్యంలో సంస్థ కార్యాలయంలో విస్తృత సమావేశం జరిగింది. ఇందులో తేజ్‌భరత్ మాట్లాడుతూ జిల్లాల్లో ఉన్నటువంటి స్వచ్ఛంద సంస్థలు, పేరొందిన కంపెనీలు గుర్తించాలన్నారు. దీనిలో భాగంగా ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా వచ్చి నటువంటి 60 మంది ప్రముఖ స్వచ్ఛంద సంస్థలు, కార్పొరేట్ సంస్థలతో సమావేశం ఏర్పాటు చేసి వారి లక్ష్యాలు ఏమిటి, భాగస్వాములు కావటానికి వారి యొక్క కార్యాచరణ పరిధి, వారి కార్యక్రమాలు ఏమిటి అనేదానిమీద మెప్మా మిషన్ డైరెక్టర్ ఆయా సంస్థ ప్రతినిధులతో చర్చించి దానికి ఒక ప్లాన్ అఫ్ ఎక్షన్ ఏర్పాటు చేసారు. దీనిలో భాగంగా ఇక్కడకు వచ్చినటువంటి సంస్థలు జిల్లా స్థాయి లో పనిచేయటానికి ఆసక్తి గా వున్నారా, రాష్ట్ర స్థాయి లో పనిచేయటానికి ఆసక్తి గా వున్నారో వారికున్నటువటువంటి రేసోర్స్ లు ఏమిటి, వారికున్న మాన్ పవర్ ఎలా వుంది, ఫైనాన్సియల్ రిసోర్స్ ఎలా వున్నాయి అనేది తెలుసుకుని వీటిల్లో మంచి సంస్థలు గుర్తించి అన్ని రకాలుగా అన్ని రంగాలలో మహిళా వ్యాపారవేత్తలను తయారు చేసే లక్ష్యాన్ని సాధించే దిశగా ఈ రోజు ఈ కార్యక్రమాన్ని మెప్మా ప్రధాన కార్యాలయం తాడేపల్లి నందు వర్క్ షాప్ నిర్వహించడం జరిగినది. ఈ సమావేశం లో స్వచ్ఛంద సంస్థలు, కంపెనీలు సానుకూలంగా స్పందించాయి.

# దేశీయ జలమార్గముల ప్రాధికార సంస్థ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన జెడ్. శివప్రసాద్

**విజయవాడ,మే23,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో జల మార్గాల అనుసంధానంతో జల రవాణా సులభతరం అవుతుందని అందుకు నా వంతు కృషి చేస్తానని ఆంధ్రప్రదేశ్ దేశీయ జల మార్గముల ప్రాధికార సంస్థ చైర్మన్ జెడ్. శివప్రసాద్ తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ దేశీయ జల మార్గముల ప్రాధికార సంస్థ చైర్మన్ గా డాక్టర్ జెడ్. శివప్రసాద్ శుక్రవారం గుంటూరు జిల్లా తాడేపల్లిలో సంస్థ కార్యాలయంలో సంస్థ సీఈవో జీవీ. రాఘవ రావు సమక్షంలో పదవీ బాధ్యతలు స్వీక రించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ విజనరీ నాయకులు ముఖ్య మంత్రి నారా చంద్ర బాబు నాయుడు, నాకు మార్గదర్శి ఐటీ, విద్యా శాఖ ల మంత్రి నారా లోకేష్‌లు నా మీద నమ్మకంతో ఈ బాధ్య తలు ఇవ్వటం సంతోషంగా ఉందని, అందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నా నన్నారు. నా శక్తి వంచన లేకుండా ఇందుకు పనిచేస్తానన్నారు. తక్కువ ఖర్చుతో దేశీయ జల మార్గం ద్వారా రవాణా, కార్గో చాలా సులభ తరం అవుతుందన్నారు. జల మార్గంతో రవాణా చేయడం వల్ల రోడ్లపై ట్రాఫిక్ తగ్గుతుందని, దీనిపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి పెట్టిందన్నారు. రాష్ట్రంలో 960 కి.మీల పొడవు గల సముద్ర తీరప్రాంతం ఉందని జల రవాణాకు ఇది ఎంతో అను కూలమన్నారు. కృష్ణా, గోదావరి, పెన్నా నదుల అనుసంధానంతో జల రవాణా కొత్త పుంతలు తొక్కుతుందన్నారు. దీనివల్ల రాష్ట్రానికి పెట్టుబడులు వస్తాయన్నారు.


**ANDHRA PRADESH CAPITAL REGION DEVELOPMENT AUTHORITY (APCRDA)**
Lenin Center, Governorpet, Vijayawada - 520 002 (A.P.)

NIT No. MAU61-ADMN0SD(VI)/16/2025-HB/2nd call Dt. 23.05.2025

**E PROCUREMENT TENDER NOTICE(SECOND CALL)**

Name of Work: "Construction of Horticulture Nursery cum Training Centre (HNTC) at UD Palem in CRDA Region"- Estimate Cost: Rs. 96,00,000/-.

The bid can be downloaded on AP e-procurement portal from 24.05.2025 to 31.05.2025 up to 14.00 Hrs. Due date for submission of Bid 31.05.2025 up to 15.00 Hrs, Technical bid opening 31.05.2025 @ 16.00 Hrs. For further details please refer to www.apeprocurement.gov.in and www.crda.ap.gov.in

Sd/- Commissioner, APCRDA, Vijayawada



**డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ - విశాఖపట్నం**
గ్రౌండ్ & ఫస్ట్ ఫ్లోర్, శ్రీ నారాయణ భవన్, సాయిబాబా వీధి, దాబా గార్డెన్స్, విశాఖపట్నం - 530 020.

**ఓ.ఎ.నెం.515/2022 లోని IA- 3132/2024**

వీరి మధ్య:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచ్, బాలాజీ నగర్, సిరిపురం జంక్షన్, అడ్మినిస్ట్రేటివ్ యూనిట్, విశాఖపట్నం, ప్రాతినిధ్యం వహిస్తున్న చీఫ్ మేనేజర్ ... దరఖాస్తుదారు

మరియు

1. మెస్సర్స్ చరిష్ ఎంటర్‌ప్రైజెస్, యాజమాన్య సంస్థ, ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్ శ్రీమతి కొల్లూరు హేమశ్రీ లక్ష్మి హానీషా, భర్త : నరేంద్ర చిన్నంశెట్టి, 2. శ్రీమతి కొల్లూరు హేమశ్రీ లక్ష్మి హానీషా, 3. శ్రీ చిన్నంశెట్టి నరేంద్ర ... ప్రతివాదులు

వీరికి,
1. మెస్సర్స్ చరిష్ ఎంటర్‌ప్రైజెస్, యాజమాన్య సంస్థ, ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్: శ్రీమతి కొల్లూరు హేమశ్రీ లక్ష్మి హానీషా, డి.నెం. 4-4-455, పాత బస్టాండ్ వెనుక వైపు, జెట్టి గురునాథరావు వీధి, జంగారెడ్డిగూడెం- 534447, పశ్చిమగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్.
2. శ్రీమతి కొల్లూరు హేమశ్రీ లక్ష్మి హానీషా, భర్త : చిన్నంశెట్టి నరేంద్ర, డి.నెం. 4-4-455, పాత బస్టాండ్ వెనుక వైపు, జెట్టి గురునాథరావు వీధి, జంగారెడ్డిగూడెం- 534447, పశ్చిమగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్.
3. శ్రీ చిన్నంశెట్టి నరేంద్ర, తండ్రి : దుర్గారావు లేటు, డి.నెం. 4-4-455, పాత బస్టాండ్ వెనుక వైపు, జెట్టి గురునాథరావు వీధి, జంగారెడ్డిగూడెం- 534447, పశ్చిమగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్.

పేపరు ప్రచురణ ద్వారా సమన్లు

1. ప్రస్తుత మరియు భవిష్యత్తు వడ్డీ మరియు ఇతర రిలీఫ్స్‌తో కలిపి మొత్తం రికవరీ కోసం దరఖాస్తుదారు బ్యాంక్ మీకు వ్యతిరేకంగా బ్యాంకులు మరియు ఆర్థిక సంస్థల చట్టం 1993 ప్రకారం ఋణాల రికవరీ యొక్క 19 సెక్షన్ ప్రకారం అప్లికేషన్‌ను ఏర్పాటు చేసింది. క్లెయిమ్‌కు సమాధానం ఇవ్వడానికి ట్రిబ్యునల్ సౌలభ్యం ప్రకారం 13-08-2025న ట్రిబ్యునల్ సౌలభ్యం కొరకు 10.30కి లేదా ఆ తర్వాత వెంటనే ఈ ట్రిబ్యునల్ ముందు హాజరుకావాలని మరియు వ్రాతపూర్వకంగా స్టేట్‌మెంట్‌ను ఫైల్ చేయమని మీకు ఇందుమూలంగా సమన్లు పంపబడ్డాయి.
2. మీరు ట్రిబ్యునల్ ముందు హాజరైన తర్వాత ఓ.ఎ. కాపీ మరియు అనుబంధాన్ని సేకరించాలని మీకు నిర్దేశించబడినది.
3. మీరు ఏవైన డాక్యుమెంట్లు దాఖలు చేయదలచినచో, వాటిని ఒక జాబితాగా లిఖిత వివరణ (స్టేట్‌మెంట్)తో పాటు జతచేసి దాఖలు చేయాలి.
4. మీ రిజిస్టర్డ్ చిరునామాను దాఖలు చేయాలి మరియు మీరు ట్రిబ్యునల్ సమక్షంనకు స్వయంగా లేదా ప్లీడరు/అడ్వకేటు ద్వారా హాజరయ్యే అంశం తెలియపరచాలి.
5. ఇందులో సూచించిన తేదీన మీరు ట్రిబ్యునల్ సమక్షం నకు హాజరు కానిచో, మీ పరోక్షమున తీర్మానములు విచారించి నిర్ణయించబడునని గమనించగలరు.

(నా స్వహస్తంతో మరియు ట్రిబ్యునల్ ముద్రికతో 23వ రోజు మే 2025న జారీచేయబడినది).

సం/- అధీకృత అధికారి
సమన్లు జారీ చేసినవారు

వార్త


ఆలోచన వికసించే పుష్పం వంటిదైతే ఆలాపన దాని అంకురం. ఆచరణ ఫలం.

- ఎమర్సన్

# కరోనా.. మాస్క్ ప్లీజ్!

ఒకప్పుడు జాతి యావత్తును కదిలించి కలకలం సృష్టించిన కోవిడ్ మరల జనాన్ని ఏదో విధంగా పలకరిస్తోందంటే వారంతా బెంబేలు పడిపోతున్నారు. కరోనా మహమ్మారి ఇప్పుడు హాంకాంగ్, సింగపూర్, థాయిలాండ్‌లలో కరాళ నృత్యం చేస్తోంది. ఆ తర్వాత గాలి ఎటు వేస్తుందో ఎటు పరుగులు తీస్తుందో చెప్పలేం. కానీ ఆసియా దేశాలకు మాత్రం భయం పట్టుకుంది. చైనాలో మళ్లీ విజృంభిస్తోందన్న వార్తలు వస్తున్నాయి. కానీ దాని వెనుక రహస్యం ఇంతవరకు ఛేదించబడనట్లే..మొన్నా మధ్య సినీ నటి శిల్ప శిరోద్కర్ తనకు కరోనా సోకిందంటూ జనానికి పంపిన సంకేతాలతో జనం ఉలిక్కిపడ్డారు. ఒకసారి ప్రపంచాన్ని ఒక ఊపు ఊపి వెళ్ళిపోయిన కోవిడ్ మళ్లీ ఇంత త్వరగా వస్తుందని ఎవరూ ఊహించలేదు. రావాలని కోరుకోలేదు కూడా. 2020 మార్చి11 న కరోనాను ప్రపంచ ఆరోగ్య సంస్థ మహమ్మారిగా ప్రకటించడం తెలిసిందే. అయితే భారత్, రష్యాలు దానికి విరుగుడు కనుక్కొనిమూడు వాక్సిన్‌లు కోవాక్సిన్, కోవిషీల్డ్. స్పుట్నిక్-విలను ప్రపంచానికి వరప్రసాదంగా అందచేసి కోవిడ్ ఆటకట్టించిన వైనం మనకు తెలిసిందే. అప్పట్లో జరిగిన ప్రాణనష్టం ఎవరూ పూడ్చలేనిది. కరోనాకు వైద్యం పొందిన వారిలో అతి కొద్ది మంది దాని దుష్ప్రభావం వల్ల కూడా చనిపోయిన సంగతి కూడా మనం చూశాం. అందుకే మళ్ళీ మాస్కులు తప్పేటట్లు లేదు. తాజాగా విశాఖపట్నంలో ఒక మహిళకు కరోనా సోకిందంటూ వచ్చిన వార్తలకు జనం గుండెల్లో రైళ్ల పరుగెడుతున్నాయి. దేశంలో కరోనా వైరస్ కేసులు మళ్లీ పుంజుకోవడం ఆందోళన కలిగిస్తోంది. దేశవ్యాప్తంగా 279మంది కరోనా లక్షణాలతో చికిత్స పొందుతున్నట్లు వార్తలు వచ్చాయి. వారిలో అధికంగా కేరళ రాష్ట్రంలో 95మంది, తమిళనాడులో 66, మహారాష్ట్రలో 56 మంది, కర్ణాటకలో 13 మంది, పుదుచ్చేరిలో 10 మంది కరోనా లక్షణాలతో చికిత్స పొందుతున్నారు కొన్ని రోజుల క్రితం యావత్ ప్రపంచాన్ని వణికించిన కరోనా.. ఇప్పుడు మళ్లీ అదే డేంజర్ బెల్స్ మోగిస్తోంది. ఇప్పటికే ఆగ్నేయాసియాలో అడుగుపెట్టిన కరోనా అక్కడి కొన్ని ప్రాంతాల్లో ముఖ్యంగా హాంకాంగ్, సింగపూర్, చైనా, థాయిలాండ్లో విజృంభించింది. అక్కడ నమోదైన కేసులు కరోనా విస్తృతిని నమోదు చేస్తున్నాయి. ఇప్పటికే దేశంలో కేసులు పెరుగుతుండడంతో ప్రజలంతా జాగ్రత్తగా ఉండాలని, సరైన నివారణ చర్యలు తీసుకోవాలని వైద్యనిపుణులు చెబుతున్నారు. వీటి లక్షణాలని ఎప్పటికప్పుడు గమనిస్తూ రాకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని, ముఖ్యంగా గర్భిణులు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. ఈ పరిణామంతో అప్రమత్తమైన ఆరోగ్య శాఖ అధికారులు, వ్యాధి వ్యాప్తి తీరుతెన్నులపై నిశితంగా దృష్టి సారించారు. ప్రస్తుతం మన దేశంలో కేరళ, మహారాష్ట్ర, తమిళనాడు రాష్ట్రాల్లో కోవిడ్ కేసులు ఎక్కువగా వెలుగు చూస్తున్నాయి. అయితే, హాంకాంగ్, సింగపూర్లలో కోవిడ్ విజృంభణకు ఎల్‌ఎఫ్.7,ఎన్బీ.1.8 అనేకరోనా వేరియంట్లు కారణమని నిపుణులు తేల్చారు. ఈ రెండు వేరియంట్లు కూడా జేఎన్.1 అనే మరో కొత్త వేరియంట్ నుంచి ఉద్భవించినవే. ఒమిక్రాన్ బీఏ.2.86 వేరియంట్ నుంచి జేఎన్.1 వేరియంట్ పుట్టుకొచ్చింది. దీన్ని తొలిసారిగా 2023 ఆగస్టు నెలలో గుర్తించారు. గతంలో వచ్చిన వేరియంట్లతో పోలిస్తే, ఒకటి రెండు అదనపు జన్యు ఉత్పరివర్తనాల (మ్యూటేషన్లు) కారణంగా ఈ వేరియంట్లు వేగంగా వ్యాపించే సామర్థ్యం ఎక్కువగా ఉందని నిపుణులు చెబుతున్నారు. ఇది శరీరంలోని రోగ నిరోధక శక్తిని సులభంగా ఛేదించి ఇన్ఫెక్షన్ కలుగజేస్తుంది. ఫలితంగా ఇది రోగనిరోధక శక్తి కంచెను దాటు కుని ఇన్ఫెక్ట్ చేయగలుగుతోందని యేల్ యూనివర్సిటీ పరిశోధకులు వివరించారు. జేఎన్.1 వేరియంట్ సోకిన వారిలో సాధారణంగా పొడి దగ్గు, రుచికోల్పోవడం, తలనొప్పి, ముక్కు దిబ్బడ, తీవ్రమైన అలసట, జ్వరం వంటి లక్షణాలు కనిపిస్తాయి. అంతేకాకుండా, ఈ వేరియంట్ బారిన పడిన కొందరిలో డయేరియా (విరే చనాలు) కూడా ఎక్కువగా కనిపిస్తోందని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు.అయితే, ప్రస్తుతం భారత్‌లో పరిస్థితి నిలకడగానే ఉందని అధికారులు స్పష్టం చేస్తున్నారు. డైరెక్టర్ జనరల్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్ (డీజీహెచ్‌ఎస్) నేతృత్వంలో కోవిడ్ పరిస్థితిని సమీక్షించేందుకు నిర్వ హించిన ఉన్నతస్థాయి అత్యవసర సమావేశంలో వెల్లడైన వివరాల ప్రకారం, నమోదవుతున్న కేసుల్లో వ్యాధి లక్షణాలు చాలా వరకు ఓ మోస్తరుగానే ఉన్నాయని, బాధితులు ఆసుపత్రిలో చేరాల్సినంత తీవ్రత లేదని విశ్వసనీయ వర్గాలు తెలియజేశాయి. అయినప్పటికీ, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, కోవిడ్ నియంత్రణ నిబంధనలు పాటించాలని అధికారులు సూచిస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లో కరోనా పాజిటివ్ కేసులు నమోదవు తున్నాయి. బుధవారం ఒక్క రోజే తమిళనాడులో 66కేసులు నమోదయ్యాయి. దీంతో వైద్య ఆరోగ్య శాఖ అప్రమత్తమైంది. అలాగే ప్రతిఒక్కరూ మాస్క్ ధరించాలని సూచిస్తున్నారు. జ్వరం, జలుబు, గొంతునొప్పి, దగ్గు,ఒళ్లునొప్పులతో ఆస్పత్రులను ఆశ్రయించేవారి సంఖ్య రోజురోజుకు పెరిగిపోతోంది. బహిరంగ ప్రాంతాల్లో మాస్కులు ధరించాలని రాష్ట్ర ఆరోగ్యశాఖ ప్రజలకు విజ్ఞప్తి చేసింది. రాష్ట్రంలో కరోనా వ్యాప్తి ఉందని, కానీ తీవ్రమైన హానికలిగించే అవకాశం లేదన్నారు. బహిరంగ ప్రాంతాల్లో మాస్క్ ధరించడంతోపాటు నివారణ చర్యలు పాటించాలన్నారు. జ్వరం, ఊపిరితిత్తుల సమస్యలతో బాధపడుతున్న వారు వైద్యుడిని సంప్రదించి చికిత్స పొందాలని అధికారులు సూచించారు.

అంతరాయాలు కలుగుతున్న కొద్దీ సంకల్పాన్ని దృఢతరం చేసుకుంటూ పోవాలి.



శ్రీ రమణ మహర్షి

అందరిలోనూ మంచినే చూడటం మనం నేర్చుకుంటే మనలోని మంచి పెరుగుతుంది.



రామకృష్ణ పరమహంస

## ప్రజావాక్కు



### కౌలు రైతులను ఆదుకోవాలి

మన దేశంలో లక్షలాది మంది రైతులు తమకెదురుగా ఉన్న పరిస్థితుల వల్ల ఇతరుల భూములను కౌలుకు తీసుకొని సాగు చేస్తున్నారు. వీరే కౌలు రైతులు. కానీ, వ్యవసాయానికి అందుతున్న ప్రభుత్వ సాయం, పంట బీమా, రుణసదుపాయాలు,సబ్సిడీలువంటివి వీరికిచేరడం చాలా కష్టం. వీరి వద్ద భూమి యాజమాన్యం లేకపోవడం వల్ల, అధికారికంగా వీరురైతులుగా గుర్తింపు పొందలేకపోతున్నారు. ఈకారణంగా వ్యవసాయం చేసేందుకు కావలసిన నిధులు, వనరులు లేక తీవ్రంగా నష్టపోతున్నారు. ప్రభుత్వాలువీరిని గుర్తించేవిధంగా ప్రత్యేకవిధానాలనురూపొందించాలి. కౌలురైతుల నమోదు కోసం ప్రత్యేకమైన డేటా బేస్ రూపొందించి, వారికి కౌలు ఒప్పందాల ఆధారంగా గుర్తింపుఇవ్వాలి. అలాగే,ప్రత్యేకపథకాల ద్వారా రుణాలు, పంట బీమా, విత్తనాలు, ఎరువులపై సబ్సిడీలు కల్పించాలి. కౌలు రైతులను వ్యవసాయ వ్యవస్థలో ఒక ముఖ్య భాగంగా గుర్తించి, వారికి సరైన ప్రోత్సాహకాలు అందించినప్పుడే వ్యవసాయ రంగం అభివృద్ధి చెందగలదు.

-సి.హెచ్.ప్రతాప్. శ్రీకాకుళం

### పేదల గురించి ఆలోచించండి

వయసులో ఉన్నవారు ఆరోగ్యంగ ఉన్నవారు పని చేయగల స్థితిలో ఉన్నవారికి డబ్బులివ్వడం తప్పవుతుంది. కాని వృద్ధులు, రోగాలతో బాధపడుతున్నవారు ఏ పని చేయలేని నిస్సహాయ స్థితిలో ఉన్నవారికి డబ్బులివ్వటం తప్పెలా అవుతుంది. కార్పొరేట్ శక్తులకుసాయం చేయడం ఎమ్.పి.ల జీతాలు పెంచటమే కాదు,పాలకులు పేదలగురించి ఆలోచించాలి. అర్హులైన పేదలందరికి పెన్షన్ సౌకర్యం కల్పించాలి.

-మిథునం, హైదరాబాద్

### డబ్బులు ఇప్పించగలరు

గ్రామాలలో కొందరు వ్యక్తులు వికలాంగుల నుండి మహిళల నుండి అప్పులు తీసుకొని తిరిగి డబ్బులు ఇవ్వడంలో ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఉద్యోగాలు ఇప్పిస్తానని లక్షల రూపాయలు వసూలు చేసి తప్పించుకొని తిరుగుతున్న వారి పై స్థానిక పోలీస్ స్టేషన్‌లో కేసులు కూడా నమోదు అయినాయి. ఇలాంటి మోసగాళ్లను 2016 వికలాంగుల హక్కుల చట్టం ప్రకారం 2005 మహిళా హక్కుల చట్టం ప్రకారం కఠినంగా శిక్షి ంచాలి.

-రాపాక రవీందర్, జనగాం

### కుంకీల రాకతో ఏజెన్సీ ప్రజలకు ఊరట

గత రెండు దశాబ్దాలుగా ఆంధ్రప్రదేశ్‌లోని ఏజెన్సీ ప్రాంతాల్లోని పంట పొలాలు, జనావాసాలపై ఏనుగులు చేస్తున్న దాడులతో జరుగుతున్న ప్రాణ, ఆస్తి నష్టాన్ని నివారించే దిశగా కూటమి ప్రభుత్వం తీసుకున్న చర్యలలో భాగంగా కర్ణాటక ప్రభుత్వం అందించిన ఐదు కుంకీ ఏనుగులను ఆంధ్ర రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్వయంగా స్వీకరించి తీసుకొని రావడంఅభినందనీయం. రెండురాష్ట్రాల్లో వేర్వేరు రాజకీయ కూటములకు చెందిన ప్రభుత్వాలు ఉన్నప్పటికీ, పర్యావరణ పరిరక్షణ అనేముఖ్యమైన అంశంలో కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం ముందుకురావడం కూడా చాలాహర్షించదగ్గ విషయం. ఈకుంకీల రాకతో ఆంధ్రరాష్ట్రంలోని ఏజెన్సీ ప్రాంతాలు, అటవీసరిహద్దు గ్రామాల ప్రజలకు కొంతఊరట లభించనుంది.

-దాసం వెంకటరెడ్డి, బెంగుళూరు

### భిన్నత్వంలో ఏకత్వం

భారత్ ఆపరేషన్ సింధూర్ పేరిట పహల్గామ్ ఉగ్రదాడులకు ప్రతీకారంగా పాకిస్థాన్ మీద జరిపిన కేవలం నాలుగు రోజుల యుద్ధంకాని యుద్ధంకారణాలు ప్రపంచానికి తెలుసున్నా ప్రత్యేకంగా ముప్పై మూడు దేశాల వారికి విశదంగా, వివరంగా, వినయంగా బోధపరచడానికి మనదేశం అన్ని పార్టీలలోని ప్రముఖులతో ఏడు బృందాలుగా చేసి నెరుపుతున్న రీతి మన దౌత్యనీతికిఘననిదర్శనం. పార్టీలమనోగతాలు వేరైనా అందరికి దేశ క్షేమం కావాలి. దీన్నే భిన్నత్వంలో ఏకత్వం అంటారు. అత్యవసర పరిస్థితుల్లో ఈ ఏకత్వమే మనలను కాపాడేది. మనలను చూసి పాక్ కూడా తమదేశ నాయకులను విదేశాలకు పంపుతుందట. పులిని చూసి నక్క వాత పెట్టుకన్నట్లుంది. పాకిస్థాన్‌ను ఇతర ముస్లిం దేశాలే దరిచేర నివ్వటం లేదు. మనదేశం వలన అనేక రకాల సహకారాలతో బతికి బట్టకట్టిన బంగ్లాదేశ్, తుర్కియే లాంటి కృతఘ్నత లేని దేశాలు తప్ప.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### సీటు బెల్టు ధరించాలి

వాహన ప్రమాదాల కారణంగా ప్రతి మూడు నిమిషాలకు ఒకరు ప్రాణాలు కోల్పోతున్నారు. డ్రైవర్లు, ప్రయాణికులంతా సీటు బెల్టు ధరిస్తే, దురదృష్టవశాత్తు ప్రమాదం సంభవించినా, మూడోవంతు మందిని కాపాడుకునే అవకాశం ఉంటుందని అధ్యయనాలు స్పష్టం చేస్తున్నాయి. కాబట్టి అందరూ సీటు బెల్టు ధరించాలి. ప్రాణాలు దక్కించుకోవాలి.

-మా.శ్రీ.రాజు, పాల్వంచ

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# గాంధీయిజం టు బ్రాందీయిజం!

**రాజ్యాంగంలోని 47వ అధికరణం ప్రకారం ప్రజల జీవన ప్రమాణాలను పోషకాహార స్థాయిని పెంచాల్సిన బాధ్యత ప్రభుత్వానిది. దీనిని సంపూర్ణంగా విస్మరించి రోగగ్రస్థ సమాజాన్ని తయారు చేసేందుకు ప్రభుత్వమే ఈ రంగంలోకి దిగడం అత్యంత దురదృష్టకరం. సంక్షేమం మాటేమోకానీ ప్రజారోగ్యం మాత్రం మద్యం వల్ల సంక్షోభంలోపడుతున్నది. గతంలో ఇరవైఎనిమిదేళ్ల వయసులో ఉన్నవారు మద్యాన్ని సేవించడం మొదలుపెడితే ప్రస్తుతం పదిహేను, పదహారు ఉన్న మైనర్లు కూడా మద్యానికి అలవాటుపడుతున్నారు. మద్యపానంతో ప్రమాదాలు, హత్యలు, హత్యాయత్నాలు, అత్యాచారాలు తదితర కేసులు పెరిగిపోతున్నాయి. దేశంలో సంచలనం కలిగించిన అత్యాచార కేసుల్లో నిందితుల్లో అధిక శాతం తాగిన మత్తులో ఉన్నవారే. ఒకప్పుడు ఎక్సైజ్, అధికారులంటేనే గడగడలాడే ఈ అక్రమ వ్యాపారులు ఇప్పుడు వారిని పట్టించుకునే పరిస్థితుల్లో లేరు. ఒకపక్క లంచాలు, మరొకపక్క రాజకీయ ఒత్తిడిలతో వారు వానపాముల్లా మారి కాలం గడుపుతున్నారు.**

దామెర్ల సాయిబాబా

కరమ్‌చంద్ నేడుండినా ఈ నిషాబంద్ కాకుండేనా అని ఎంతో ఆవేదనతో అన్నాడో కవి. నిజానికి మద్యపాన నిషేధం అన్నది మహాత్ముడు భారత ప్రజలకు అందించిన అమృత సందేశం. ఆనాడు కాంగ్రెస్ పార్టీకి సంబంధించి మద్యపానాన్ని దేశం నుండి పారద్రోలాలనే సిద్ధాంతం, నినాదం. అఖిల భారత కాంగ్రెస్ సమావేశాల్లో ఎన్నో తీర్మానాలు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు మద్యపాన నిషేధం దేశంలోనే మొట్టమొదటిసారిగా అమలు చేసింది అప్పటి ఉమ్మడి మద్రాసు రాష్ట్రమే. అప్పట్లో తాగుబోతు అంటే సమాజంలో ఏమాత్రం గౌరవభావాలుండేవి కాదు. ఒకరకంగా చెప్పాలంటే వారిని సమాజం బహిష్కరించినట్లుగా వ్యవహరించేది. ఎక్కడో చాటుమాటుగా తాగేవారు. తాగిన మైకంలో పదిమందిలోకి రావడానికి ఏమనుకుంటారోననే సిగ్గు, బిడియం ఉండేది. తాగుడుతో వస్తున్న అనర్థాల వల్ల జరిగే కష్టనష్టాలను ప్రజలకు వివరించేందుకు అప్పటి ప్రభుత్వాలు ఎంతో కృషి చేశాయి. దీనికితోడు దొంగసారా, మద్యం అమ్మకందార్లపై ప్రభుత్వం ఎంతో దృఢవైఖరి అవలంబించేది. రానురాను పరిస్థితులు మారిపోయాయి. ఆదాయం కోసమే ప్రభుత్వాలే దుకాణాలు పెట్టించి మద్యం సేవించండి, ప్రభుత్వానికి ఆదాయాన్ని చేకూర్చండంటూ బతిమాలి, భంగపడి తాగించే దురదృష్టపు రోజులు దాపురించాయి. గాంధీవారుసులమని చెప్పుకునే ఖద్దరు వస్త్రాధారణ, గాంధీ టోపీలు పెట్టుకునే పెద్దలు కూడా ఇందులో పాలుపంచుకోవడం అత్యంత బాధాకరం. ఎన్నికల్లో కూడా మద్యం కీలకపాత్ర వహిస్తున్నది. లక్షల్లో కాదు కోట్లాది లీటర్ల అక్రమసారా ఎన్నికల సందర్భంగా ఏరులైపారుతున్నది. ఎంత అభివృద్ధి చేసినా, మరెన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినా ఎన్నికల నాటికి డబ్బుతోపాటు మద్యం సరఫరా చేయకపోతే విజయం సాధించడం కష్టమనేది అందరికి తెలిసిందే. అందుకే పోటీలుపడి ఎన్నికల్లో మద్యం ఇష్టానుసారంగా పంపిణీ చేస్తున్నారు. అటు దేశవ్యాప్తంగా చూస్తే ఎన్నికల్లో కోట్లాది రూపాయల విలువైన మద్యం పట్టుబడుతూనే ఉంది. కేసులు పెడుతూనే ఉన్నారు. జైళ్లకు పంపుతున్నారు. అయినా ఇదేమీ ఆగడం లేదు. తెలుగు రాష్ట్రాల్లో సారాను నిషేధించారు. అయినా సారా ఉత్పత్తిని, పంపిణీని, వినియోగాన్ని అడ్డుకోలేకపోతున్నారు. ఎక్సైజ్ అధికారులంటే గతంలో ఉన్న భయభక్తులు నేడు కానరావడం లేదు. నాటు సారా తాగేవారిని తమవైపు తిప్పుకునేందుకు కొందరు మద్యం వ్యాపారస్తులు తయారు చేసిందే ఈ చీప్ లిక్కర్. చీప్ లిక్కర్ అంటే ఒకరకంగా రంగు కలిపిన నాటుసారే. రెక్టిఫైడ్ స్పిరిట్‌తో నీళ్లు కలిపి, రంగు కూడా చల్లి సీసాల్లో నింపితే చీప్ లిక్కర్ అవుతుంది. తగిన పరిమాణాల్లో నీళ్లు కలవకపోయినా, వాడే రంగులు కాలం చెల్లినా, ఖాళీసీసాలు సక్రమంగా శుభ్రం చేయకపోయినా, కలుషితనీరు కలిపినా చీప్ లిక్కర్ కాస్తా విషతుల్యంగా మారుతుంది. దేశంలో చీప్ లిక్కర్ అమ్మకాలే అగ్రభాగంలో ఉన్నాయి. ఎన్నికల్లో పట్టుబడుతున్నది కూడా అధిక శాతం ఈ చీప్ లిక్కరే. ఓటు వేయించుకోవడానికి డబ్బుతోపాటు మద్యం సరఫరా చేసే ఈ దుస్సంప్రదాయం రానురాను పెరిగిపోతున్నది. ప్రజల బలహీనతను సొమ్ము చేసుకునేందుకు మద్యాన్ని వాడుతున్నారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. ఇకపోతే ఇలాంటి కల్తీ లిక్కర్, సారా తాగి ఎంతో

### ఒక్క మాట

మంది ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. మరెందరో ఆస్పత్రులపాలవుతున్నారు. పారిశ్రామిక అవసరాలు వాడే మిథైల్ ఆల్కహాల్ (మిథనాల్) విషపూరితమైంది. తాగితే ప్రాణాలు పోకతప్పదు. ఈ ద్రావకంతో తయారు చేస్తున్న సారా దేశంలో ఎందరినో బలితీసుకుంటున్నది. మరెందరికో కడుపుకోతను మిగులుస్తున్నది. మరెంతో మంది ఆడబిడ్డల తాళిబొట్టులను తెంపేస్తున్నది. గత యేడాది జూన్ మూడోవారంలో తమిళనాడులోని కళ్లకురిచ్చిజిల్లా కరుణాపురానికి చెందిన దంపతులిద్దరు కల్తీసారా తాగి అసువులు బాశారు. ఈ దుర్ఘటన జరిగిన వెంటనే యంత్రాంగం ఏమాత్రం అప్రమత్తంకాలేదు. వైద్యులు పెదవి విప్పలేదు. దాన్ని మామూలు మరణంగా చూపేందుకు ప్రయత్నం చేశారు. ఏకంగా ఆ జిల్లా కలెక్టరే ఆ మరణాలు కల్తీ సారావల్ల కాదని ప్రకటించారు. మరుసటి రోజు ఆ దంపతుల అంత్యక్రియల్లో పాల్గొన్న వారి బంధుమిత్రుల్లో నూటతొంభై మందికిపైగా మిథనాల్ కలిసిన అదే సారాను తాగారు. ఆరోగ్యం విషమించి మరుసటి రోజు ఉదయానికల్లా యాభై మందికిపైగా మరణించారు. అప్పుడు కాని అధికార యంత్రాంగం, పాలకులు నిద్ర లేవలేదు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించినందుకు ఆ జిల్లా కలెక్టర్‌ను బదలీ చేశారు. అంతకుముందు రెండేళ్ల క్రితం మిథనాల్‌నే నాటుసారా అనుకొని తాగి గుజరాత్‌లో రెండువందల మందికిపైగా ప్రాణాలు పోగొట్టుకున్నారు. మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక, పంజాబ్, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, జార్ఖండ్ తదితర రాష్ట్రాల్లో ఈమహమ్మారి స్వైరవిహారం చేస్తున్నట్లు వార్తలు అందుతున్నాయి. కల్తీ సారా మరణాలన్నీ ప్రభుత్వ ఖాతాల్లోకి ఎక్కడం లేదు. అంతెందుకు ఆంధ్రప్రదేశ్‌లోని ఏలూరు జిల్లా జంగారెడ్డి గూడెంలో ఈ కల్తీసారాకు ఇరవైఏడు మంది ప్రాణాలు పోయాయి. తెలుగు రాష్ట్రాల్లో నాసిరకం మద్యం, గుడుంబ తాగడం వల్ల లక్ష సంఖ్యలో రోగపీడితులు అవుతున్నారు. కొందరు మంచానికే పరిమితమై తాగి తాగి కృంగికృశించి పరలోకానికి పయనం కడుతున్నారు. దీనిని నిరోధించడంలో అధికారగణం ఘోరంగా విఫలమవుతున్నది. ఇందుకు నిందించాల్సింది, తప్పుపట్టాల్సింది పాలకులనే. ఈపార్టీ, ఆ పార్టీ అని కాదు. ఎవరు అధికారంలో ఉన్నా, మద్యం విషయంలో సర్దుకుపోతున్నారు. యేడాది యేడాదికి ఆదాయం పెంచుకోవడమే ధ్యేయంగా ప్రభుత్వాలు పని చేస్తున్నాయి. అందుకే గుక్కెడు మంచినీళ్లు దొరకని గ్రామాలు రాష్ట్రంలో ఎన్నో ఉన్నాయి. మంచినీటి కోసం మైళ్లకొద్దీ నడిచివెళ్లే పరిస్థితుల నుంచి బయటపడని పల్లెలుకోకొల్లలు. కానీ మద్యం దొరకని గ్రామాలు దుర్భిణి పెట్టి వెతికినా కన్పించకపోవచ్చు. బెల్టుషాపులను ఉదారంగా గ్రామగ్రామానికి శివారు పల్లెలకు సైతం మద్యాన్ని చేర్చారు. రికార్డు పరంగా సారాను నిషేధించినా అవి అమలు చేసే త్రికరణ శుద్ధి పాలకులకు లేదనే చెప్పొచ్చు. పొరుగునున్నమహారాష్ట్ర, తమిళనాడు తదితర రాష్ట్రాల నుండి దొంగసారా పెద్ద ఎత్తున తరలివస్తున్నది. మరొకపక్క గుడుంబ తయారీ ఒక కుటీర పరిశ్రమగా మారిపోతున్నది. అప్పుడప్పుడు రికార్డుల కోసం నాటుసారా బట్టీలను పగులకొట్టి కేసులు పెడుతున్నా ఫలితం లేకుండాపోతున్నది. పది బట్టీలు పగు లకొడితే ఇరవై పుట్టుకొస్తున్నాయి. రాజ్యాంగంలోని 47వ అధికరణం ప్రకారం ప్రజల జీవన ప్రమాణాలను పోషకా హార స్థాయిని పెంచాల్సిన బాధ్యత ప్రభుత్వానిది. దీనిని సంపూర్ణంగా విస్మరించి రోగగ్రస్థ సమాజాన్ని తయారు చేసేందుకు ప్రభుత్వమే ఈ రంగంలోకి దిగడం అత్యంత దురదృష్టకరం. సంక్షేమం మాటేమో కానీ ప్రజారోగ్యం మాత్రం మద్యం వల్ల సంక్షోభంలోపడుతున్నది. గతంలో ఇరవైఎనిమిదేళ్ల వయసులో ఉన్నవారు మద్యాన్ని సేవించడం మొదలుపెడితే ప్రస్తుతం పదిహేను,పదహారు వయసు ఉన్న మైనర్లుకూడా మద్యానికి అలవాటుపడుతున్నారు. మద్యపానంతో ప్రమాదాలు, హత్యలు, హత్యాయత్నాలు, అత్యాచారాలు తదితర కేసులు పెరిగిపోతున్నాయి. దేశంలో సంచలనం కలిగించిన అత్యాచార కేసుల్లో నిందితుల్లో అధికశాతం తాగిన మత్తులో ఉన్నవారే. ఒకప్పుడుఎక్సైజ్, అధికారులంటేనే గడగడలాడే ఈ అక్రమ వ్యాపారులు ఇప్పుడు వారిని పట్టించుకునే పరిస్థితుల్లో లేరు. ఒకపక్క లంచాలు, మరొకపక్క రాజకీయ ఒత్తిడిలతో వారు వానపాముల్లా మారి కాలం గడుపుతున్నారు. అందుకే వీరినినిందించేకంటే పాలకులనే బాధ్యులను చేయాలి. ప్రజాసంక్షేమమే తమ ధ్యేయమని చెప్పుకునే నేతలు,నిరుపేదలు ఇలా బలైపోతున్నా, డబ్బు సంపాదనే ధ్యేయంగా వ్యవహరిస్తుంటే ఎవరికి చెప్పుకో వాలి? ఏమని చెప్పుకోవాలి? ఏదిఏమైనా రాజకీయాలకు అతీతంగా అందరూ ప్రజాప్రతినిధులు ఆలోచించాల్సిన తరుణమిది. ఇన్ని అనర్థాలకు కారణమైన తాగుడుకు చరమగీతం పాడేందుకు అందరూ నడుం కట్టాల్సిన సమయమిది. ●

# ప్రజల మనసులకు దూరమవుతున్న నాయకులు!

జోస్యుల వేణుగోపాల్

ప్రధాన మంత్రికైనా, ముఖ్యమంత్రులకైనా తాము ప్రజలు గెలిపిస్తేనే ఆ స్థానంలో ఉన్నామనే విషయం అధికారానికి వచ్చిన తర్వాత ఏమాత్రం పట్టించుకున్నట్లు కనపడదు. క్రింది స్థాయి కార్యకర్తలకే అందుబాటులో లేని నాయకత్వం ఇక ప్రజల గురించి వారి సమస్యల గురించి పట్టించుకుంటారనే ఆశలేదు. భద్రతా కారణాల దృష్ట్యా కావచ్చు మరేదైనా కావచ్చు. ప్రజల సంగతి వదిలేస్తే ముఖ్యమంత్రి స్థాయిలో ఎమ్మెల్యేలకు, ప్రధానమంత్రి స్థాయిలో ఎం.పి.లకు కూడా చాలామందికి దర్శనభాగ్యం కరువే. పార్టీ ప్రయోజనాలు, అధికారమే ముఖ్యంగా బద్ధశత్రువులతోనైనా బంధం కలుపుకుంటారు. వేరే పార్టీలో ఉండంగా మనమే వారిపై కుప్పలు తెప్పలుగా వెదజల్లిన దుర్గంధపు బురద మన పార్టీలో చేరంగానే తులసి తీర్థం చల్లి పరిమళ భరితం, పునీతం చేస్తాము. ఏ నాయకునికైనా తాము, తమ పార్టీ, తమవర్గం, తమ కులం ఆర్థికంగా బలపడడమే ఎజెండాగా అడుగులు పడతాయి తప్ప ఎన్నికల ముందిచ్చిన హామీలన్నీ అల్జీమర్‌తో అంటకాగుతాయి. చట్టం, ధర్మం, న్యాయం అన్నీ తమ చెప్పుచేతల్లో ఉండే సార్వభౌమత్వామే తమ అధికారమను కుంటున్నారు. ఒకప్పటి లాల్ బహదూర్ శాస్త్రి, టంగుటూరి ప్రకాశం పంతులు, బెజవాడ గోపాల రెడ్డి, దామోదరం సంజీవయ్య లాంటి వాళ్ళ తరంలో మరో ఆలోచన లేకుండా కేవలం ప్రజా సమస్యలే ఎజెండాగా పాలన సాగించేవారు. టెక్నాలజీ పరంగా ఎంతో అభివృద్ధి సాధించిన నేటి కాలంలో ఉచితాలు పక్కనబెడితే రేషన్ కార్డులు, ఆధార్ కార్డులు, మ్యారేజి సర్టిఫికెట్లు లాంటి ప్రభుత్వ పథకాలకు పనికి వచ్చే రికార్డులన్నీ



ఆన్‌లైన్‌లో పూర్తి స్థాయి అందుబాటులోకి రాలేదు. నేటికీ పైరవీలు,పైసల చెల్లింపులు తప్పడం లేదు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలకు ఎటువంటి భద్రత లేదు. ఎవరు అధికారంలోకి వస్తారో ఎవర్ని ఉంచుతారో ఎవరిని తీసేస్తారో సందిగ్ధమే. మన పార్టీ అయితే అస్మదీయులు, వేరే పార్టీ వారైతే తస్మదీయులు దాడుల, ప్రతి కార దాడుల భయం. ప్రతిపక్షాలైనా, అధికార పక్షాలైనా సరదాల మాటున కొంతమంది, పరదాల చాటున కొంత మంది, పర్యటనల బాటన మరి కొంతమంది,పాలన వంట బట్టని కొత్తవాళ్లు కొంతమంది, అధికారాల అలసత్వంలో మరి కొంతమంది.. కొంతమందికి రెస్టులు, మరి కొంత మంది అరెస్టులు, అందరూ ప్రజలకు దూరంగానే. పార్ల మెంటు, అసెంబ్లీలు జరుతున్నన్నాళ్లు, అందరినీ ఒకే సభలో టీ.వీల్లో చూడగలుగుతున్నామనే సంతృప్తి తప్ప, అక్కడ బల్లచరుపులు, కేకలు,వాయిదాలు,మాటలయుద్ధాలు, ఇగోలు, హావభావాల ప్రదర్శన తప్ప ఒక్క ప్రజా సమస్యపైనా పార్లమెంట్‌లో కానీ అసెంబ్లీలో కానీ కూలంకషంగా పూర్తి స్థాయి చర్చ జరిగి అందరి అంగీకారంతో చట్టం రూపుదాల్చుకున్న సందర్భం చాలాసంవత్సరాలుగా మనకు కనపడలేదు. కులం, మతం, పార్టీ, ఇలా ఎక్కువైతే పక్కన పెట్టాల్సిన అంశాలలో వాటిపైనా సభల్లో రచ్చలు, రాద్ధాంతాలు జరుగుతుంటాయి. నాటి తరం రాజకీయాలను గమనించిన ఎంతోమంది సీనియర్లు నేటికీ రాజకీయాల్లో ఉన్నత పదవుల్లో కొనసాగుతున్నా విలువల మాటెత్తితే వీళ్ల కూడా ఉగ్రరూపం దాలుస్తున్నారు. దేశ సార్వభౌమత్వాని కోసం, సర్వజన సంక్షేమంకోసం సర్వోన్నతమైన ప్రగతి కోసమే నిరంతరం రాజకీయాల్లో కొనసాగిన పాత తరం నాయకులను గుర్తు చేసుకుంటూ నేడు కూడా దేశవ్యాప్తంగా అత్యున్నతమైన పదవుల్లో కొనసాగుతున్న వారంతా అదే స్ఫూర్తితో పనిచేసి ప్రజల మనసుల్లో నిలవాలి. ●

# అలంకార ప్రాయంగా మిగిలిపోతున్న కామన్వెల్త్

రామ కిష్టయ్య సంగన భట్ల

కామన్వెల్త్ అనేది ఆయా దేశాలు ఎలాంటి లాంఛన ప్రాయమైన కట్టుబాట్లు లేకుండా.. సుహృద్భావంతో స్నేహపూర్వకంగా చారిత్రక సంబంధాలను కొనసాగిస్తూ కలిసివుండటానికి గల ఒక మార్గం. కామన్వెల్త్ ప్రపంచంలోని మూడో వంతు జనాభా గల దేశాల కూటమి. ఎన్నో మతాలు, జాతులు, భాషలు, సంస్కృతుల వారు ఇందులో భాగంగా ఉన్నారు. బ్రిటీష్ సామ్రాజ్యం దాని వలస రాజ్యాల స్థాపన ప్రక్రియను ప్రారంభించినప్పుడు, మాజీ బ్రిటిష్ కాలనీల నుండి స్వతంత్ర రాష్ట్రాల ఏర్పాటుకు, గతంలో సామ్రాజ్యంలో భాగమైన దేశాల సంస్థ అవసరంఏర్పడింది. కామన్వెల్త్ దినోత్సవాన్ని అంతకు ముందు 'ఎంపైర్ డే' అని పిలిచేవారు. అప్పటి రాయల్ కామన్వెల్త్ సొసైటీ అయిన రాయల్ కలోనియల్ ఇన్స్టిట్యూట్ కెనడియన్ శాఖ 'ఎంపైర్ డే 'జరపాలన్న సూచన చేసింది. ఈ ప్రతిపాదనను 1898లో కెనడియన్ ఎడ్యుకేషన్ అసోసియేషన్ సమావేశంలో ప్రవేశపెట్టగా ఏకగ్రీవంగా అమోదించారు. అలా 'ఎంపైర్ డే' ఓ జాతీయ కార్యక్రమమైనది. 1884 లో లార్డ్ రోజ్‌బెరీ అనే బ్రిటిష్ రాజకీయ నాయకుడు మారుతున్న బ్రిటిష్ సామ్రాజ్యాన్ని 'కామన్వెల్త్ ఆఫ్ నేషన్స్' గా అభివర్ణించాడు. ఇరవయ్యో శతాబ్దం ఆరంభంలో బ్రిటిష్ వలస పాలనలోని పలు దేశాలు స్వాతంత్ర్యం పొందటం ప్రారంభమైంది. ఆ క్రమంలో ఆయా దేశాలకు బ్రిటన్‌కు మధ్య ఆయా దేశాల మధ్య సంబంధాలు ఎలా ఉండాలనేందుకు ఒక రాజ్యాంగబద్ధమైన వ్యవస్థ అవసరమైంది. 1916 మే 24 వ తేదీన యునైటెడ్ కింగ్డమ్‌లో తొలిసారిగా 'ఎంపైర్ డే' ను దేశవ్యాప్తంగా జరుపుకున్నారు. 70వేల స్కూళ్లు, స్టాక్ ఎక్ఛేంజ్ వంటి సంస్థలు జెండా వందనం చేసి జాతీయ గీతంను ఆలపించారు. 1921 జనవరిలో 'ఎంపైర్ డే' ఉద్యమాన్ని వీలైనంతగా ముందుకు తీసుకు వెళ్లాలని భావించిన 'మీథ్ రాయల్ కలోనియల్ ఇన్స్టిట్యూట్‌ను లాంచనంగా అహ్వానించారు. ఇన్స్టిట్యూట్ సభ్యులతో ఏర్పాటు చేసిన కమిటీ, మీథ్ బృందము కలిసి ఉద్యమ కార్యక్రమాలను రూపొందించారు. 1927 నుండి 1929 వరకు ఉద్యమ తొలి అద్యక్షుడుగా మీథ్ కొనసాగాడు. 1901లో మరణించిన క్వీన్ విక్టోరియా జన్మదినం అయిన మే 24వ తేదీన ఏటా 'ఎంపైర్ డే' నిర్వహించాలని నిర్ణయించారు. అలా 1931లో 'బ్రిటిష్ కామన్వెల్త్ ఆఫ్ నేషన్స్' ఏర్పడింది.1931లో, యునైటెడ్ కింగ్‌డమ్, కెనడా, ఐరిష్ ఫ్రీ స్టేట్, న్యూఫౌండ్లాండ్, యూనియన్ ఆఫ్ సౌత్ ఆఫ్రికాతో ఐదు ప్రారంభ సభ్యులతో బ్రిటిష్ కామన్వెల్త్ నేషన్స్ వెస్ట్ మినిస్టర్ శాసనం క్రింద స్థాపించబడింది. 1931లో 'బ్రిటిష్ కామన్వెల్త్ ఆఫ్ నేషన్స్' ఏర్పడగా,



1949లో ఆ పేరు నుండి 'బ్రిటిష్' పదాన్ని తొలగించారు. ఆ కూటమిలో చేరటమనేది ఆయా దేశాల ఇష్టాయిష్టాల మేరకే జరుగుతుంది. అలా 53దేశాలు ఇందులో సభ్యులుగా చేరాయి. చివరిగా చేరిన మొజాంబిక్, రువాండాలకు బ్రిటిష్ వలస రాజ్యంతో ఎలాంటి సంబంధం లేదు. బ్రిటిష్ వలస పాలన నుంచి విముక్తమైన దేశాల కూటమిగా అది మారింది. ఆధునిక కామన్వెల్త్ కూటమి మొదట ఆస్ట్రేలియా, కెనడా, భారత్, న్యూజిలాండ్, పాకిస్థాన్, దక్షిణాఫ్రికా, శ్రీలంక, యూకేలు సభ్య దేశాలుగా స్వతంత్ర దేశాల 'ఫ్రీ అసోసియేషన్' పేరుతో అది ఏర్పడింది. ఆ తరవాత అది 'కామన్వెల్త్ నేషన్స్'గా రూపాంతరం చెందింది. కామన్వెల్త్ కూటమిలో భాగమైన అత్యధిక దేశాలు బ్రిటిష్ సామ్రాజ్య పాలనతో ఏదో విధంగా సంబంధం ఉన్నవే. రవాండా, మొజాంబిక్ లాంటి దేశాలు మాత్రమే వాటికి అతీతం. రవాండా 2009లో, మొజాంబిక్ 1995లో కామన్వెల్త్ దేశాల కూటమిలో భాగమయ్యాయి. అవి గతంలో బ్రిటిష్ పాలనలోలేవు. ప్రపంచ దేశాలన్నింటి విస్తీర్ణంలో పావుభాగాన్ని కామన్వెల్త్ దేశాలే ఆక్రమిస్తున్నాయి. విస్తీర్ణం పరంగా కెనడా కామన్వెల్త్ కూటమిలో తొలిస్థానంలో, ప్రపంచంలో రెండోస్థానంలో ఉంది. ఆస్ట్రేలియా, భారత్‌లు కూడా విస్తీర్ణం పరంగా చాలా పెద్దవి. సమోవా, టువాలు, ఆంటిగ్వా లాంటి చిన్న దేశాలు కూడా కూటమిలో భాగంగా ఉన్నాయి. ప్రస్తుతం ప్రపంచ జనాభా దాదాపు 8.2 బిలియన్ ప్రజలు ఉన్నారు. 2024లో, ఐక్యరాజ్యసమితి అంచనా ప్రకారం ఇది 8.1 బిలియన్లకు చేరుకుందని పేర్కొంది. ప్రపంచ జానాభాలో మూడో వంతు ప్రజలు కామన్వెల్త్ కూటమిలో భాగమైన 53 దేశాల్లోనే జీవిస్తున్నారు. ఈ దేశాల్లో ఎక్కువమంది 30 ఏళ్ల లోపువారే. ఈ కూటమిలో జనాభా పరంగా భారతే అతి పెద్ద దేశం. మొత్తం కామన్వెల్త్ కూటమి దేశాల జనాభాలో సగం భారత్‌లోనే ఉంది. కూటమిలోని 31 దేశాల జనాభా 16 లక్షల కంటే తక్కువే. 2012 దాకా కామన్వెల్త్ కూటమికి ఎలాంటి రాజ్యాంగం లేదు. ఆ తరువాతే ప్రజాస్వామ్యం, లింగ సమానత్వం, శాంతి, భద్రత లాంటి 16 విలువలకు సభ్య దేశాలు కట్టుబడి ఉండాలని తీర్మానించుకున్నాయి. కామన్వెల్త్ సెక్రటేరియట్ లండన్‌లో ఉంది. విద్యారంగం నుంచి పట్టణ ప్రణాళిక వరకూ అనేకరంగాల్లో కామన్వెల్త్ సంస్థలు కృషి చేస్తున్నాయి. కొన్ని సందర్భాల్లో ఆయా దేశాల్లో ఎన్నికలు సక్రమంగా జరిగేలా చూసేందుకు పరిశీలకులు కూడా హాజరవుతుంటారు. అంతర్జాతీయ వ్యవహారాల్లో ఇతర దేశాల మీద ఆ కూటమి చూపే ప్రభావం ఏదీ లేదనే చర్చ ఉంది. సభ్య దేశాల మధ్య వాణిజ్య సంబంధాల కోసం కామన్వెల్త్ చేస్తున్నదేమీ లేదు. ఇందు కోసం అన్ని దేశాలూ ఏదో ఒక ప్రాంతీయ కూటమి లోనో అంతర్జాతీయ కూటమి లోనో భాగస్వాములుగా ఉన్నాయి. కామన్వెల్త్ అనేది రెండేళ్లకోసారి కామన్వెల్త్ దేశాల రాజకీయ అధినేతల సమావేశం, నాలుగేళ్లకోసారి కొన్ని పతకాల కోసం క్రీడలను నిర్వహించే అలంకార ప్రాయమైన సంస్థగా మిగిలిపోతున్నదనే విమర్శలు కూడా లేకపోలేదు. ●

# రాజీనామా యోచనలో బంగ్లా చీఫ్ యూనస్

## ఎన్నికలు నిర్వహించాలని ఒత్తిడి చేస్తున్న ఆర్మీ




**ఢాకా, మే 23:** బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వాధినేత ప్రొఫెసర్ ముహమ్మద్ యూనస్ తన పదవికి రాజీనామా చేసే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఒకవైపు రాజకీయ పార్టీలు కలిసి రాకపోవడం, మరోవైపు ఎన్నికలను నిర్వహించాలని ఆర్మీ ఒత్తిడి చేస్తున్న నేపథ్యంలో ఆయన రాజీనామా గురించి ఆలోచిస్తున్నారన్న వార్తలు వస్తున్నాయి.

షేక్ హసీనా ప్రభుత్వాన్ని గద్దె దింపడంలో కీలక పాత్ర పోషించిన విద్యార్థుల నేతృత్వంలోని నేషనల్ సిటిజన్ పార్టీ పార్టీ చీఫ్ నిద్ ఇస్లాం చేసిన వ్యాఖ్యలు ఈ వార్తలకు మరింత బలాన్ని చేకూరుస్తున్నాయి. యూనస్ రాజీనామా గురించి తాను కూడా వింటున్నానని, ఇదే విషయంపై చర్చించడానికి తాను ఆయన దగ్గరికి వెళ్లినట్లు ఇస్లాం పేర్కొన్నారు. అయితే రాజీనామా గురించి తాను ఆలోచిస్తున్నది నిజమే అని యూనస్ చెప్పారని ఇస్లాంఅన్నారు. రాజకీయ పార్టీలు ఒకే తాటిపైకి రాకపోతే తాను ఒక్కడిని ఏమీచేయలేనన్న అభిప్రాయన్ని ఇస్లాంతో యూనస్ వ్యక్తం చేసినట్లు బిబిసి బంగ్లా నివేదిం చింది. గత ఏడాది ఆగస్టు 5, 2024న షేక్ హసీనా ప్రభు త్వానికి వ్యతిరేకంగా బంగ్లా దేశ్‌లో భారీ నిరసనలు జరి గాయి. నిరసనలు హింసాత్మకంగా మారడంతో షేక్ హసీనా దేశం విడిచి భారతదేశానికి వచ్చారు. ఉద్రిక్తతల నేపథ్యంలో తాత్కాలిక ప్రభుత్వాధినేతగా యూనస్‌ను విద్యార్థి నాయకులు, ఆర్మీ, ఇతర రాజకీయ పార్టీలు నియమించారు. వాస్తవానికి డిసెంబర్‌లోగా ఎన్నికలు నిర్వహించాలని ఆర్మీ చీఫ్ జనరల్ వకీర్ ఉజ్ జమాన్ ఇప్పటికే యూనస్‌కు అల్టిమేటం జారీ చేశారు. మరోవైపు బంగ్లాదేశ్ ప్రతిపక్ష పార్టీ నాయకురాలు ఖలీదా జియా వీలైనంత త్వరగా ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేస్తు న్నారు. ఇదే సమ యంలో యూనస్ తీసు కున్న కొన్ని నిర్ణయాలు ఆర్మీకి నచ్చలేదు. దీంతో ఆర్మీ చీఫ్‌కు యూనస్‌కు మధ్య గ్యాప్ పెరుగుతూ వస్తోంది. వాస్త వానికి షేక్ హసీనా ప్రభుత్వం కూలిన తర్వాత ఆర్మీ చీఫ్‌కు యూనస్‌కు మధ్య మంచి సంబంధాలు ఉండేవి. రానురానూ అవి సన్నగిల్లుతూ వచ్చాయి. ఇంతలో, దేశంలో తీవ్రమైన ద్రవ్యోల్బణం, నిరుద్యోగం, ఆర్థిక సవాళ్లు యూనస్‌ను మరింత ఇబ్బందుల్లోకి నెట్టాయి.

అన్ని వైపుల నుంచి సమస్యలు చుట్టు ముట్టిన నేపథ్యంలో తాను ఇక ప్రభుత్వాధి నేతగా కొనసాగలేనని యూనస్ విద్యార్థి పార్టీ నాయకుడు ఇస్లాంతో చెప్పినట్లు తెలుస్తోంది. షేక్ హసీనాకు చెందిన అవామీ లీగ్‌ను నిషేధించాలని మే 10న బంగ్లాదేశ్‌లో ఒక పెద్ద నిరసన జరిగింది. ఢాకాలో మళ్లీ నిరసనలు, హింసాత్మక సంఘటనలు చోటుచేసు కుంటున్నాయి. దేశంలో ఉన్న ప్రస్తుత రాజకీయ వాతావరణం, నిరసనల కారణంగా తాను పని చేయలేకపోతున్నానని యూనస్ చెప్పినట్లు సమాచారం. ఇప్పటికైనా అన్ని రాజకీయ పార్టీలు కలిసి రాకపోతే తాను రాజీనామా చేయడం కంటే గత్యంతరం లేదన్న యోచనలో ఆయన ఉన్నట్లు తెలుస్తోంది. యూనస్‌తో కలిసి ప్రభుత్వంలోకి వచ్చిన చాలామంది నాయకులు ఇప్పటికే రాజీనామా చేశారు.

తాను కూడా ఇక పదవిలో కొనసాగడా నికి ఇష్టపడటం లేదని, అందుకే కొత్త తాత్కాలిక ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని యూనస్ విద్యార్థి నాయకులను కోరినట్లు సమాచారం. యూనస్ రాజీనామా వార్తలపై నిపుణులు మరో విధంగా స్పందిస్తున్నారు. యూనస్‌పై ఒత్తిడి పెరుగుతున్న నేపథ్యంలో రాజీనామా చేస్తానని బెదిరించి మద్దతును పెంచుకునే యోచనలో ఉన్నట్లు కొందరు విమర్శలుచేస్తున్నారు.

## బెయిల్ రావడంతో గ్యాంగ్‌రేప్ నిందితుల కార్లర్యాలీ

**హావేరి(కర్ణాటక),మే 23:** కర్ణాటకలో జరిగిన ఓ సామూహిక అత్యాచారం కేసులో నిందితులకు బెయిల్ లభించడం, ఆ తర్వాత వారు భారీ ఊరేగింపు నిర్వహించడం తీవ్ర వివాదాస్పదంగా మారింది. ఈ ఘటనపై సర్వత్రా ఆగ్రహం వ్యక్తమవుతోంది. సుమారు 16 నెలల క్రితం జరిగిన ఈ దారుణ ఘటనకు సంబంధించి ఏడుగురు ప్రధాన నిందితులకు హావేరి సెషన్స్ కోర్టు ఇటీవల బెయిల్ మంజూరు చేసింది. హావేరి జిల్లాలో 2024 జనవరి 8న ఓ మతాంతర జంట హోటల్ గదిలో ఉండగా, కొందరు వ్యక్తులువారిపై దాడిచేశారు. మహిళను సమీపంలోని అటవీ ప్రాంతానికి లాక్కెళ్లి సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారని ఆరోపణలున్నాయి. ఈ కేసుకు సంబంధించి అఫ్తాబ్ చందనకట్టి, మదార్ సాబ్ మండక్కి, సమీవుల్లా లాలనవర్, మహమ్మద్ సాదిక్ అగసిమని, షోయబ్ ముల్లా, తౌసిప్ చోటి, రియాజ్ సవికేరి అనే ఏడుగురు ప్రధాన నిందితులను పోలీసులు అరెస్ట్ చేసి జ్యుడీషియల్ కస్టడీకి తరలించారు. ఇటీవల వీరికి బెయిల్ లభించడంతో, హావేరిలోని అక్కి ఆలూర్‌పట్టణంలో బైక్‌లు,కార్లతోభారీ ఊరేగింపు నిర్వహించారు. నిందితులు నవ్వుతూ, విజయ సంకేతాలు చూపుతున్న వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంతో తీవ్ర దుమారం రేగింది.

## అమ్మా.. నేను దొంగను కాదే.. నన్ను నమ్మవే...!

### ఆత్మహత్యకు ముందు లేఖరాసిన 12 యేళ్ల బాలుడు

**కోల్‌కత్తా, మే 23:** అమ్మా నేను చిప్‌ల ప్యాకెట్ దొంగతనం చేయలేదే. పదిమందిలో నాకు జరిగిన అవమానం భరించలేకున్నా అంటూ ఒకనోట్‌రాసి పెట్టి మరీ 12 ఏళ్ల బాలుడు పశ్చిమబెంగాల్‌లో ఆత్మహత్యచేసుకున్న ఉదంతం చూపరులను కంటతడ పెట్టింది. పశ్చిమ్‌మెడ్నిపూర్ జిల్లాలో ఈసంఘటన జరిగిందని పోలీసులు తెలిపారు. కృష్ణేందు దాస్ అనే ఏడోతరగతి విద్యార్థి ఒక షాపులోకి వెళ్లి చిప్స్ కొనుగోలు కోసం చూస్తున్నాడు.

షాప్‌కీపర్‌ను పదేపదే చిప్స్ కావాలని కోరినట్లు ఆతడి కుటుంబీకులు చెపుతున్నారు. షాప్‌కీపర్ సుభాంకర్ దీక్షిత్ కేకలు విన్నా స్పందించలేదని తెలుస్తోంది. అంకుల్ నేను చిప్స్ కొనుక్కుంటానని చెప్పినా పట్టించుకోలేదని ఆసమయంలో అక్కడ ఎవ్వరూలేకపోవడంతో ప్రవేశద్వారం వద్దనే ఉన్న ప్యాకెట్‌ను తీసుకున్నట్లు తెలిపారు.

ఆ తర్వాత సొమ్ములు ఇవ్వచ్చులే అన ఉద్దేశ్యంతోనే తీసుకున్నట్లు కుటుంబీకులు చెపుతున్నారు. ఆ తర్వాత షాప్‌కీపర్ వచ్చాడు. కృష్ణేందును కిందపడేసి తీవ్రంగా కొట్టి ఆతడిచేత ప్రజల గుంపు ముందు గుంజీలు తీయించినట్లు కుటుంబీకులు పోలీస్ ఫిర్యాదులో తెలిపారు. బాలుడి తల్లికూడా ఆ సంఘటన ప్రాంతానికివెళ్లి తన కుమారుడినే తిట్టిందని తేలింది. తాను సొమ్ములు తర్వాత ఇవ్వచ్చులే అనే తీసుకున్నానని, అయితే షాప్‌కీపర్ తనను కొడుతూ తిడుతున్నాడని చెప్పాడు. దీక్షిత్ సమ్మతి లేకుండా తీసుకున్నందుకు ఆమె షాప్‌కీపర్‌కు క్షమాపణలు చెప్పింది. ఇంటికిరాగానే తన గదిలోకి పోయి తలుపులు వేసుకున్నా బాలుడు నోట్‌రాసి ఈ అఘాయిత్యానికి పాల్పడ్డాడు.

స్పృహతప్పి పడి ఉన్న కుమా రుడివద్ద సగం ఖాళీ అయిన పురుగు మందుల సీసాకూడా కనిపించింది. పక్కనే ఒకనోట్‌కూడా రాసి పెట్టి ఉంది. అమ్మా నేను దొంగను కాదే. నేను చిప్స్ ప్యాకెట్ తస్కరించలేదే.. అంకుల్ అక్కడ లేడే. తిరిగొస్తుంటే కుర్‌కురే ప్యాకెట్ రోడ్డుపై పడి ఉందని, నాకు కుర్‌కురే ఇష్టం అని నీకు తెలుసుగా అని రాసి పురుగు మందు తాగి నందుకు నన్ను క్షమించవే అని రాసి పెట్టి ఆత్మహత్యకు యత్నించాడు. వెనువెంటనే బాలుడిని ఆసుపత్రికి తరలించి ఐసియులో చేర్పించినా తర్వాతచనిపోయినట్లు తేలింది. బాలుడు చనిపోయినట్లు తెలియగానే షాప్‌కీపర్ కూడా అదృశ్యం అయ్యాడు. ఆతడికోసం గాలిస్తున్నామని, కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు పోలీసులు తెలిపారు.

## హార్వర్డ్ వర్సిటీలో విదేశీ విద్యార్థుల ప్రవేశాలపై నిషేధం

### నిధులకోత పెట్టిన ట్రంప్.. మరో కొత్త ఉత్తర్వు జారీ



**వాషింగ్టన్, మే 23:** హార్వర్డ్ యూనివర్సిటీలో విదేశీ విద్యార్థుల ప్రవేశంపై ట్రంప్ సర్కారు నిషేధం ప్రకటించింది. ఇప్పటికే యూనివర్సిటీకి నిధుల్లో కోత పెట్టిన అమెరికా ప్రభుత్వం 2025-26 విద్యా సంవత్సరం నుంచి హార్వర్డ్ విశ్వవిద్యాలయంలో విదేశీ విద్యార్థుల ప్రవేశాలను నిషేధం విధించింది. ఈ మేరకు డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ (డీహెచ్‌ఎస్) కార్యదర్శి క్రిస్టి నోయెమ్ యూనివర్సిటీకి లేఖ రాసారు. ట్రంప్ సర్కారు నిర్ణయం తర్వాత హార్వర్డ్ ఇకపై కొత్త విదేశీ విద్యార్థులను అడ్మిషన్లు ఉండవు. ఇప్పటికే యూనివర్సిటీలో చదువుతున్న విదేశీ విద్యార్థులు మరొక విశ్వవిద్యాలయానికి బదిలీ కావాల్సి ఉంటుంది. లేకపోతే అమెరికాను విడిచి వెళ్లాల్సి ఉంటుంది. ఈ రెండింటిలో ఏది చేయకపోయినా చట్టపరమైన చర్యలు ఉంటాయని నోయెమ్ హెచ్చరించారు. విదేశీ విద్యార్థులపై నిషేధం నిర్ణయం తక్షణమే అమలులోకి వస్తుందని నోయెమ్ లేఖలో పేర్కొన్నారు. అంతేకాకుండా, విశ్వవిద్యాలయం స్టూడెంట్ అండ్ ఎక్స్చేంజ్ విజిటర్ ప్రోగ్రామ్ (ఎస్ఇవిఐఎస్) సర్టిఫికేషన్ కూడా ట్రంప్ ప్రభుత్వం రద్దు చేసినట్లు చెప్పారు. విదేశీ విద్యార్థులు వీసాలు, యునైటెడ్ స్టేట్స్‌లో చదువుకోవడానికి ప్రవేశం పొందే వ్యవస్థనే ఎస్ఇవిఐఎస్ అంటారు. హార్వర్డ్ యూనివర్సిటీపై ట్రంప్ సర్కారు తీవ్రమైన ఆరోపణలు చేసింది. హార్వర్డ్‌లో యూదు వ్యతిరేక ప్రచారం జరుగుతోందని, చైనా కమ్యూనిస్ట్ పార్టీతో వర్సిటీ కలిసి పనిచేస్తుందని, అలాగే, హమాస్‌కు మద్దతుగా వ్యవహరిస్తోందని ట్రంప్ ప్రభుత్వం ఆరోపిస్తోంది. విదేశీ విద్యార్థులను చేర్చుకోవడం, వారి నుంచి అధిక ట్యూషన్ ఫీజుల నుంచి బిలియన్ డాలర్ల సంపదను కూడబెట్టుకోవడం విశ్వవిద్యాలయాలకు హక్కు కాదని నోయెమ్ చెప్పారు. హార్వర్డ్ విశ్వవిద్యాలయంలో 140 కంటే ఎక్కువ దేశాల నుంచి ఏటా అడ్మిషన్లు పొందుతున్నారు.

ఒక్క మసాచుసెట్స్‌లోని హార్వర్డ్ కేంబ్రిడ్జ్ క్యాంపస్‌లోనే దాదాపు 6,800 మంది విదేశీ విద్యార్థులు చేరుతున్నారు. వీరిలో ఎక్కువ మంది గ్రాడ్యుయేట్ విద్యార్థులే. ట్రంప్ సర్కారు నిర్ణయాన్ని హార్వర్డ్ విశ్వవిద్యాలయం ఖండించింది. ఇది చట్టవిరుద్ధమైన చర్యగా అభివర్ణించింది. ఈ చర్య యూనివర్సిటీకి, అమెరికాకు తీవ్రమైన హాని కలిగించే అంశంగా పేర్కొంది.

## సియాంగ్ ప్రాజెక్టు వద్దంటున్న గ్రామాల ప్రజలు!

### చైనానుంచి ముప్పు తప్పదంటున్న ముఖ్యమంత్రి పెమా ఖండూ



**ఇటానగర్, మే 23:** రాష్ట్రంలోని సియాంగ్ జిల్లాలోని బిగింగ్ గ్రామంలో నిర్మించతలపెట్టిన 11వేల మెగావాట్ల సియాంగ్ ఎగువ బహుళార్థసాధక ప్రాజెక్టుసర్వేను ఆప్రాంత ప్రజలు తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ ప్రాజెక్టు సర్వేకోసం గ్రామాల్లో శాంతిభద్రతల సమస్యలు రాకుండా కేంద్ర సాయుధ దళాలను నియమించడంపైనా స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసారు. సియాంగ్ జిల్లాకేంద్రంలోను, పరిసర గ్రామాల్లోను ఈ కేంద్రబలగాలను మొహరించారని గ్రామస్తులు చెపుతున్నారు. ఎగువ సియాంగ్, తూర్పు సియాంగ్ జిల్లాల్లోకూడా ఇదేపరిస్థితి ఉందని, జాతీయ హైడ్రో ఎలక్ట్రిక్ పవర్ కార్పొరేషన్ ఈగ్రామాల్లో సర్వే సాధ్యాసాధ్యాల నివేదికను రూపొందించేందుకు యత్నిస్తుండటంతో గ్రామస్తులు అడ్డుకుంటున్నారు. సియాంగ్ నదిపై నిర్మించతలపెట్టిన ఈ ప్రాజెక్టువల్ల తమకు అపారనష్టం వాటిల్లుతుందని ఆప్రాంత రైతులు చెపుతున్నారు. నిరసనకారులు మొత్తం అందరూ మహిళలే తమ ఇళ్లనుంచి బయటికి వచ్చి ప్లకార్డులు ప్రదరిస్తూ నిరసన నినాదాలుచేసారు. సియాంగ్ స్వదేశీ రైతు వేదిక (సిఐఎఫ్ఎఫ్) ఆధ్వర్యంలో నిరవధిక ధర్నాకు కూడా పిలుపునిచ్చారు. మరికొన్ని స్థానిక సంఘాలు ఇందుకు తోడయ్యాయి. వెంటనే పారామిలిటరీ దళాలను ఉపసంహరించాలని, ఎస్ఐఎఫ్ఎఫ్‌తో చర్చలుజరిపి ఈ ప్రాజెక్టువల్ల దెబ్బతింటున్న కుటుంబాలను పరిగణనలోనికి తీసుకోవాలని డిమాండ్‌చేసారు. వాస్తవానికి ఈ ఫోరం ఆధ్వర్యంలో ఈరైతు కుటుంబాలు నిరవధికంగా వ్యతిరేకిస్తూ వచ్చారు. నిర్బంధ సర్వే అనేది రాజ్యాంగం మాకు కల్పించిన ప్రాథమిక హక్కులను ఉల్లంఘించడ మేనన్నారు. అధికారాలను ఉపయోగించి ప్రభుత్వం తమహక్కులను కాలరాస్తోందని ఆరోపించారు.

## కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్‌కు ఢిల్లీకోర్టు నోటీసులు!

**న్యూఢిల్లీ, మే 23:** ఆప్ నాయకుడు సోమ్‌నాథ్ భర్తీ భార్య లిపికా మిత్రా దాఖలుచేసిన పరువునష్టం కేసులో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్‌కు ఢిల్లీకోర్టు నోటీసులు పంపించింది. 2024 సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో సీతారామన్ తనకు తన భర్తకు పరువుకు భంగం కలిగించేలా అప్రతిష్టాకరమైన వ్యాఖ్యలుచేసారని ఆమె ఆరోపించారు. మిత్రా కథనం ప్రకారం ఆర్థికమంత్రి తమ మధ్య ఉన్న పాత వివాదాలను తెరపైకి తెచ్చి సోమ్‌నాథ్‌భర్తీ ప్రతిష్టకు భంగం కలిగించే ప్రయత్నంచేసి ఎన్నికల్లో కారుచౌక లబ్దిపొందేందు యత్నించారని ఆరోపించారు. దేశంలో ప్రతి భార్యభర్తల మధ్య జరిగినట్లే తమ మధ్యకూడా వివాదాలు వచ్చాయని, అయితే స్నేహితులు, శ్రేయోభిలాషుల జోక్యంతో ఈ సమస్యలు 2019 మే ఏడోతేదీనే పరిష్కారం అయ్యాయన్నారు. దీనితో తాము తమ పిల్లలతో సంతోషంగా జీవిస్తున్నామన్నారు. ఆర్థికమంత్రి తనను, తనభర్తను కావాలనే కించపరిచారని, తమ రాజకీయ లబ్దికోసం, బిజెపి అభ్యర్థి గెలుపుకోసం ఇలాంటి చౌకబారు ప్రచారంచేసారని, అందువల్లనే తనభర్త ఓటమి పాలయ్యారని ఆరోపించారు. నేను నాభర్త పిల్లలతో సంతోషంగా జీవిస్తున్నట్లు తెలిపారు. సీతారామన్ వ్యాఖ్యలు తప్పుదారిపట్టించేవిగానే కాకుండా భర్తీ ప్రతిష్టను దెబ్బతీసేవిగా ఉన్నాయని,సంఘంలో కూడా ఆయన పరువుకు భంగం కలిగించారన్నారు. ఆమె పిటిషన్‌తో అదనపు చీఫ్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ పారస్ దలాల్ ఈనెల 19వ తేదీ ఉత్తర్వులు జారీచేస్తూ ఆర్థిక మంత్రికి నోటీసులు జారీచేయాలని, భారతీయ నాగరిక్ సురక్షా సంహిత పరిధిలో ఈనోటీసులు ఇవ్వాలన్నారు. బిఎన్ఎస్ఎస్ 223 సెక్షన్‌కింద ఈకేసులోప్రతివాదికి అవకాశం ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిపారు. అందువల్లనే ప్రతివాదికి నోటీసులు జారీచేయాలని ఆదేశించారు. తర్వాత విచారణను జూన్ 12వ తేదీకి వాయిదావేసారు.

## కోటియా అభివృద్ధికి 16 మంది సభ్యులతో కమిటీ

### ఆంధ్రతో వివాదం వేళ.. ఒడిశా ప్రభుత్వం చర్యలు

### రెండు రాష్ట్రాల మధ్య దశాబ్దాలుగా సరిహద్దు వివాదం

**భువనేశ్వర్, మే 23:** కోరాపుట్ జిల్లాలోని వివాదాస్పద కోటియా ప్రాంతంలో పరిపాలనా నియంత్రణను బలోపేతం చేసి అభివృద్ధిని వేగవంతం చేయాలన్న వ్యూహాత్మక చర్యగా, ఒడిశా ప్రభుత్వం 16 మంది సభ్యులతో కూడిన ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసింది. రెవెన్యూ మరియు విపత్తు నిర్వహణ శాఖ మంత్రి సురేష్ పూజారి అధ్యక్షతన ఈ కమిటీ, సంక్షేమ సేవల సమర్థవంతమైన అమలుకు, ఒడిశా భౌగోళిక సమగ్రతను రక్షించేందుకు మరియు ప్రాంతీయ సాంస్కృతిక గుర్తింపును ప్రోత్సహించేందుకు పనిచేస్తుంది. కోరాపుట్ జిల్లా, పోటాంగి బ్లాక్‌లోని 28 రెవెన్యూ గ్రామాలతో కూడిన కోటియా గ్రామ పంచాయతీపై ఒడిశా మరియు ఆంధ్రప్రదేశ్ మధ్య దశాబ్దాలుగా సరిహద్దు వివాదం కొనసాగుతోంది. 1936 నాటి ఒరిస్సా ఆర్డర్ వంటి చారిత్రక మరియు పరిపాలనా ఆధారాలు కోటియాను ఒడిశాలో భాగంగా గుర్తించినప్పటికీ, ఆంధ్రప్రదేశ్ 21 గ్రామాలపై తన అధికారం కొనసాగిస్తూ వస్తోంది. రెండూ రాష్ట్రాలు ప్రత్యామ్నాయ సంక్షేమ సేవలు అందించడంతో సుమారు 5,500 గిరిజనుల జీవితాల్లో అయోమయం, ద్వంద్వ గుర్తింపు సమస్యలు ఎదురవుతున్నాయి. ఇటీవల ఆంధ్రప్రదేశ్ అధికారులు నేరెదివల్స గ్రామంలోకి ప్రవేశించి ఆధార్ వివరాలు నవీకరించడం, పింఛన్లు మరియు విద్యార్థులకు అనుబంధ సహాయం వంటి సేవలు అందించడంతో వివాదాన్ని మరింత తీవ్రతరం చేసింది. ఇదే సమయంలో, ఒడిశా విద్యుత్ ఉపకేంద్రం వంటి మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను అడ్డుకునేందుకు ఆంధ్ర అధికారులు యత్నించినట్లు సమాచారం. కోటియా ప్రాంత అభివృద్ధికి సమగ్ర ప్రణాళిక సిఫారసు చేయడంస్వతంత్ర కార్యాలయంతో కూడిన సీనియర్ అధికారిని నాయకత్వం వహించే ప్రత్యేక పరిపాలనా ఏజెన్సీ ప్రతిపాదించడం ఆంధ్రప్రదేశ్ అందించే సంక్షేమ పథకాలతో పోల్చి, ఒడిశా పథకాలు మరింత పోటీగా లేదా మెరుగ్గా ఉండేలా చూడటం. "ఒడియా అస్మితా" కార్యక్రమం కింద ఒడియా భాష, సంస్కృతి మరియు సంప్రదాయాలను ప్రోత్సహించడంవివిధ శాఖల పథకాల సమన్వయంతో సమగ్ర అభివృద్ధి సాధించటం ఈ కమిటీ ముఖ్య లక్ష్యంగా చెపుతున్నారు. ఈ కమిటీలో రెవెన్యూ, హోం, ఎస్టీ,ఎస్సీ అభివృద్ధి, గ్రామీణాభివృద్ధి, కార్మిక, ఆహార సరఫరా, ఆరోగ్యం, విద్య, పంచాయతీరాజ్ మరియు ఒడియా భాషా సంస్కృతి శాఖల సీనియర్ అధికారులు సభ్యులుగా ఉన్నారు.

అదనంగా, కోరాపుట్ కలెక్టర్ మరియు ఎస్పీ, దక్షిణ పశ్చిమ పరిధి డిఐజి, సదరన్ రెవెన్యూ డివిజినల్ కమిషనర్ (ఆర్డీసీ) కూడా సభ్యులుగా ఉన్నారు. ఈ కమిటీని సీఎం మోహన్ చరణ్ మజ్జీ ఆధ్వర్యంలో జరిగిన ఉన్నత స్థాయి సమావేశం తర్వాత ఏర్పాటు చేయడం, కోటియా విషయంలో ఒడిశా ప్రభుత్వ ధృఢ సంకల్పాన్ని సూచిస్తుంది. ఇది ఒడిశా పరిపాలనా ఖచ్చితత్వాన్ని మరియు ప్రాంతీయ సమగ్ర అభివృద్ధిని భద్రపరిచే విధంగా విధాన, సంస్థాగత మద్దతును అందించనుంది కేంద్ర ప్రభుత్వం మాత్రమే రాష్ట్రాల సరిహద్దులను మార్చగలదని సుప్రీం కోర్టు స్పష్టతనిచ్చినప్పటికీ, సేవల అందకం మరియు గుర్తింపుతో కూడిన భూవివాదం కోటియా ప్రజల దైనందిన జీవితాలపై ప్రభావం చూపుతూనే ఉంది. ఈ నేపథ్యంలో ఒడిశా ప్రభుత్వం తాజా చర్యగా తీసుకున్న కమిటీ ఏర్పాటు, తన హక్కును సమర్థంగా వినిపించడం మరియు సరిహద్దు ప్రాంతంలో సమగ్ర అభివృద్ధికి దోహదపడే ప్రయత్నంగా భావించబడుతోంది.




## హింసను వీడుతున్న ఈశాన్య ప్రాంతం!

### పెట్టుబడులకు హబ్‌గా మారుస్తాం: ప్రధానిమోడీ

**న్యూఢిల్లీ, మే 23:** ఈశాన్య రాష్ట్రాలు ఎప్పుడూ లేనంతంగా నేడు పురోగమిస్తున్నాయని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. వాటి అభివృద్ధి పథాన్ని వేగవంతం చేయాలని ప్రభుత్వం నిశ్చయించుకుందని చెప్పారు. ఈశాన్య ప్రాంత వైవిధ్యమే దాని అతిపెద్ద బలం అని, ఈ ప్రాంతం అభివృద్ధి మార్గంలో ముందు వరుసలో నిలుస్తోందన్నారు. ఈ మేరకు ప్రధాని మోడీ రైజింగ్ నార్త్ ఈస్ట్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌లో పాల్గొని ప్రసంగించారు. ఈ ఈవెంట్‌కు ఈశాన్య రాష్ట్రాల ముఖ్యమంత్రులు, పలువురు కేంద్ర మంత్రులు, అధికారులు, దౌత్యవేత్తలతో పాటు తదితరులు హాజరయ్యారు. గతంలో ఈశాన్య ప్రాంతంఅంటే బాంబులు, తుపాకులు, రాకెట్లకు మారుపేరుగా ఉండేదని, దానివల్ల యువత చాలా అవకాశాలు కోల్పోయారని నరేంద్ర మోడీ అన్నారు. అయితే గడచిన దశాబ్ద కాలంలో దేశంలోని ఈశాన్యప్రాంత యువత హిసంను వదిలిపెట్టారని తెలిపారు. తమ ప్రభుత్వం ఉగ్రవాదం, నక్సలిజాన్ని ఉపేక్షించడం లేదన్నారు. రానున్న కాలంలో ఈశాన్య ప్రాంతాన్ని అవకాశాల భూమిగా చేయడం, జాతీయ, అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించడం లక్ష్యంగా ఈ శిఖరాగ్ర సమావేశం నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. దీనివల్ల కీలక వాటాదారులు, ఇన్వెస్టర్లు, విధాన రూపకర్తలను ఒకే వేదిక వస్తారని చెప్పారు. పలు రోడ్‌షోలు, రాష్ట్ర స్థాయి రౌండ్ టేబుల్‌సమావేశం వంటి ప్రీసమిట్ కార్యక్రమాల తర్వాత ఈ శిఖరాగ్ర సమావేశాన్ని నిర్వహిస్తున్నారు. ఈ శిఖరాగ్ర సమిట్‌లో మంత్రుల సమావేశాలు, బిజినెస్ టు గవర్నమెంట్ సెషన్స్, బిజినెస్ టు బిజినెస్ మీటింగ్స్ పాలసీ ఎగ్జిబిషన్లు వంటి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వా కార్యక్రమాలు ఉంటాయని అధికారులు తెలిపారు. పర్యాటకం, వ్యవసాయఆహార ప్రాసెసింగ్ అనుబంధరంగాలు, వస్త్రాలు,చేనేత, హస్త కళలు, ఆరోగ్య సంరక్షణ, విద్య, నైపుణ్యాభివృద్ధి, సమాచార సాంకేతికత సమాచార సాంకేతికత ఆధారిత సేవలు, మౌలిక సదుపాయాలు, లాజిస్టిక్స్, ఇంధనం, వినోదం, క్రీడా రంగాల్లో పెట్టుబడులను ప్రోత్సహించడంపై ఈసదస్సు ప్రధానంగా దృష్టి సారించింది.

## అత్యవసరసమయంలోనూ పాక్ మన విమానాలు అనుమతించలేదు

### పౌరవిమానయానశాఖ డైరెక్టర్‌జనరల్ వెల్లడి



**న్యూఢిల్లీ, మే 23:** అత్యవసర సమయంలో ల్యాండింగ్‌చేయాలని కోరినప్పటికీ పాకిస్థాన్ తన గగనతలంలోకి ప్రవేశించేందుకు అనుమతి నిరాకరించిందని పౌరవిమానయాన సంస్థ డైరెక్టర్ జనరల్ శుక్రవారం తెలిపారు. ఢిల్లీనుంచి శ్రీనగర్‌కు బయలుదేరిన ఇండిగో విమానం బుధవారం కుదుపులకు లోనయింది. ఉరుములు మెరుపులతో కూడిన వర్షం కారణంగా ఇండిగో విమానం అప్పటికే పాకిస్తాన్ గగనతలంవైపు ఉండటంతో అత్యవసరంగా ప్రవేశించేందుకు అనుమతికోరింది. అత్యవసరపరిస్థితి అని స్పష్టం చేసినా పాకిస్తాన్ నిరాకరించిందని డిజిసిఎ వెల్లడించింది. పాకిస్తాన్ తన గగనతలాన్ని భారత విమానాలకు నిషేధించిన సంగతి తెలిసిందే. ఆపరేషన్ సింధూర్‌నుంచి కూడా ఈ నిషేధం మరోనెలపాటు పొడిగించింది. దీనిపై డిజిసిఎ అధికారిక ప్రకటనచేస్తూ ఈ విషయమై విచారణచేస్తున్నట్లు వెల్లడించింది. 6ఇ-2142, ఎ321 నియో ఎయిర్‌క్రాఫ్ట్ పఠాన్‌కోట్ సమీపంలోకి వచ్చేసరికి భారీ ఉరుములు మెరుపులతో కూడిన వాతావరణం రావడంతో కుదుపులకు లోనయింది. క్రూసిబ్బంది నివేదికను అనుసరించి ఎయిర్‌ఫోర్స్ ఉత్తర కంట్రోల్‌కు సమాచారం ఇస్తూ ఎడమవైపు అంతర్జాతీయ సరిహద్దుకు వెళ్లేందుకు అనుమతి కోరారు. అయితే అందుకు అనుమతి రాలేదు. ఆ తర్వాత క్రూ సిబ్బంది లాహోర్ కంట్రోల్‌రూమ్‌ను సంప్రదించారు. వాతావరణం నుంచి తప్పించుకునేందుకు కోరారు. లాహోర్‌సిబ్బందికూడా నిరాకరించారు. విమానంలోని క్రూ ముందు వెనక్కివచ్చేయాలని ప్రయతిననంచారు. అయితే అప్పటికే వాతావరణం పూర్తిగా మారిపోయింది. దీనితో అతితక్కువ దూరం ఉన్న రూటులో శ్రీనగర్‌కు వచ్చేందుకు ప్రయత్నించింది.అయినా కూడా ఉరుముల,మెరుపులు వాతావరణం ఎదుర్కొనక తప్పలేదు. దీనితో తప్పనిసరిపరిస్థితుల్లో ఎయిర్ క్రాఫ్ట్ స్పీడు నిమిషానికి 8500 అడుగులు చొప్పున పెంచుకుంటూపోయారు. ఉరుములు మెరుపులు వాతావరణం అధిగమించేంతవరకూ ఇదే స్పీడును కొనసాగించారు. శ్రీనగర్ ఎటిసికి సమాచారం ఇచ్చి వెంటనే రాడార్ సంకేతాలు అందుకునేలా చేసుకోవడంతో విమానం సజావుగా లాండ్ అయింది.

## కేంద్రానికి ఆర్‌బిఐ భారీ డివిడెండ్


### రూ.2.69 లక్షలకోట్లు బదిలీచేస్తున్న కేంద్ర బ్యాంకు

**న్యూఢిల్లీ, మే 23:** భారతీయ రిజర్వుబ్యాంకు 2025 ఆర్థిక సంవత్సరానికి రూ.2.69 లక్షల కోట్ల భారీ డివిడెండ్‌ను ఇస్తోంది. 2024 ఆర్థిక సంవత్సరంలో రూ.2.10లక్షలుఇచ్చిన విషయం తెలిసిందే. దాంతో ఈ ఆర్థిక సంవత్సరానికి ఆర్థిక లోటును 4.4 శాతానికి తగ్గించడంలో మోడీ ప్రభుత్వానికి ఉపయోగపడనున్నది. గత సంవత్సరంలో పోలిస్తే 2025 ఆర్థిక సంవత్సరంలో డివిడెండ్ 37.37శాతం పెరిగింది. కంటింజెన్సీ రిస్క్‌బఫర్ 6.5శాతం నుంచి7.50 శాతానికి పెరిగింది. ఇదిలా ఉండగా.. ఆర్‌బీఐ రూ.3లక్షల కోట్ల వరకు డివిడెండ్‌ను బదిలీ చేసే అవకాశం ఉందని పలు నివేదికలు తెలిపాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి కేంద్ర బడ్జెట్ ఆర్‌బీఐ, ప్రభుత్వ రంగ ఆర్థిక సంస్థల నుంచి రూ.2.56 లక్షల కోట్ల డివిడెండ్ ఆదాయాన్ని అంచనా వేసింది. శుక్రవారం జరిగిన 616వ సెంట్రల్ బోర్డు సమావేశంలో ఆర్‌బీఐ అధికారులు, ప్రపంచదేశీయ ఆర్థిక పరిస్థితిని సమీక్షించారు. ఇందులో అంచనాలకు వచ్చే నష్టాలున్నాయి. మోడీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వానికి రూ.2,68,590.07 కోట్ల మిగులును బదిలీ చేయాలని నిర్ణయించారు. ముఖ్యంగా బోర్డు సీబీఆర్‌ను పెంచుతున్నది. ఇది మొండి రుణాలు, పడిపోతున్న ఆస్తి విలువలు, సిబ్బంది ఖర్చులు తదితర నష్టాలను కవర్ చేసేందుకు సహాయపడనున్నది.

ఈ మొత్తం చెల్లింపుతో 2025-26 ఆర్థిక సంవత్సరం కోసం వార్షిక బడ్జెట్‌లో అంచనా వేసిన రూ. 2.2 లక్షల కోట్లు మించిపోనున్నది. రూపాయి మారక విలువను కాపాడేందుకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇటీవల రికార్డు స్థాయిలో డాలర్ అమ్మకాలు చేపట్టిన విషయం తెలిసిందే. 2024 సెప్టెంబర్ ముగింపు నాటికి భారత్ వద్ద రికార్డు స్థాయిలో 704 బిలియన్ డాలర్ల విదేశీ మారకం నిల్వలు ఉండగా 2024 ఏప్రిల్ నుంచి ఫిబ్రవరి 2025 మధ్య 371.6 బిలియన్ డాలర్లను విక్రయించినట్లుగా అంచనా. ఈ నిధులు కేంద్ర ప్రభుత్వానికి ఆర్థిక లోటును తగ్గిస్తాయని, ప్రభుత్వ వ్యయం, బ్యాంకింగ్ వ్యవస్థలో లిక్విడిటీని సైతం పెంచుతుందని నిపుణులు పేర్కొంటున్నారు.

## హేమ్‌కుండ్‌సాహిబ్ గురుద్వారా యాత్ర ప్రారంభం!

**డెహ్రాడూన్, మే 23:** రాష్ట్రంలోని ఛమోలి జిల్లాలో ఉన్న శ్రీహేమ్‌కుండ్‌సాహిబ్ గురుద్వారా భక్తులకోసం తెరిచారు. సాంప్రదాయ ప్రార్థనల్లో ముఖ్యమంత్రి పుష్కరసింగ్‌ధామి కూడా పాల్గొన్నారు. లెఫ్టినెంట్ గవర్నర్ సర్దార్ గుర్మీత్‌సింగ్ తదితర ప్రముఖులు ఈప్రార్థనల్లో పాల్గొన్నారు. అధికారికంగా గురుద్వారాను ప్రారంభించినప్పటికీ వార్షిక యాత్ర ఇప్పటికే ప్రారంభించారు. మొదటి బ్యాచ్ యాత్రీకులు గురువారంనుంచే బయలుదేరారు. రిషికేశ్‌లోని లక్ష్మణ్‌ఝూలారోడ్డులో ఉన్న హేమ్‌కుంద్ గురుద్వారా సాహిబ్‌నుంచే ఈ యాత్రను ప్రారంభించారు. గవర్నర్ లెఫ్టినెంట్ జనరల్ సర్దార్ గుర్మీత్‌సింగ్, ముఖ్యమంత్రి పుష్కరసింగ్ ధామి తదితరులు జెండా ఊపి ప్రారంభించారు.



పంజ్‌ప్యారే ఆధ్యాత్మిక మార్గనిర్దేశనంలో ఈ యాత్ర జరుగుతుందని చెపుతున్నారు. ఉత్తరాఖండ్ వంటి దైవభూమికి ప్రపంచం నలుమూలలనుంచి యాత్రీకులకు ఆహ్వానం పలుకుతున్నట్లు సీఎం ధామి చెప్పారు. చార్ ధామ్ యాత్రకు వచ్చే భక్తులతరహాలోనే ఈ యాత్రకు భారీ సంఖ్యలో యాత్రీకులు,భక్తులు వస్తారు.

పశ్చిమగోదావరి,ఏలూరు
వార్త

# సరిపల్లి డ్రైన్ పూడిక తీసే పనులకు శ్రీకారం

## - మంత్రి రామానాయుడు - విప్ నాయకర్ చే పనులు ప్రారంభం.....



**ప్రభాతవార్త నరసాపురం :** నర్సాపురం నియోజకవర్గంలో రూ.52 లక్షలతో డ్రైన్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన జరిగింది. నర్సాపురం నియోజకవర్గంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు రాష్ట్ర జనవనరుల శాఖ మంత్రి, పాలకొల్లు శాసనసభ్యులు నిమ్మల రామానాయుడు ప్రభుత్వ విప్, నర్సాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పనులు ప్రారంభించారు. గత ప్రభుత్వం రైతాంగ సమస్యలను పూర్తిగా పెడచెవిని పెట్టిందని రామానాయుడు విమర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు బండారు మాధవ నాయుడు , తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు పాల్గొన్నారు. నరసాపురం మండలం సరిపల్లి గ్రామంలో సరిపల్లి మీడియం డ్రైన్ త్రవ్వ పనులు రూ.25 లక్షలు చినమామిడిపల్లి నేషనల్ హైవే బ్రిడ్జ్ వద్ద షట్లర్ల ఏర్పాటుకు – రూ.9 లక్షల అదే ప్రాంతంలో అండర్ టన్నెల్ క్లీనింగ్ పనులు – రూ.6 లక్షలు మొత్తం వ్యయం: రూ.52 లక్షలు మంజూరయినట్లు నాయకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన, తెలుగుదేశం, భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా శక్తి, స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. సరిపల్లి చిన్న మామిడిపల్లి గ్రామ రైతులు పాల్గొన్నారు. సరిపల్లి మురుగు కాలువ దుస్థితి మంత్రికి వివరించారు. ఈ ప్రాంతంలో సారవ పంట నష్టపోతున్నామని మురుగు కాలువ విష తుల్యం అవుతోందని రొయ్యల ఫ్యాక్టరీల నీరు కలవడం వల్ల వరికి ఆక్వాకు నష్టం జరుగుతోందని కాలువలో మత్స్య సంపద అంతరించిపోతోందని రైతుల ఆవేదన వ్యక్తం చేశారు.



# రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలి

## రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి

**ఏలూరు, మే23 ప్రభాతవార్త :** ఎన్టీఆర్ వైద్య సేవ రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలని ఆశ్రమ్ ఆసుపత్రి వైద్యాధికారులను రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థసారథి ఆదేశించారు. స్థానిక ఆశ్రమ్ ఆసుపత్రిని శుక్రవారం మంత్రి సందర్శించి ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా చికిత్స పొందుతున్న ప్రతీ ఒక్కరి వద్దకు వెళ్లి వారికి అందుతున్న సేవలను గురించి మంత్రి పార్థసారథి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారథి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ పేదవాడికి ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా కార్పొరేట్ స్థాయి వైద్య సేవలందించేందుకు కృషి చేస్తున్నదన్నారు. 25 లక్షల రూపాయల వరకు వివిధ రకాల శస్త్ర చికిత్సలు ఉచితంగా చేయబడతాయన్నారు. ఎన్టీఆర్ వైద్య సేవ పథకంలో ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం వచ్చిన వారికి వారు సంతృప్తి చెందేలా చికిత్స అందించాలన్నారు. గుండెపోటు, రోడ్డు ప్రమాద వంటి అత్యవసర సేవల నిమిత్తం ఆసుపత్రికి వచ్చిన వెంటనే చికిత్స అందించి వారి ప్రాణాలు నిలపాలన్నారు. ఆసుపత్రిలోని అత్యవసర సేవల విభాగం, ఎముకుల చికిత్స విభాగం, ఎన్టీఆర్ వైద్య సేవ విభాగం, సాధారణ వార్డులను సందర్శించి ఆసుపత్రిలో వారికి అందుతున్న వైద్య సేవలను గురించి మంత్రి పార్థసారథి అడిగి తెలుసుకున్నారు మంత్రి వెంట ఆశ్రమ్ ఆసుపత్రి సీఈఓ డా. హనుమంతరావు, వివిధ వైద్య విభాగాల వైద్యులు, సిబంది పాల్గొన్నారు.







# మరో ఉద్దానంలా "ఉండి"...!?

## - ఆక్వా వ్యర్థాలకు నిలయంగా పంట కాలువలు
## - ప్రజా ఆరోగ్యానికి పొంచి ఉన్న ప్రమాదం

**ఉండి, మే 23, ప్రభాతవార్త:** పచ్చని పైరుగాలి, ప్రకృతి సోయగాలకు మారుపేరుగా నిలిచిన ఉండి నియోజకవర్గం మరో ఉద్దానంలా మారనుందా..!!?? అంటే అవుననక తప్పదు మరి. ఆక్వా రంగం అభివృద్ధి చెందుతున్న తరుణంలో అదే స్థాయిలో ప్రజా ఆరోగ్యానికి ప్రమాదం సైతం పొంచి ఉంది. సకల రోగాలకు మూల కారణమైన త్రాగునీరు అన్ని విధాల కాలుష్యం బారిన పడుతుంది. పూర్తి వివరాల్లోకెళితే ఉండి నియోజకవర్గ వ్యాప్తంగా ఆకివీడు, కాళ్ళ, పాలకోడేరు, ఉండి మండలాల్లో పెద్ద మొత్తంలో ఆక్వా సాగు జరుగుతుంది. సిరులు పండే వ్యవసాయ భూములను ఆక్వా చెరువులుగా మార్చివేసి చేపలు రొయ్యలు సాగు చేస్తున్నారు. విదేశీ మారకద్రవ్యం వస్తుందనే ముద్దు పేరుతో కొంతమంది స్వార్థపరుల కోసం అమాయక ప్రజల ఆరోగ్యాన్ని గాలికి వదిలేస్తున్నారు. ప్రజా ఆరోగ్యాన్ని కాపాడాల్సిన పాలకులు ప్రేక్షక పాత్రనుమహిస్తున్నారు. కాలుష్య నివారణ అధికారులు కనీసం కన్నెత్తి కూడా చూడటం లేదు. ఫలితంగా మురుగు డ్రైనేజీలలో పారాల్సిన వ్యర్థపునీరు పంట కాలువల్లో ప్రవహిస్తుంది..ఆక్వా వ్యర్థాలు సైతం మూటలకొద్దీ పంట కాలువల ద్వారానే ప్రవహిస్తున్నాయి. ఇదే పంట కాలువలకు చెందిన నీటిని అన్ని గ్రామాలలోనూ రక్షిత మంచినీటి పథకాల చెరువులకు నింపుతున్నారు. ఈ నీటిని తాగిన ప్రజలు అనేక రకాలుగా అనారోగ్యాలకు గురవుతున్నారు. ఇటీవల కాలంగా ఉండి నియోజకవర్గంలో క్యాన్సర్, డయాలసిస్ వంటి దీర్ఘకాలిక రోగుల సంఖ్య పెరుగుతోందన్నది వైద్యశాఖ గణాంకాలు చెబుతున్నాయి. అలాగే గ్రామీణ ప్రాంతాల్లో ఫస్ట్ ఎయిడెడ్ సెంటర్ లలోనూ, ఆర్ఎంపీ డాక్టర్ల వద్ద రోగులు బారులు తీరుతున్నారు. వీటిని పరిశీలిస్తే ఉండి నియోజకవర్గ ప్రజలు తీవ్ర అనారోగ్యాల బారిన పడుతున్నారని జగమెరిగిన సత్యం. కావున ఇప్పటికైనా పాలకులారా స్పందించండి. అధికారుల్లారా కళ్ళు తెరవండి. ఆక్వా వ్యర్థాలు వ్యర్థపు నీరు పంటకాలువల్లో కాలువల్లో ప్రవహించకుండా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. అలాగే మురుగునీటి సౌకర్యం లేని చెరువులను ధ్వంసం చేసి ప్రజారోగ్యం కాపాడాలని ప్రజలు మొరపెట్టుకుంటున్నారు. కావున ఈ దిశగా అధికారులు సైతం చర్యలు తీసుకోవాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.



# వైసీపీ పాపాలే రైతులకు శాపాలు- మంత్రి రామానాయుడు.

## గోరింటాడ గ్రామంలో రూ. 12 లక్షలతో మైనర్ డ్రైన్ తవ్వక పనులు ప్రారంభం

**పాలకొల్లు ప్రభాత వార్త:** :వైసీపీ ఐదేళ్ల పాలనలో చేసిన పాపాలే నేడు రైతులకు శాపాలుగా మారాయని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. మన రైతు మన రామానాయుడు కార్యక్రమంలో భాగంగా పాలకొల్లు మండలం గోరింటాడ గ్రామంలో రూ 12 లక్షలతో గోరింటాడ మైనర్ డ్రైన్ త్రవ్వక పనులను కూటమి నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రికి రైతులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో స్వాగతం పలికారు. మంత్రి రామానాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం రైతు పక్షపాతిగా పనిచేస్తుందని, రైతులకు అవసరమైన కాలవలపై పనులను పెద్ద ఎత్తున చేపడుతున్నామని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వంలో కాలవలను పట్టించుకోలేదని, రైతుల గురించి ఆలోచన చేయలేదని మంత్రి రామానాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో యడ్ల దుర్గ కిషోర్, ఎండిఓ ఉమామహేశ్వరరావు, %ఖువ% శ్రీనివాస్, నాయకులు కోడి విజయభాస్కర్, మండల ఎం.వి స్వామి మామిడి శెట్టి లలిత కుమారి, మండేల త్రిమూర్తులు, పార్సిల్ రాజబాబు మండేల రాజేశ్వరి, శిలం సత్యనారాయణ , శ్రీ రెడ్డి బాబులు, యినుకొండ వెంకటేష్, నున్న పోయిన ప్రసాద్, పాముల రజని కుమార్ అందికోటి వీరభద్రం, నిక్కింటి ఆదినారాయణ తదితర నాయకులు పాల్గొన్నారు.



# మంచిలి గ్రామంలో రోడ్డు సమస్య పరిష్కార దిశగా అడుగులు

## - కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ లేఖకు వెంటనే స్పందించి రైల్వే శాఖ చర్యలు

**భీమవరం మే 23 ప్రభాతవార్త :** పశ్చిమగోదావరి జిల్లా అత్తిలి మండలం మంచిలి–అరవల్లి గ్రామాల మధ్య రైల్వే లెవల్ క్రాసింగ్ నం.137 నుండి 136 వరకు ఉన్న లింక్ తారు రోడ్ పూర్తిగా దెబ్బతినడంతో రైతులు, స్థానిక ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తామ సమస్యను పరిష్కరించాలని మంచిలి గ్రామస్తులు ఒక తీర్మానం చేసి కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ ను కలిసి ఆయనకు అందజేశారు. వెంటనే స్పందించిన కేంద్ర మంత్రి వర్మ దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్‌కు లేఖ రాశారు. ప్రస్తుతం పూర్తిగా దెబ్బ తిన్న రోడ్డు స్థానంలో 840 మీటర్ల పొడవు మరియు 5.5 మీటర్ల వెడల్పుతో సిమెంట్ రోడ్డుగా పునర్నిర్మాణం చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ ప్రతిస్పందిస్తూ, రోడ్డు అభివృద్ధికి సంబంధించిన ప్రతిపాదనను పరిశీలించి ప్రణాళిక తయారు చేసినట్లు, ఆమోదం అనంతరం పనులు వెంటనే ప్రారంభిస్తామని కేంద్రమంత్రికి లేఖ రాశారు. ఈ సీసీ రోడ్డు నిర్మాణం పూర్తయితే సుమారు 600 ఎకరాల వ్యవసాయ భూములకు రవాణా సౌలభ్యం లభిస్తుందని, వ్యవసాయ ఉత్పత్తుల తరలింపు, రాకపోకలకు పడుతున్న కష్టాలు తీరతాయని రైతులు, స్థానిక ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల సంక్షేమం దృష్టిలో ఉంచుకొని సమస్య పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకున్న కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ కు, రైల్వే శాఖకు స్థానికులు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.



## రేపు తణుకులో జిల్లా మహానాడు విజయవంతం చేయాలి–తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ విజ్ఞప్తి

**తణుకు, మే 23 ( ప్రభాత వార్త ):** : నేడు తణుకులో జరుగనున్న మినీ మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అలాగె ఈనెల 27, 28, 29 తేదీల్లో కడపలో నిర్వహించే మహానాడు విజయవంతం చేయాలని తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ కోరారు. ప్రతి తెలుగుదేశం పార్టీ కార్యకర్త పండగలా భావించే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఇందులో భాగంగానే ఈనెల 24న తణుకులో జిల్లా మహానాడు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. తణుకులోని భాగవల్లి బాపయ్య కమ్మ కళ్యాణ మండపంలో నిర్వహించే ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూల నుంచి తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొనే విధంగా కార్యక్రమాన్ని నిర్వహించడానికి సన్నాహాలు చేస్తున్నట్లు చెప్పారు. పెద్ద సంఖ్యలో పార్టీ అభిమానులు, కార్యకర్తలు, నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కడపలో ఎంతో ఉత్సాహపరితంగా జరుపుకునే కార్యక్రమంలో భాగంగా తణుకులోను నిర్వహించే జిల్లా మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



# యోగాతో మానసిక వత్తిడి దూరం

## డి ఆర్ ఒ మొగిలి వెంకటేశ్వర్లు



భీమవరం **మే 23 ప్రభాతవార్త :** యోగాతో మానసిక ఒత్తిడి తగ్గించుకుని ప్రశాంతమైన జీవనానికి దోహద పడుతుందని జిల్లా రెవిన్యూ అధికారి యం.వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం ఏయస్ఆర్ నగర్ అల్లూరి సీతారామరాజు సాంస్కృతికకళ కేంద్రంలో జిల్లా రెవిన్యూ అధికారి యోగా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా రెవిన్యూ అధికారి మాట్లాడుతూ మే 21వ తేదీ నుంచి జూన్ 21వ తేదీ వరకు జరిగే "యోగాంధ్ర – 2025" కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలన్నారు. వార్డు, గ్రామ స్థాయిలో ప్రజలకు యోగాపై అవగాహన కల్పించవలసిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. పురపాలక సంఘ పరిధి, మండల, గ్రామ స్థాయిలో యోగాంధ్ర ప్రాముఖ్యత తెలిపే కార్యక్రమాలు సంబంధిత అధికారులు చేపట్టాలని జిల్లా రెవిన్యూ అధికారి యం.వెంకటేశ్వర్లు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి ఇ.నారాయణ,జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డా.కె.మురళీకృష్ణ, లీడ్ బ్యాంకు మేనేజరు ఏ.నాగేంద్ర ప్రసాదు, వివిధ శాఖల అధికారులు, అధ్యాపకులు, పట్టణ ప్రముఖులు, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు మెరుగైన వైద్యం కోసం సీఎం ఆర్ ఎఫ్

## మంత్రి కొలుసు పార్థసారథి

**ఆగిరిపల్లి,మే23 ప్రభాతవార్త :** అపత్కాలంలో నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించడంలో సిఎంఆర్ఎఫ్ అండగా నిలుస్తుందని రాష్ట్ర గృహనిర్మాణ,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. నూజివీడు నియోజకవర్గంలో ఆగిరపల్లి మండలం చొప్పరమెట్ల గ్రామనికి చెందిన పి,పద్మ ఒక ప్రవేట్ హాస్పటల్లో చికిత్స పొందుతూ మెరుగైన వైద్యం కోసం రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారధిని కోరగా కేవలం కొన్ని గంటల వ్యవధిలో ముఖ్యమంత్రి సహాయనిది నుండి సుమారు రూ,60 వేల ఎల్, ఓ, సి,ని అందించారు. కూటమి ప్రభుత్వం పేదల వైద్యం కోసం వేల కోట్లు ఖర్చు చేస్తుందన్నారు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఆధునిక వైద్యపరికరాలు,నిపుణులైన వైద్యులు అందుబాటులో ఉన్నారని పేద ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలన్నారు,అంతే కాక గతంలో వైద్యం చేయించుకున్న మెడికల్ బిల్స్ ఉంటే ముఖ్యమంత్రి సహాయ నిధినుండి ఆర్థిక సహాయం అందిస్తానని నేరుగా నన్ను కలిసి ఆర్థిక సహాయం పొందవచ్చు అన్నారు. వైద్యం కోసం ఎమర్జెన్సీ సమయంలో నేరుగా నాతో మాట్లాడి ప్రభుత్వం నుండి మెరుగైన వైద్య సేవలు పొందాలని మంత్రి తెలిపారు.ఏ ఒక్క పేదవాడు డబ్బులు లేక మెరుగైన వైద్యానికి దూరం కకూడదనే దృఢ సంకల్పంతో ప్రభుత్వం వేల కోట్లు వెచ్చించిందని అందరూ సద్వినియోగం చేసుకోవాలని మంత్రి అన్నారు. సహాయం అందుకున్న కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా శ్రీ మద్ది ఆంజనేయస్వామి కళ్యాణం,గ్రామోత్సవం

**జంగారెడ్డిగూడెం, ప్రభాతవార్త:** శ్రీ మద్ది ఆంజనేయ స్వామి వారికి శుక్రవారం ఉ. 5.30 గం నుండి ప్రభాతసేవ, నిత్యార్చన, నిత్యహోమం,బలిహరణలు అనంతరం ఆలయ ముఖ మండపంపై ప్రత్యేక పూలతో అలంకరించిన వేదికపై శ్రీస్వామి, అమ్మవార్లను ఆశీనులను చేసి, అశేష భక్తసమూహం నడుమ అర్చక స్వాములు శాస్త్రోక్తంగా స్వామివారి కల్యాణోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఆలయ సిబ్బంది భక్తులకు ప్రసాదాలు అందజేశారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామి వారి అన్నప్రసాదం స్వీకరించారు. సాయంత్రం 6గం.ల నుండి వివిధ మేళతాళాలతో, ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై అంగరంగ వైభవంగా గుర్వాయిగూడెం, చక్రదేవరపల్లి గ్రామాలలో శ్రీ స్వామి వారి గ్రామోత్సవం నిర్వహించారు. ఈరోజు అయినవిల్లి గ్రామానికి చెందిన సుష్మిత విరాళముగా రూ. 51,160 లు ఆలయ పర్యవేక్షకులు కె.రంగారావుకి సమర్పించారు. దాతను స్వామివారి శేషవస్త్రంతో సత్కరించి,ప్రసాదాలు అందజేశారని ఈ.ఓ. ఆర్.వి చందన తెలిపారు. శనివారం ఉదయం గం 5.30 ల నుండి ప్రభాత సేవ,నిత్య అర్చన నిత్య హోమం, బలిహరణలు అనంతరం ఉదయం 9 లకు ఉపాలయం శ్రీ వేంకటేశ్వరస్వామి వారి వార్షిక కల్యాణమహోత్సవం సాయంత్రం గం.6లకు సాయంకాల హోమలు, మహాశాంతి హోమం,బలిహరణలు నిర్వహించబడునని దేవస్థానం కార్యనిర్వాహణాధికారిణి ఆర్.వి. చందన తెలిపారు.



# ఉపాధ్యాయ బదిలీల హెల్ప్ డెస్క్ ప్రారంభం

పోడూరు, మే–23, ప్రభాతవార్త:: పోడూరు మండల యూటీఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో హెల్ప్ డెస్క్ ను జిన్నూరు బ్రిడ్జి సెంటర్ వద్ద జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ కె.వి రామభద్రం శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ ఎంవి. రాజశేఖర్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు తమ అప్లికేషన్స్ సబ్మిట్ మరియు ఆన్లైన్ ఆప్షన్స్ సంఘ ఆధ్వర్యంలో చేయుట మరియు బదిలీలకు సంబంధించిన సమస్యలు పరిష్కారంలో సహాయ సహకారములు ఇక్కడ నిర్వహించబడునని తెలిపారు. కావున ఉపాధ్యాయులు ఈ సౌకర్యం సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు డి .క్షేమమూర్తి, మండల ప్రధాన కార్యదర్శి కే నాగరాజు, ఉపాధ్యాయులు సిహెచ్ త్రినాధ్, డి.వి ప్రసాద్, సిహెచ్ కరుణకుమారి, కే చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.



## అఖండ జ్యోతిని దర్శించుకున్న నరసాపురం డి.ఎస్.పి డాక్టర్ జి శ్రీ వేద

మొగల్తూరు మే 23 (ప్రభాతవార్త) ముత్యాలపల్లి పంచాయతీ పరిధి లో వెలసి ఉన్న శ్రీ బండి ముత్యాలమ్మ అమ్మవారి జాతర మహోత్సవములను పురస్కరించుకుని శుక్రవారం నరసాపురం డి.ఎస్.పి డాక్టర్ జి శ్రీ వేద అఖండ జ్యోతి రూపంలో దర్శనమిస్తున్న శ్రీ బండి ముత్యాలమ్మ అమ్మవారి దర్శించుకున్నారు, ఈ సందర్భంగా ఆలయ ఈవో మోకా అరుణ్ కుమార్, ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు ,



# యోగా శిక్షణా తరగతులు నిర్వహణ

మొగల్తూరు మే 23(ప్రభాతవార్త) ప్రధానమంత్రి నరేంద్ర మోడీ యోగా శిక్షణా తరగతులు నిర్వహించాలని ఆదేశించడంతో, శుక్రవారం ఉదయం పెనుమత్స రంగరాజు హై స్కూల్ మొగల్తూరు గ్రామం నందు, కాళీపట్నం హై స్కూల్లో పనిచేసే ప్రధానోపాధ్యాయులు జి రాజేశ్వర్ యోగా శిక్షణా తరగతులు నిర్వహించారు, ఈ శిక్షణలో, మండల తాసిల్దార్ కే రాజ్ కిషోర్, ఎంపీడీవో, సిహెచ్ త్రిశూలపాణ, ఈ ఓ ఆర్ డి, మేడిద నవీన్ కిరణ్, మండల విద్యాశాఖ అధికారి, 2, ఉన్నమట్ల సామ్యూల్ జాన్, మొగల్తూరు హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు వర్ధమాన రవిశంకర్ సర్కార్, మండలంలోని విఆర్వోలు, కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



# మంత్రి లోకేష్ ను కలిసిన షేక్ ముస్తఫా



జంగారెడ్డిగూడెం,ప్రభాతవార్త : ఉండవల్లిలో తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి ఆంధ్రప్రదేశ్ ఐటి మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ను గురువారం జిల్లా వక్ఫ్ బోర్డ్ మాజీ చైర్మన్ షేక్ ముస్తఫా మర్యాద పూర్వకంగా కలిశారు. మైనార్టీ సమస్యలపై అధికారం వచ్చిన తర్వాత కార్యకర్తల పరిస్థితి,అదే విధంగా ప్రభుత్వం చేపట్టిన పథకాల గురించి మంత్రి లోకేష్ తో షేక్ ముస్తఫా చర్చించారు.

# మామిడి రైతుల ఆశలు అడియాసలు

ప్రభాతవార్త చాట్రాయి : మామిడి రైతుల ఆశలు ఈ ఏడాది కూడా అడియాసులయ్యాయి. తోతాపురి కేజీ 5 రూపాయలు కాగా బంగినపల్లి మాత్రం పది రూపాయలు లోపే అమ్మటంతో అన్నదాత ఆర్థికంగా కృంగిపోయాడు. దీనికి తోడు అకాల వర్షాలు మామిడి రైతును మరింత కృంగదీశాయి. అకాల వర్షం వల్ల కాయలు రాలిపోవడంతో పాటు తెగుళ్లు కూడా పెరిగాయని రైతుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఏడాది పాటు లక్షలాది రూపాయలు ఖర్చుపెట్టిన అన్నదాతకు పైసా కూడా చేతికి రాని పరిస్థితి ఏర్పడింది. జ్యూస్ ఫ్యాక్టరీల యజమానులు మామిడికాయలు కొనేందుకు గతంలో ఎగబడే వారు. కానీ ఈ ఏడాది జూస్ ఫ్యాక్టరీలు వాళ్ళు మామిడికాయలు కొనేందుకు రాకపోవడంతో ధర రోజు రోజుకి తగ్గిపోయింది. గత ఏడాది మే నెలలో తోతాపూరి టన్ను 15 వేల రూపాయలకు పైగా ఉండగా ఈ ఏడాది 5000 కు పడిపోవడంతో మామిడి రైతులకు కోలుకోలుని దెబ్బ తగిలింది. అదేవిధంగా బంగినపల్లి రైతులుకు కూడా కాలం కలిసి రాకపోవడంతో నష్టపోక తప్పలేదు. దీనికి తోడు మంగు తీవ్రత ఎక్కువగా ఉండటంతో ధర పూర్తిగా పడిపోయింది అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మంగు నుంచి రక్షించేందుకు రైతులు నానా రకాల క్రిమిసంహారక మందులు ఉపయోగించుకున్నప్పటికీ ప్రయోజనం లేకుండా పోయిందని పలువురు వాపోతున్నారు. లక్షలాది రూపాయలు పెట్టుబడి పెట్టి పంటను పండిస్తే చివరకు చేతికి చిల్లు గవ్వరాని పరిస్థితి ఏర్పడుతుందని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఏడాదైనా మామిడికాయ మంచి రోజులు వస్తాయనే ఆశతో మామిడి రైతులు ఉన్నప్పటికే ప్రయోజనం లేకుండా పోయింది. నూజివీడు ప్రాంతంలో పండిన మామిడి పంటకు మంచి డిమాండ్ ఉండగా ఏడాదికి ఏడాది మామిడి సాగు విస్తీర్ణం గణనీయంగా పడిపోతుంది. గతంలో మామిడి



సాగు ఈ ప్రాంతంలో 30 వేల ఎకరాలు వరకు ఉండగా ప్రస్తుతం 10 నుండి 12వేల ఎకరాలకు తగ్గిపోయింది. వచ్చే ఏడాది మరో 5 వేల ఎకరాలలో మామిడి చెట్లు నరికేందుకు ఈ ప్రాంత రైతులు నిర్ణయించుకున్నట్టు తెలుస్తోంది.కాపు సరిగ్గా లేకపోవడంతో పాటు తెగుళ్లు కూడా విపరీతంగా వస్తుండటంతో మామిడి సాగు రైతులకు కష్టాసాధ్యమవుతుంది. మామిడి రైతులు ప్రతి ఏటా మంగు వల్ల దెబ్బ తినటం లేక ధర స్థిరంగా లేకపోవడం వల్ల కూడా రైతులు నష్టపోవాల్సి వస్తోంది. మామిడి పంటపై ప్రభుత్వాలు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో దళారులే రాజ్యమేలుతూ వారికి నచ్చిన ధరకే కొనుగోలు చేస్తూ ఉంటారు. దీనివల్ల మామిడి రైతులు వచ్చిన కాడికి అమ్ముకుని నష్టపోవాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. లక్షలాది రూపాయలు టర్న్ అవర్ అయ్యే మామిడి పంటపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూడాల్సిన అవసరం ఉందని దీనిపై గతం నుండి పాలకులను రైతులు వేడుకున్నా పట్టించుకునే నాధుడే కరువయ్యారు. పురుగు మందులు కూడా రేటు రెట్టింపు అవుతుండటంతో రైతులు అధిక మొత్తంలో పిచికారికి ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఉంది. గతంలో మామిడి రైతులు వాడే మందులపై సబ్సిడీ ఇస్తూ ప్రభుత్వమే సరఫరా చేసేది. కానీ గత 15 ఏళ్లుగా సబ్సిడీకి స్వస్తి పలకడంతో మామిడి రైతులు బోరున విలపిస్తున్నారు.దీంతో మామిడిరైతులకు కోలుకోలేని దెబ్బ తగిలింది. మామిడికి ప్రస్తుతం ఉన్న ధరకు కోత కూలీకి కూడా సరిపోవటం లేదని మామిడి రైతులు విలపిస్తున్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థినికి నిమ్మకూరులో సీటు



చాట్రాయి, మే 23, ప్రభాతవార్త : మండల పరిషత్ ప్రైమరీ పాఠశాల, చాట్రాయి మెయిన్ స్కూలుకు చెందిన లక్కన బోయిన శ్రీవిద్య వాసినికి ఏపీ రెసిడెన్షియల్ స్కూల్ నిమ్మకూరులో ఐదో తరగతిలో ప్రవేశానికి సీటు సాధించింది. చిన్నప్పటి నుంచి చదువులో చురుగ్గా ఉన్న వాసిని ఇటీవల జరిగిన ఏపీ రెసిడెన్షియల్ నిమ్మకూరు పోటీ పరీక్షలలో విజయం సాధించినందుకు తల్లిదండ్రులు లక్కన బోయిననాగేశ్వరరావు శ్రీలత,పాఠశాలకు చెందిన ప్రధానోపాధ్యాయులు జి రాము ఉపాధ్యాయురాలులు ఇందిరాగాంధీ , డీజీ కృపావతి టీచర్లు అభినందనలు తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలలో కూడా చదివి మంచి సీటు సాధించడం అభినందనీయమని పలువురు కొనియాడారు.

# జనార్ధనవరం పాఠశాలలో నలుగురు విద్యార్థినిలకు సీటు

చాట్రాయి, మే 23, ప్రభాతవార్త : చాట్రాయి మండలం జనార్ధనవరం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు నలుగురు విద్యార్థులు ఏపీ రెసిడెన్షియల్ లో సీటు కోసం ప్రవేశ పరీక్ష రాయిగా నలుగురు సీటు సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ నరసింహారావు చెప్పారు. పాఠశాలలోని బండారు తేజస్విని, దాస్యం రిత్విక, చీపు జాహ్నవి, పలగాని వినీత శ్రీ విద్యార్థినిలు పోటీ పరీక్షకు తర్ఫీదు చేయించామని అందరూ సీటు సాధించడం అభినందనీయమని ఆయన అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివిన ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆలోచనతో విద్యార్థులకు నాణ్యమైన చదువును అందిస్తున్నామని తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ప్రభుత్వ పాఠశాలలో చదివితే ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని ఫీజు లేకపోవడంతో పాటు బట్టలు పుస్తకాలు, మధ్యాహ్న భోజనం, బూట్లు ఉచితంగా అందజేస్తున్నారని ఆయన చెప్పారు. దూరప్రాంతాలకు వెళ్లే పని లేకుండా సొంత గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో ప్రతి ఒక్కరు చదివించాలని ఆయన కోరారు. ఏపీ రెసిడెన్షియల్ లో సీటు సాధించడం చాలా కష్టమని విద్యార్థినిలు కష్టపడి చదివారని దీనికి ఉపాధ్యాయులు అండదండగా నిలిచారని వారందరినీ అభినందిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ




అధికారులు కె.సర్వేశ్వరరావు, వి ఎస్ వి బ్రహ్మచారి, విద్యా కమిటీ చైర్మన్ ఎం వరప్రసాద్, పాఠశాల ఉపాధ్యాయురాలు కె.విజయదుర్గం విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. రాబోయే విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలలో అధిక సంఖ్యలో విద్యార్థులు చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు.

# శ్రీ నూకాలమ్మకి రజిత వస్త్రానికి వెండి సమర్పించిన భక్తులు



జంగారెడ్డిగూడెం, ప్రభాతవార్త : పట్టణంలోని శ్రీ నూకాలమ్మ అమ్మ వారు శుక్రవారం సందర్భంగా సుందరముగా విశేష అలంకరణలో దర్శనమిచ్చారు. ఆలయ కళ్యాణకళా వేదిక వద్ద ఉత్సవమూర్తికి పంచామృతాలు, పుణ్య నదీజలాలు,వివిధ రకాల పండ్ల రసాలతో అభిషేకం చేశారు. మూల విరాట్ కు ఏకాదశ హారతి పూజలు, వేదదర్బారు సేవ, చతుర్వేద స్వస్తి , నీరాజన మహామంత్ర పుష్పం, సాయం సంధ్యా హారతి పూజలు అర్చక స్వాములు నిర్వహించారు. ఆలయ శాశ్వత చైర్మన్ డాక్టర్ రాజాన సత్యనారాయణ మాట్లాడుతూ అమ్మ వారి వెండి చీర తయారీకి పమిడిమూర్తుల ఈశ్వరీ దుర్గ కొడుకు పవన్ కళ్యాణ్ కుటుంబ సభ్యులు 5తులాల వెండిని వెండి చీర నిమిత్తం అందజేసారు. శ్రీ నూకాంబిక ప్రసాద వితరణ భక్త బృందం చక్కెర పొంగలి, తిరుపతి దిలీప్ సూర్య రవ్వ పులిహోర ప్రసాదాలను వితరణ చేశారు.కె.బాల సుబ్రహ్మణ్యం కుటుంబ సభ్యులు చల్లటి మజ్జిగను వితరణ చేశారు. అమ్మ వారి ఆలయానికి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి పూజా కార్యక్రమాలలో పాల్గొని, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కొమ్మినేని వెంకట రమణ, మున్సిపల్ చైర్ పర్సన్ బత్తిన నాగ లక్ష్మి, రెడ్డి సంజీవరావు పట్టణ ప్రముఖులు, మహిళలు , రైతులు,తదితరులు పాల్గొన్నారు. ఆలయ అధ్యక్షులు రొంగల నాగేశ్వరరావు కమిటీ సభ్యులు,మహిళా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ బదిలీల హెల్ప్ డెస్క్ ప్రారంభం

పోదూరు, మే-23, ప్రభాతవార్త: పోదూరు మండల యూటీఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో హెల్ప్ డెస్క్ ను జిన్నూరు బ్రిడ్జి సెంటర్ వద్ద జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ కె.వి రామభద్రం శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ ఎంవి. రాజశేఖర్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు తమ అప్లికేషన్స్ సబ్మిట్ మరియు ఆన్లైన్ ఆప్షన్స్ సంఘ ఆధ్వర్యంలో చేయుట మరియు బదిలీలకు సంబంధించిన సమస్యలు పరిష్కారంలో సహాయ సహకారములు ఇక్కడ నిర్వహించబడునని తెలిపారు. కావున ఉపాధ్యాయులు ఈ సౌకర్యం సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు డి



.క్షేమమూర్తి, మండల ప్రధాన కార్యదర్శి కే నాగరాజు, ఉపాధ్యాయులు సి.హెచ్ త్రినాధ్, డి. వి ప్రసాద్, సిహెచ్ కరుణకుమారి, కే చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా యోగా అధ్యక్షులుగా యండూరు నరసింహమూర్తి.

ఆగిరిపల్లి మే 23 ప్రభాతవార్త : ఏలూరు జిల్లా యోగా అసోసియేషన్ సంస్థ అధ్యక్షులుగా య%శీ%దూరు నరసింహమూర్తి ( ఆగిరిపల్లి), ప్రధాన కార్యదర్శిగా బొద్దూరు సాంబశివరావు,( ఆగిరిపల్లి), వైస్ ప్రెసిడెంట్ గా నున్న కాళీ ప్రసాద్ ( కలిదిండి), కోశాధికారిగా అద్దంకి పోతులూరి వీర బ్రహ్మచారి( ఆగిరిపల్లి), జాయింట్ సెక్రెటరీ గూడవల్లి నాగ మురళి (నూజివీడు), కార్యవర్గ సభ్యులు జూలూరు వేణుగోపాల్,, తిరువీధుల విజయభాస్కర్, పేరూరి వెంకట రాజేష్, జ్యోతి కుమారి వీరిని ఆంధ్రప్రదేశ్ యోగ అసోసియేషన్ సెక్రటరీ అల్లాడి రవికుమార్ నియమించడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు నరసింహమూర్తి సాంబశివరావు మాట్లాడుతూ మానవ జీవితంలో యోగ చాలా అవసరమని, జిల్లాలో యోగా అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.



# రూ.270 కోట్లతో విద్యుత్ శాఖలో ఆధునీకరణ పనులు

## ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్

జంగారెడ్డిగూడెం,ప్రభాతవార్త: చింతలపూడి నియోజకవర్గంలో రూ. 270 కోట్లతో విద్యుత్ శాఖలో ఆధునీకరణ పనుల ఆర్డిఎస్ఎస్ పథకం క్రింద గ్రామీణ,పట్టణ ప్రాంతాల్లో 24 గంటలు విద్యుత్ సరఫరా,9 గంటల పాటు వ్యవసాయానికి విద్యుత్తు అందించే లక్ష్యంతో యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపడుతున్నామని చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ పేర్కొన్నారు.ఎమ్మెల్యే రోషన్ కుమార్ ఆధ్వర్యంలో మీ సమస్య-మా పరిష్కారం అనే శీర్షిక న జిల్లా విద్యుత్ శాఖ అధికారులతో మరియు వినియోగదారులతో గురువారం చింతలపూడి లో ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని జంగారెడ్డిగూడెం, కామవరపుకోట, లింగపాలెం,చింతలపూడి మండలాలకు చెందిన రైతు సోదరులు,గృహ వినియోగదారులు పాల్గొన్నారు. శాఖాపరంగా వారు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.దానిపై ఎమ్మెల్యే రోషన్ కుమార్ పరిష్కారం చేసి సమస్యను పరిష్కరించవలసిందిగా విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు.అధికారులు ప్రజలతో సత్సంబంధాలు,సరైన భావ వ్యక్తీకరణ కలిగి నమ్రత తో



మెలగాలని సూచించారు.పట్టణంలో, గ్రామీణ ప్రాంతాల్లో వినియోగదారుల సమస్యలను నమోదు చేయటానికి రిజిస్టర్లు ఏర్పాటు చేయాలని సూచించారు.గడచిన రెండు దశాబ్దాల కాలంలో ఈ విధంగా అధికారులతో ప్రజలతో మమేకమై ప్రజల ముందు వారి సమస్యలను సత్వర పరిష్కారానికి కృషిచేసిన ఎమ్మెల్యే రోషన్ కుమార్ చరిత్రలో నిలిచారని పలువురు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు,కార్యకర్తలు,విద్యుత్ శాఖ అధికారులు,రైతులు పాల్గొన్నారు.

# గర్భిణీలు ఆహార విషయంలో తగు జాగ్రత్తలు పాటించాలి

## - 54 మంది గర్భిణీలకు పౌష్టికాహారం

భీమవరం మే 23 ప్రభాతవార్త :గర్భిణీలు ఆహార విషయంలో తగు జాగ్రత్తలు పాటించాలని, పోషక విలువలు గల ఆహార పదార్థాలను తీసుకోవాలని భీమవరం ప్రభుత్వాసుపత్రి గైనకాలజిస్ట్ డా సుబ్బలక్ష్మి అన్నారు. శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ భీమవరం శాఖ సౌజన్యంతో భీమవరం ఏరియా ఆసుపత్రిలోని గర్భిణీలకు పౌష్టికాహారం అందించే కార్యక్రమాన్ని నిర్వహించారు. డా సుబ్బలక్ష్మి మాట్లాడుతూ ప్రతి శుక్రవారం దాతల సహకారంతో గర్భిణీలకు పౌష్టికాహారం అందించడం అభినందనీయమన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ భీమవరం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సౌజన్యంతో కోడి గుడ్లు,



ఆకుకూరలు, అరటిపళ్ళు, మామిడి పండ్లు, బెల్లం అచ్చులను 54 మంది గర్భిణులకు అందించామన్నారు. కార్యక్రమంలో వైద్యులు ఎం గోవింద్ బాబు, రాజశేఖర్, పి రామభద్రి రాజు, మల్లేశ్వరరావు, గోపిశెట్టి మురళీ, భట్టిప్రోలు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# 31వ తేదీలోగా నాటు సారా రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలి



జంగారెడ్డిగూడెం ప్రభాతవార్త: అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఏలూరు వారు జంగారెడ్డిగూడెం ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ ఆకస్మికంగా తనిఖీ చేసి నవోదయం 2.0 లో భాగంగా జంగారెడ్డిగూడెం స్టేషన్ పరిధి లోని జంగారెడ్డిగూడెం, జీలుగుమిల్లి, కుకునూరు, వేలేరుపాడు మండలాలలో ఏ,బి,సి కేటగిరిలో ఉన్న గ్రామాలన్ని నాటు సారా రహిత గ్రామాలుగా ఈ నెల 31వ తేదీ లోపల తీర్చిదిద్దాలని, జంగారెడ్డిగూడెం స్టేషన్ లిమిట్స్ లో ఉన్న మద్యం వ్యాపారులతో మీటింగ్ ఏర్పాటు చేసి మద్యం షాపులన్నీ సమయపాలన పాటించాలన్నారు. ఎటువంటి ఉల్లంఘనలు చేయకూడదని అసిస్టెంట్ కమిషనర్ కె ప్రభు కుమార్,సీఐ కి,ఎస్ఐలకి, సిబ్బంది కి పలు సూచనలు చేశారని శ్రీను బాబు తెలియజేశారు.

# యుద్ధాలతో రెచ్చగొడితే సహించేది లేదు

భీమవరం మే 23 ప్రభాతవార్త : భారతదేశం శాంతి దేశమని, యుద్ధాలతో ఇతర దేశాలు రెచ్చగొడితే సహించేది లేదని పలువురు వక్తలు అన్నారు. శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో శుక్రవారం భీమవరం తిరుమల విద్యాసంస్థల విద్యార్థులతో ఉగ్రవాదం నశించాలి .. భారత్ మాతాకి జై .. జయహో భారత్ అంటూ ప్లకార్డ్ తో ర్యాలీ నిర్వహించారు. డైరెక్టర్ వర్మ, సాయి రాజు, నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి, కంతేటి వెంకటరాజు మాట్లాడుతూ ప్రజా రక్షణ దేశ భద్రత పరిపాలకల ముఖ్య ధ్యేయమని, పాక్ దాడిని సమర్థవంతంగా ఎదుర్కొని యావత్ ప్రపంచంలోనే సంచలనం సృష్టించిన భారత ప్రధాని



మోడీ చాకచక్యం వర్ణించ లేనిదన్నారు. అనంతరం దేశభక్తి ప్రతిజ్ఞ నిర్వహించి ర్యాలీ చేపట్టారు.

# మంచినీటి ట్యాంకు కు శంకుస్థాపన

కొయ్యలగూడెం ప్రభాతవార్త మే 23: ప్రజలకు మంచినీటి ఎద్దడి తలెత్తకుండా ఉండడం కోసం మంచినీటి ట్యాంకులను నిర్మించి ప్రజలకు మంచినీటిని సరఫరా చేయడం జరుగుతుందని పోలవరం నియోజవర్గ శాసనసభ్యులు చిర్రి బాలరాజు తెలిపారు. మండలంలో పరింపూడి గ్రామపంచాయతీ లో జల జీవన్ మిషన్ ద్వారా 55 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించబోతున్న మంచినీటి ట్యాంకుకు శాసనసభ్యులు చిర్రి బాలరాజు గురువారం భూమి పూజ నిర్వహించారు. నియోజకవర్గంలో ఉన్న అన్ని గ్రామాలను కూటమి ప్రభుత్వం ద్వారా అభివృద్ధి చేయడం జరుగుతుందని , వేసవికాలంలో ప్రజలకు మంచినీటి ఎద్దడి లేకుండా ఉండడం కోసం నూతనంగా మంచినీటి ట్యాంకులు నిర్మించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షులు తోట రవి, టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్



కమిటీ సభ్యురాలు గంగిరెడ్ల మేఘాల దేవి, పట్టణ అధ్యక్షుడు మాదేపల్లి శ్రీనివాస్, చోడి పింటి సుబ్రహ్మణ్యం, ముప్పిడి చినబాబు, గంటా రమేష్, ఎంపీడీవో కిరణ్ కుమార్, తాసిల్దార్ చెల్లన్న దొర, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ మురళి, యువ పి ఆర్ డి సతీష్, సచివాలయాల సిబ్బంది కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# ప్రపంచ ప్రీ-ఎక్లామ్ సియా దినోత్సవం

పోదూరు, మే-23, ప్రభాతవార్త: పోదూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రము నందు ప్రపంచ ప్రీ-ఎక్లామ్ సియా దినోత్సవం ర్యాలీ గురువారం జరిగింది. ఈ సందర్భంగా వైద్యాధికారి డా.మణిత్యాగి మాట్లాడుతూ ప్రతి గర్భిణీ ఆరోగ్య పరీక్షలు చేయించుకొనాలని తెలిపారు. ఆహారములో ఉప్పు లేకుండా చూసుకోవాలన్నారు. ఎక్లాంప్సియా అనేది గర్భధారణ సమయంలో, సాధారణంగా 20వ వారాల తర్వాత, లేదా ప్రసవం తరువాత కొన్ని వారాల వరకు వచ్చే ఒక ప్రమాదకరమైన పరిస్థితి అన్నారు. దీనిలో రక్తపోటు పెరగడం, మూత్రంలో ప్రోటీన్ ఉండటం వంటివి లక్షణాలుగా ఉంటాయి. ఇది తల్లి మరియు బిడ్డ ఇద్దరికీ ప్రమాదకరం కావచ్చు అని తెలిపారు. ఇది తల్లి మరియు బిడ్డ ఇద్దరికీ తీవ్రమైన సమస్యలకు దారి తీయవచ్చు, కాబట్టి దీనిని వెంటనే గుర్తించి, చికిత్స చేయడం చాలా అవసరం అని తెలిపారు. అధిక వయస్సులో గర్భం దాల్చడం అధిక బరువు లేదా ఊబవేత, అధిక రక్తపోటు లేదా మూత్రపిండాల వ్యాధి ఉండటం రావచ్చున ని తెలిపారు.

# శ్రీ బండి ముత్యాలమ్మ జాతర మహోత్సవములు ఘనంగా నిర్వహించాలి



మొగల్తూరు మే 23(ప్రభాతవార్త) 216 నేషనల్ హైవే ను అనుకొని ఉన్న ముత్యాలపల్లి గ్రామపంచాయతీ పరిధిలో వెలసి ఉన్న శ్రీ బండి ముత్యాలమ్మ అమ్మవారి జాతర మహోత్సవములు పురస్కరించుకుని , శుక్రవారం ఉదయం శ్రీ బండి ముత్యాలమ్మ ఆలయం నందు, జాతర మహోత్సవములు అంగరంగ వైభవంగా నిర్వహించాలని, నర్సాపురం ఆర్డీవో, దాసిరాజు, అధ్యక్షతన సర్వసభ సమావేశం నిర్వహించారు, ఈ సమావేశానికి ప్రభుత్వ విప్ మరియు శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దూర ప్రాంతాల నుండి తరలివచ్చే భక్తులను గౌరవించేలా ఉండాలని, అమ్మవారి జాతరకు మూడు సామాజిక వర్గాలు ఐక్యతతో జాతర నిర్వహించేలా ఉండాలని, ఈ జాతరలో ఎటువంటి గొడవలు ఘర్షణలు జరగనివ్వకుండా పోలీస్ డిపార్ట్మెంట్ వారు తగిన చర్యలు తీసుకోవాలని, గత జాతర కంటే ఎక్కువ బందోబస్తు నిర్వహించాలని, బండి ముత్యాలమ్మ జాతరకు లక్షలాదిమంది భక్తులు తరలి వస్తారని వారికి గౌరవ మర్యాదలతో అమ్మవారిని దర్శించుకునే అవకాశం కల్పించినట్లయితే అమ్మ వారి కీర్తి ప్రతిష్టలు, మరింత పొందేలా, గ్రామ ప్రజలందరూ సహాయ సహకారాలు అందించాలని ఆయన తెలియజేశారు, ఈ కార్యక్రమంలో నరసాపురం ఆర్డీవో, దాసిరాజు, నరసాపురం డి.ఎస్.పి డాక్టర్ జి శ్రీ వేద, సిఐ గుల్లల దుర్గాప్రసాద్, నరసాపురం డివిజన్ విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్, కొల్లా బత్తుల రవికుమార్, మొగల్తూరు ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ ఓ దినేష్, మండల తాసిల్దార్ కె రాజ్ కిషోర్, ఆలయ చైర్మన్ కడలి మాణిక్యాలరావు, ఆలయ ఈవో మోకా అరుణ్ కుమార్,మరియు డైరెక్టర్లు, మాజీ చైర్మన్లు, మాజీ డైరెక్టర్లు, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు, గ్రామ పెద్దలు స్థానికులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# జెట్టిపాలెం గ్రామంలో శ్రీ అభయాంజనేయ స్వామి వారికి జయంతి వేడుకలు నిర్వహణ

మొగల్తూరు (ప్రభాతవార్త): మొగల్తూరు మండలం రామన్నపాలెం గ్రామపంచాయతీ పరిధి జెట్టిపాలెం లో శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయం నందు గురువారం ఉదయం హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన బొక్క ఆంజనేయులు, చాందిని, దీక్షిత్ ప్రభ నవనీత్ పవన్, మరియు వీరవల్లి సాయికిరణ్, వైష్ణవి కుటుంబ సభ్యులు స్వామివారికి ప్రత్యేక పూజలు పంచామృత అభిషేకాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం గ్రామానికి చెందిన భక్తులకు ప్రసాదాలను పంపిణీ చేశారు. ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు భక్తులకు అసౌకర్యం కలగకుండా తగిన పర్యవేక్షణ నిర్వహించారు.

# వరదల సమయం ఇక్కడ , పోలవరం పునరావాసం ఎక్కడ ?

## - అగమ్య గోచరంగా పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల పరిస్థితి

## - పరిహారం చెల్లించి మౌలిక సదుపాయలతో కూడిన పునరావాసం కల్పించాలి అంటున్న నిర్వాసిత ప్రజలు

**వేలేరుపాడు, మే 23,ప్రభాత వార్త :** పోలవరం పునరావాసం ఒక అడుగు ముందుకు మూడు అడుగుల వెనక్కు అన్న సంద్ధంగా తయారైంది. ఆంధ్రప్రదేశ్ కు జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టు పనులు నెమ్మదిగా జరుగుతున్నాయి పోలవరం నిర్వాసిత పనులు ఎక్కడికి అక్కడే నిలిచిపోయాయి. ముందుగా తరలి వెళ్ళిన నిర్వాసితులు అక్కడ సమస్యలతో సతమతమవుతూ ఉంటే ఇక్కడ ఉన్న నిర్వాసితులు సమస్యలు పరిష్కారం కాక తలలు పట్టుకుంటున్నారు. 2022 సంవత్సరం జులై నెల లోనే గోదావరి విరుచుకుపడింది నిర్వాసితులు పరుగులు తీశారు గృహాలు పూర్తిగా నీటి మునిగి ధ్వంసమై కనీసం నిలువ నీడ లేకుండా పోయింది, గృహాల పై నుండి వరద ప్రవాహం ప్రవహించింది ఆ భయం ఇప్పటికీ అలాగే వారి మదిలో మెదులుతూ ఉంది. వర్షాలు మొదలయ్యేసరికి పోలవరం ముంపు ప్రజలలో మళ్లీ వరద భయం మొదలైంది . కూటమి ప్రభుత్వం వచ్చి ఏడాది గడుస్తున్నప్పటికీ పునరావాసంలో ఎటువంటి పురోగతి కనిపించడం లేదు. ముందస్తు చర్యలు గాని పునరావాసంలో ముందడుగు గాని పడకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. పునరావాస పనులు ఎక్కడకక్కడ నిలిచిపోయి తరలింపు మరింత ఆలస్యం అయ్యేలాగా కనపడుతుంది, ఎప్పటికీ పునరావసం కల్పిస్తారో అంతుపట్టడం లేదు . నిధులు మెండుగా ఉన్నా ఎటువంటి పురోగతి కనిపించడం లేదు. దశలవారీగా పునరావాసం కల్పించినా కొంత ఉపసమనం ఉంటుంది కానీ ఇంతవరకు ఒక్క అడుగు పడకపోవడం నిర్వాసితుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యవైఖరి అర్థం పడుతుంది . ఇక అధికారుల పని తీరు చెప్పనక్కర్లేదు కొంత మందికి పట్టాలి ఇస్తే గృహాలు చూపించలేదు, గృహాలు చూపిస్తే పట్టాలి ఇవ్వలేదు, ఇచ్చిన గృహాలలో అవకతవకలు జరిగాయని ఏ రోజు ఏమి జరుగుతుందో తెలియక లబోదిబో అంటున్నారు. ప్రతి ఏడూ ఎంతో నష్టాన్ని చవిచూస్తూ భయం గుప్పెట్లోనే బిక్కుబిక్కుమంటూ బతుకు బండి సాగించాల్సి వస్తుంది ముంపు గ్రామాల ప్రజలకు. పునరావాసంలో ముందస్తు చర్యలు మొదలుపెట్టాలని నిర్వాసిత ప్రజలకు మౌలిక సదుపాయాలతో కూడిన పునరావసం కల్పించాలని ప్రజల పట్ల ఇంత నిర్లక్ష్య వైఖరి సరైనది కాదని ప్రజలు అంటున్నారు . 2022 సంవత్సరం జూలైలో వచ్చిన వరదలను ప్రామాణికంగా తీసుకొని ముంపుకు గురైన ప్రతి కుటుంబాన్ని పోలవరం ప్రాజెక్టు పరిధిలోకి తీసుకొని, 18 సంవత్సరాలు నిండిన యువతకు కూడా నష్టపరిహారాన్ని అందించాలని ప్రజలు కోరుచున్నారు. పోలవరం ముంపు ప్రజలకు అనేక రకాల సమస్యలు ఉన్నాయని వారి సమస్యలు




అధికారులు పట్టించుకోవడంలేదని నిర్వాసితుల పరిస్థితి అగమ్య గోచరంగా ఉందని నేరుగా జిల్లా కలెక్టరే గ్రామసభలను ఏర్పాటు చేసి నిర్వాసిత ప్రజల సమస్యలు విని పరిష్కరించాలని ముంపు గ్రామాల ప్రజలు కోరుచున్నారు.



# ‘థగ్ లైఫ్’ నాయకుడు కంటే బిగ్గర్ హిట్ అవుతుంది: కమల్

**ఈ సంవత్సరం** భారత సినీప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న సినిమాల్లో ‘థగ్ లైఫ్’ ఒకటి. కమల్ హాసన్ హీరోగా, లెజెండరీ దర్శకుడు మణిరత్నం దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ హైఒక్టేన్ గ్యాంగ్‌స్టర్ డ్రామా జూన్ 5న థియేటర్లలో విడుదలకు సిద్ధమవుతోంది. త్రిష, శింబు కీలక పాత్రల్లో నటించిన ఈ సినిమా నుంచి ఇప్పటికే విడుదలై ప్రమోషనల్ కంటెంట్



నేషనల్ వైడ్‌గా సెన్‌సేషన్ క్రియేట్ చేసింది. హీరో నితిన్ ఫాదర్ ఎన్ సుధాకర్ రెడ్డి శ్రేష్ఠ్ మూవీస్ ద్వారా ఈ సినిమా తెలుగులో విడుదల కానుంది. గతంలో విక్రమ్, అమరన్ లాంటి బ్లాక్‌బస్టర్లు అందించిన ఈ సంస్థ ఇప్పుడు ‘థగ్ లైఫ్’ భారీగా విడుదల చేయబోతోంది. ఈ రోజు మేకర్స్ మీడియా మీట్ నిర్వహించారు.

మీడియా మీట్‌లో యూనివర్సల్ హీరో కమల్ హాసన్ మాట్లాడుతూ, ఒక దర్శకుడిగా మణిరత్నం ‘నాయకుడు’ సినిమాతో ఎలా అయితే అందరినీ సర్‌ప్రైజ్ చేశారో.. థగ్ లైఫ్‌తో కూడ ఆయన ఆడియన్స్‌ని సర్‌ప్రైజ్ చేయబోతున్నారు.నేను మణిరత్నం సినిమాలో యాక్ట్ చేయను, జస్ట్ బిహేవ్ చేస్తాను. మేమంతా సినిమా అభిమానులం. సినిమాని ఎప్పుడు కూడా భుజాలపై మోస్తాం. నాజర్ ఆల్‌రౌండర్. మేము ఎప్పటినుంచో జర్నీ చేస్తున్నాం. ఇంద్రుడు చంద్రుడు సినిమాకి తనికెళ్ల భరణి రాయాల్సింది. కానీ అది కుదరలేదు. ఆయనతో కలిసి మరింత ప్రయాణం చేయాలని ఉంది. ఆయన ఇంకా ఎక్కువ రాయాలని కోరుకుంటున్నాను. శింబు చైల్డ్ వుడ్ నుంచి నేను తన సినిమాలు చూస్తూ ఉన్నాను. నేను కూడా చైల్డ్ యాక్టర్ నుంచి జర్నీ స్టార్ట్ చేశాను. అందుకే మేము ఎంతో కనెక్ట్ అయ్యాం.ఇంత మంచి సినిమా మళ్ళీ మళ్ళీ రాదు. అందుకే నా శక్తి వంచన లేకుండా ప్రమోట్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నాను. జూన్ 5న సినిమా వస్తోంది. చాలా ప్రేమతో చేసిన సినిమా ఇది. సినిమా చూసిన తర్వాత మరింత గొప్పగా సెలబ్రేట్ చేసుకుందాం అన్నారు.

డైరెక్టర్ మణిరత్నం మాట్లాడుతూ, కమలహాసన్‌తో ఫస్ట్ టైం కలిసి నాయకుడు సినిమా చేశాను. మౌనరాగం సినిమా పూర్తయిన తర్వాత నిర్మాత ముక్తా శ్రీనివాసన్ వచ్చి ఒక క్యాసెట్ చేతిలో పెట్టారు. అది ఒక హిందీ సినిమా. ఆ సినిమాని తమిళ్లో చేయాలని చెప్పారు. నాకు రీమేక్ చేసే ఉద్దేశంలేదు. అయితే ఇదే మాట కమలహాసన్ గారితో చెప్పమన్నారు. నేను వెళ్లి ఆయనకు అదే చెప్పాను. అయితే నువ్వేం చేయాలనుకుంటున్నావో ఆ సినిమా చేద్దామన్న అని చెప్పారు. అలా నాయకుడు సినిమా వచ్చింది. ఈ సినిమా కూడా అలానే జరిగింది. కాల్ చేసి ఇద్దరం కలిసి ఒక సినిమా చేద్దామని చెప్పారు. అలా ఈ సినిమా జర్నీ మొదలైంది అన్నారు.

హీరో శింబు మాట్లాడుతూ, తెలుగు ఆడియన్స్ నాకు చాలా స్పెషల్. నా బిగినింగ్ కెరియర్లో మన్మథ సినిమాకి తెలుగు ఆడియన్స్ నుంచి వచ్చిన రెస్పాన్స్ మర్చిపోలేను. ఒజి సాంగ్ కూడా త్వరలో రాబోతుంది.థాంక్యూ సోమచ్ మణిరత్నం ఆయన క్రమ శిక్షణ, టైమింగ్ అద్భుతం. కమల్‌తో వర్క్ చేయడం గ్రేట్ ఎక్స్పీరియన్స్ అన్నారు. సుహాసిని మణిరత్నం మాట్లాడుతూ, ద బెస్ట్‌టాలెంట్ కలిసి ఒక సినిమాతో మీ ముందుకు వస్తున్నారు. ప్రేక్షకుల మీద చాలా ప్రేమతో చేసిన సినిమా ఇది. ఆడియన్స్ కూడా అంత గొప్పగా ఆదరిస్తారని నమ్మకం ఉంది. సినిమాలో అందరూ అదరగొట్టేసారు. ఈ సినిమా కోసం మీలానే జూన్ ఫిఫ్త్ కోసం ఒక ఆడియన్ లాగా ఎదురుచూస్తున్నాను. హీరోయిన్ త్రిష మాట్లాడుతూ, నాకు హైదరాబాద్ సెకండ్ హోమ్ ఇక్కడికి ఎప్పుడువచ్చినా చాలా ఆనందంగా ఉంటుంది. మణిరత్నం, కమలహాసన్‌తో కలిసి వర్క్ చేసే అవకాశంరావడం గొప్పఅదృష్టంగా భావిస్తున్నాను. తప్పకుండా ఈ సినిమా మీ అందరిని అలరిస్తుంది అన్నారు.

# హారర్ సస్పెన్స్ థ్రిల్లర్ ‘ఘటికాచలం’

**నిఖిల్ దేవా దుల** హీరోగా నటిస్తున్న సినిమా ‘ఘటికాచలమ్. ఈ చిత్రానికి కథను అందిస్తూ ఒయాసిస్ ఎంటర్ టైన్ మెంట్ బ్యానర్‌పై నిర్మిస్తున్నారు ప్రొడ్యూసర్ ఎం.సి.రాజు. ‘ఘటికాచలమ్ చిత్రాన్ని ఇంటెన్స్ సస్పెన్స్ థ్రిల్లర్‌గా రూపొందిస్తున్నారు దర్శకుడు అమర్ కామెపల్లి. ఈ సినిమాను మాస్ మూవీ మేకర్స్ పై ప్రముఖ దర్శకుడు మారుతి, సక్సెస్ ఫుల్ ప్రొడ్యూసర్ ఎస్ కేఎన్ రిలీజ్ చేస్తున్నారు. ఈ నెల 31 “ఘటికాచలమ్ సినిమా థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఈ రోజు ఈ సినిమా ట్రైలర్‌ను హైదరాబాద్‌లో లాంఛ్ చేశారు. ఈ కార్యక్రమంలో నటుడు రంగధామ్ మాట్లాడుతూ, ‘ఘటికాచలమ్ చిత్రంలో నేను చిన్న రోల్ చేశాను. ఈ చిత్రంలో నటించే అవకాశం ఇచ్చిన డైరెక్టర్ అమర్‌కి థ్యాంక్స్. మా చిత్రాన్ని మారుతి, ఎస్ కేఎన్ రిలీజ్ చేయడం సంతోషంగా ఉంది అన్నారు.నటుడు జోగి నాయుడు మాట్లాడుతూ, ‘ఘటికాచలమ్ మంచి కంటెంట్ ఉన్న సినిమా. కంటెంట్ బాగున్న చిత్రాలను తెలుగు ఆడియెన్స్ తప్పకుండా ఆదరిస్తారు. ఈ చిత్రంలో నేనొక చిన్న రోల్ చేశాను. ఈ నెల 31న థియేట్రికల్ రిలీజ్‌కు వస్తున్న ‘ఘటికాచలమ్ చిత్రాన్ని మీరంతా సక్సెస్ చేయాలని కోరుకుంటున్నా. అన్నారు. నటుడు షాన్ మాట్లాడుతూ, ‘ఘటికాచలమ్ సినిమాలో మంచి క్యారెక్టర్ చేశాను. ఈ



సినిమాలో నటించే అవకాశం ఇచ్చిన డైరెక్టర్ అమర్‌కి థ్యాంక్స్. అన్నారు. డైరెక్టర్ అమర్ కామేపల్లి మాట్లాడుతూ హారర్ మూవీస్ ఇష్టం లేదనే సరైన హారర్ మూవీ చూడలేదని అనుకుంటాను. ‘ఘటికా చలమ్ సినిమా టెక్ని కల్‌గా హై క్వాలిటీతో ఉంటుంది. ప్రొడ్యూసర్ రాజుగారు ఇచ్చిన కథలో మంచి నావెల్టీఉంది. ఆ నావెల్టీనే టెక్నికల్‌గా హై క్వాలిటీతో మూవీచేసేందుకు స్ఫూర్తి నిచ్చింది. డీవోపీ మనోజ్, ఇటాలియన్ మ్యూజిక్ డైరెక్టర్ ఫ్లేవియో..ఇలా మా టెక్నీషియన్స్ అందరూ సినిమాను ఎంతో క్రియేటివ్‌గా తీర్చిదిద్దారు. ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టివల్స్‌కు మా చిత్రాన్ని పంపించాలని ప్రయత్నించాం. అయితే ముందు మన ఆడియెన్స్‌కు రీచ్ చేస్తే బాగుంటుంది అనిపించింది. ప్రొడ్యూసర్ ఎస్ కేన్ గారు, డైరెక్టర్ మారుతి ద్వారా “ఘటికాచలమ్ సినిమా గ్రాండ్‌గా రిలీజ్ కు వస్తుండటం సంతోషంగాఉంది. ‘ఘటికాచలమ్ సినిమాను ప్రేక్షకులు తప్ప కుండా ఆదరిస్తారని నమ్ముతున్నాం అన్నారు.

హీరో నిఖిల్ దేవాదుల మాట్లాడుతూ నేను చైల్డ్ ఆర్టిస్టుగా 70 సినిమాల వరకు చేశాను. ఇది హీరోగా నా మొదటి మూవీ.ఈ క్యారెక్టర్ నాకు ఛాలెంజింగ్ గా అనిపించింది. మా మూవీ టీజర్‌ను లైక్ చేశారు. ఇప్పుడు ట్రైలర్ కూడా మీకు నచ్చుతుందని ఆశిస్తున్నాం. “ఘటికాచలమ్ సినిమాను ఈ నెల 31న థియేటర్స్‌లో చూసి సపోర్ట్ చేయాలని కోరుతున్నా. అన్నారు. ప్రొడ్యూసర్ ఎస్ కేఎన్ మాట్లా డుతూ “ఘటికాచలమ్ సినిమాను మారుతి చూసి బాగుందని చెబితే నేనూ చూశాను. ఈ సినిమాకు ప్రొడ్యూసర్ రాజు గారు మంచి స్టోరీ ఇచ్చారు. 31న “ఘటికా చలమ్ థియేటర్స్ లోకివస్తోంది. అన్నారు.

# ‘ఉస్తాద్ భగత్ సింగ్’ షూటింగ్ జూన్‌లో ప్రారంభం

**మోస్ట్ సక్సెస్ ఫుల్** కాంబినేషన్ పవర్ స్టార్ పవన్ కల్యాణ్, బ్లాక్ బస్టర్ డైరెక్టర్ హరీష్ శంకర్ హైలీ యాంటిసిపేటెడ్ మూవీ ‘ఉస్తాద్ భగత్ సింగ్ జూన్ నుంచి రెగ్యులర్ షూట్ ప్రారంభం కానుంది. మైత్రీ మూవీ మేకర్స్‌పై నవీన్ యెర్నేని, వై. రవి శంకర్ భారీ బడ్జెట్‌తో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇది కంప్లీట్ రీలోడెడ్, రీ ఇమాజిన్డ్ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ప్రేక్షకుల ముందుకు రానుంది.పవన్ కల్యాణ్ పూర్తి స్థాయి కమర్షియల్ మాస్ అవతార్‌లో అలరించబోతున్నారు. ఇది



అభిమానులకే కాదు, యావత్ ప్రేక్షకులకు హైఒక్టేన్ కథనంతో గ్రేట్ సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ అందించబోతోంది. ఈ చిత్రంలో శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఆశుతోష్ రానా, నవాబ్ షా, కేజీఎఫ్ ఫేమ్ అవినాష్, గౌతమి, నాగ మహేశ్, టెంపర్ వంశీ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి రాక్‌స్టార్ దేవిశ్రీ ప్రసాద్ సంగీతాన్ని అందిస్తున్నారు, యంగ్ డైనమైట్ ఉజ్వల్ కుల్కర్ణీ ఎడిటర్. రామ్‌లక్ష్మణ్ మాస్టర్స్ యాక్షన్ సన్నివేశాలను కొరియోగ్రాఫ్ చేస్తున్నారు.

# ‘వార్ 2’ టీజర్‌కు వచ్చిన స్పందన చూస్తే ఎంతో ఆనందంగా ఉంది: ఎన్టీఆర్

**మ్యాన్ ఆఫ్ మాసెస్** ఎన్టీఆర్ పుట్టిన రోజు సందర్భంగా రిలీజ్ చేసిన ‘వార్ 2 టీజర్‌కు ప్రపంచ వ్యాప్తంగా అద్భుతమైన రెస్పాన్స్ వచ్చిన సంగతి తెలిసిందే. ‘వార్ 2 స్పై యూనివర్స్ ఫ్రాంచైజ్‌లో రానున్న ‘వార్ 2 ఇప్పుడు ఇంటర్నెట్‌లో సెన్సేషన్‌గా మారింది. ‘వార్ 2 టీజర్ మీద ప్రేక్షకులు కురిపిస్తున్న ప్రేమకు ఎన్టీఆర్ ఉప్పొంగిపోయారు.

ఈ మేరకు ఎన్టీఆర్ స్పందిస్తూ ప్రజల నుండి వస్తున్న ప్రేమ, ప్రశంసలను చూస్తుంటే నేను నటుడిని అయినందుకు చాలా సంతోషంగా అనిపిస్తోంది. మీరు చూపించే ఈ ప్రేమ నాకు చాలావిలువైనది. ‘వార్ 2 మీద మీరు చూపిస్తున్న ప్రేమకు థాంక్స్. వైఆర్‌ఎఫ్ స్పై యూని వర్స్ చిత్రంలో నన్ను పూర్తిగా కొత్తగా చూపించారు. ఈ మూవీ కోసం మేం అంతా కూడా ఎంతో సరదాగా కలిసి



పని చేశాం. దేశంలోని ప్రతి మూల నుంచి వస్తున్న ప్రేమను చూసి నేను ఉప్పొంగిపోయాను. ఈ పాత్ర నాకు చాలా ప్రత్యేకమైనది. ‘వార్ 2 కోసం ఇంతలా ఎదురు చూస్తున్నారు.. థియేటర్లో మీ స్పందన చూడటం నాకు మరింత ఆనందంగా, ఉత్సాహంగా ఉంటుంది. వైఆర్‌ఎఫ్ యూనివర్స్ ఎల్లప్పుడూ కొత్త సినిమాటిక్ ఎక్స్‌పీరియెన్స్‌ను ఇస్తుంది. వైఆర్‌ఎఫ్ యూనివర్స్ బాక్సాఫీస్ బెంచ్‌మార్క్‌లను సృష్టిస్తుంది. మా ‘వార్ 2 ఒక్క టీజర్‌తోనే ఇంతటి ప్రభావం చూపించడం, ఆడియెన్స్‌పై ముద్ర వేయడం చూసి నేను నిజంగా సంతోషంగా ఉన్నాను. ఆగస్టు 14 నుండి థియేటర్లలో అభిమానుల సందడి చూసేందుకు నేను ఎంతగానో ఎదురు చూస్తున్నాను అని అన్నారు. ఆదిత్య చోప్రా నిర్మాణంలో అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహించిన ‘వార్ 2 లో కియారా అద్వానీ కథా నాయిక.

# ‘థాంక్యూ డియర్’ ఫస్ట్ లుక్ లాంచ్!

**టాలీవుడ్‌లో యువ కథానాయకుడు** ధనుష్ రఘుముద్రి నటించిన ‘థాంక్ యూ డియర్ చిత్రం ఫస్ట్ లుక్ లాంచ్ ఘనంగా జరిగింది. ప్రముఖ సీనియర్ నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ చేతుల మీదుగా ఈ ఫస్ట్ లుక్ విడుదలైంది. ఫస్ట్ లుక్‌ను చూసిన తమ్మారెడ్డి, చిత్ర బృందాన్ని ప్రశంసిస్తూ, ఈ సినిమా ధనుష్‌కు మంచి గుర్తింపు తెస్తుందని, యువ బృందానికి ఆశీస్సులు అందజేస్తూ, సినిమా ఘన విజయం సాధించాలని కోరారు. ఈ సందర్భంగా హీరో ధనుష్ మాట్లాడుతూ, ‘థాంక్ యూ డియర్ తన రెండో చిత్రమని, తమ్మారెడ్డి లాంటి సీనియర్ ప్రొడ్యూసర్ తమ సినిమా ఫస్ట్



లుక్‌ను విడుదల చేయడం ఆనందంగా ఉందని తెలిపారు. ఈ సినిమా తన కెరీర్‌లో కీలకమైనదని, ప్రేక్షకులను ఆకట్టుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. నిర్మాత పప్పు బాలాజీ రెడ్డి మాట్లాడుతూ, ఈ చిత్రం ధనుష్‌కు గొప్ప పేరు తెస్తుందని, తమ్మారెడ్డి లాంటి ప్రముఖులు ఫస్ట్ లుక్‌ను విడుదల చేయడం తమకు ప్రోత్సాహకరంగా ఉందని అన్నారు. సినిమా ప్రేక్షకులను ఆకర్షిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. లైన్ నిర్మాత పుణీత్ రెడ్డి మాట్లాడుతూ, తమ్మారెడ్డి భరద్వాజ లాంటి సినీ పెద్ద ఈ ఫస్ట్ లుక్‌ను విడుదల చేయడం సంతోషకరమని, సినిమాను ప్రేక్షకులను ఆకట్టుకునేలా రూపొందించామని తెలిపారు. ఈ చిత్రం యువతని కచ్చితంగా ఆకట్టుకొని విజయవంత మవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# ‘పెద్ది’ హైదరాబాద్ షెడ్యూల్ ప్రారంభం

**గ్లోబల్ స్టార్ రామ్ చరణ్** హైలీ యాంటిసిపేటెడ్ పాన్ ఇండియా ప్రాజెక్ట్ పెద్ది. నేషనల్ అవార్డ్ విన్నింగ్ ఫిలిం మేకర్ బుచ్చి బాబు సానా దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే సినిమా ఫస్ట్ షాట్ గ్లింప్స్‌తో దేశవ్యాప్తంగా హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. పవర్ ఫుల్ కొలాబరేషన్, అద్భుతమైన టీంతో ‘పెద్ది భారతీయ సినిమాలో కొత్త ప్రమాణాలను నెలకొల్పడానికి సిద్ధంగా ఉంది. ప్రముఖ పాన్‌ఇండియా నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో విజనరీ వెంకట సతీష్ కిలారు తన ప్రతిష్టాత్మక బ్యానర్ వృద్ధి సినిమాస్ బ్యానర్ పై భారీ స్థాయిలో నిర్మిస్తున్న పెద్ది, లెన్తీ క్రూషియల్ షెడ్యూల్ హైదరాబాద్‌లోని మ్యాసీవ్ విలేజ్ సెట్‌లో ప్రారంభమోతోంది.

‘పెద్ది లోని రా అండ్ రస్టిక్ బ్యాక్ డ్రాప్, మూలకథను ప్రతిబింబించేలా, ప్రేక్షకులకు ఓ ప్రత్యేక అనుభూతిని అందించాలనే ఉద్దేశంతో టీం అద్భుతమైన వర్క్ చేస్తోంది. ప్రముఖ ప్రొడక్షన్ డిజైనర్ అవినాష్ కొల్లా నేతృత్వంలో మ్యాసీవ్ విలేజ్ సెట్ ని నిర్మించారు. ఇక్కడ భారీ యాక్షన్ సీక్వెన్స్, టాకీ పోర్షన్ ని చిత్రీకరించనున్నారు. ఇప్పటికే 30 షూటింగ్ పూర్తి కాగా, ప్రస్తుతం ప్రారంభమైన ఈ షెడ్యూల్ ద్వారా సినిమా ఓ కీలక దశను చేరుకోనుంది. ‘ఉప్పెన్న విజయం తర్వాత బుచ్చిబాబు సానా మరింత ప్రెస్టిజియస్ గా, ప్రతి విభాగాన్ని చాలా కేర్ తీసుకుంటూ గ్రాండ్ స్కేల్ లో రూపొందిస్తున్నారు. ఈ సినిమాలో రామ్ చరణ్ రస్టిక్ అండ్ రగ్గడ్ లుక్ లో కనిపించనున్నారు. జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, శివరాజ్ కుమార్, జగపతి బాబు, దివ్యేంద్రు శర్మ ఇతర కీలక పాత్రల్లో కనిపించనున్నారు. చిత్రానికి స్టార్ డివోపీ ఆర్. రత్నవేలు సినిమాటోగ్రఫీ అందిస్తుండగా, ఆస్కార్ అవార్డు విజేత ఏఆర్ రెహ్మాన్ సంగీతం అందిస్తున్నారు. జాతీయ అవార్డు గెలుచుకున్న నవీన్ నూలి ఎడిటింగ్ బాధ్యతలు చేపట్టారు. ఈ చిత్రం 2026 మార్చి 27న రామ్ చరణ్ పుట్టినరోజున ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.





నేహా మాలిక్

# ‘విశ్వంభర’ ఎపిక్ బుక్ లాంచ్

**మెగాస్టార్ చిరంజీవి** మోస్ట్ అవైటెడ్ సోషియోఫాంటసీ మూవీ ‘విశ్వంభర్ణ ఇప్పటికే నేషనల్ లెవల్‌లో మంచి హైప్‌ను క్రియేట్ చేసింది. ఫస్ట్ గ్లింప్స్, ఫస్ట్ సింగిల్, ఇతర ప్రమోషనల్ మేటీరియల్‌కు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది.



వశిష్ఠ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని యువి క్రియేషన్స్ బ్యానర్‌పై విక్రమ్, వంశీ, ప్రమోద్‌లు నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఈ చిత్రం పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉంది. మెగామాస్ ఇప్పుడు సరిహద్దులు దాటి గ్లోబల్‌గా మారింది. నిర్మాత విక్రమ్‌రెడ్డి విశ్వంభరను అంతర్జాతీయ వేదిక అయిన కాన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌కు తీసుకెళ్లారు. అక్కడ విశ్వంభర ఎక్స్‌క్లూజివ్ బుక్‌ను లాంచ్ చేశారు. ఈ సందర్భంగా జరిగిన ఈవెంట్‌లో ఆయన సినిమా కథ, భారతీయ పురాణాల ప్రాధాన్యత, బుక్ విశేషాలు గురించి వివరించారు. అలాగే సినిమా స్థాయి, విఎఫ్‌ఎక్స్ స్టూడియోల సహకారం గురించి కూడా చెప్పారు. టాప్ హాలీవుడ్ స్టూడియోల భాగస్వామ్యంతో రూపొందుతున్న ఈ చిత్రానికి సంబంధించి పోస్ట్ ప్రొడక్షన్,పనులు ఇప్పటికే 90 పూర్తయ్యాయి. మిగతా పనులు వేగంగా సాగుతున్నాయి. పనులు పూర్తయ్యాక, మేకర్స్ సినిమా విడుదల తేదీని భారీ ప్రమోషన్‌లతో ప్రకటించనున్నారు. అయితే అనేది ఇప్పుడు అందరి మనసుల్లో మెదులుతున్న ప్రశ్న. ఈ చిత్రంలో త్రిషాకృష్ణన్ కథానాయికగా నటిస్తుండగా, ఆశికారంగనాథ్ కీలక పాత్రలో కనిపించనున్నారు. కునాల్‌కపూర్ మరో ముఖ్యమైన పాత్రలో కనిపించనున్నాడు. ఆస్కార్ విజేత ఎం.ఎం. కీరవాణి సంగీతం అందించగా, పాటలు అద్భుతంగా వచ్చాయి.


# ‘అట్లాస్ సైకిల్ అత్తగారు పెట్లే’ షూటింగ్ ప్రారంభం

**యంగ్ టాలెంటెడ్ హీరో** కార్తిక్ రాజు డిఫరెంట్ కథలతో ఆడియెన్స్‌ను మెప్పిస్తున్నారు. కౌసల్యా కృష్ణమూర్తి, అథర్వ లాంటి సినిమాలతో ఆడియెన్స్‌ను ఆకట్టుకున్న కార్తిక్ రాజు ప్రస్తుతం కొత్త మూవీని ప్రారంభించారు. రీసెంట్ సెన్సేషన్ అనగనగా ఫేమ్ కాజల్‌చౌదరి హీరోయిన్‌గా, కార్తిక్ రాజు హీరోగా రామకృష్ణ సినిమా బ్యానర్ మీద గాలి కృష్ణ తెరకెక్కిస్తున్న చిత్రం ‘అట్లాస్ సైకిల్ అత్తగారు పెట్లే. ఈ సినిమాకు రాజా దుస్సా దర్శకత్వం వహిస్తున్నారు. మల్లవరం వేంకటేశ్వర రెడ్డి, రూప కిరణ్ గంజి సహ నిర్మాతలుగా వ్యవహరించనున్నారు. ఈ చిత్రానికి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా కార్తికేయ శ్రీనివాస్, లైన్ ప్రొడ్యూసర్‌గా కీసరి నరసింహ (కెఎన్‌ఆర్), ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్ గా సుబ్బు, ఆర్ట్ డైరెక్టర్‌గా రవి కుమార్ గుర్రం, మ్యూజిక్ డైరెక్టర్‌గా సురేష్ బొబ్బిలి, గీత రచయితగా కాసర్ల శ్యామ్, కెమెరామెన్‌గా గంగానమోని శేఖర్ పని చేయనున్నారు. ‘అట్లాస్ సైకిల్ అత్తగారు పెట్లే సినిమాను శుక్రవారం (మే 23) గ్రాండ్‌గా లాంచ్ చేశారు. రామానాయుడు స్టూడియోలో పూజా కార్యక్రమాలు జరిగాయి. ఈ పూజా కార్యక్రమాలకు ప్రముఖ నిర్మాత సురేష్ బాబు, తమ్మారెడ్డి భరద్వాజ, భీమనేని శ్రీనివాసరావు, క్రాంతి మాధవ్, హీరో చైతన్య వంటి వారు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. తమ్మారెడ్డి భరద్వాజ స్క్రిప్ట్ అందజేశారు. ముహూర్తపు సన్నివేశానికి సురేష్ బాబు క్లాప్ కొట్టగా, హీరో చైతన్య కెమెరా స్విచ్ ఆన్ చేయగా, తొలి షాట్‌కి భీమనేని శ్రీనివాసరావు దర్శకత్వం వహించారు. అనంతరం దర్శకుడు రాజా దుస్సా మాట్లాడుతూ, ఇదొక పీరియాడికల్ మూవీ. హాస్యంతో పాటు



ఎమోషనల్ గానూ ఈ చిత్రం ఉంటుంది. 1980లో వరంగల్‌లో జరిగిన యథార్థ సంఘటనల ఆధారంగా తెరకెక్కిస్తున్నాము. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ చేయాలని ప్లాన్ చేస్తున్నాం. కార్తిక్ రాజు, కాజల్ చౌదరితో ఈ సినిమా చేస్తుండటం ఆనందంగా ఉంది. మానిర్మాత గాలి కృష్ణ సహకారం ఎప్పటికీ మర్చి పోలేను. ఈరోజు మాకోసం వచ్చిన సురేష్ బాబు, తమ్మారెడ్డి, భీమనేని శ్రీనివాసరావు, క్రాంతి మాధవ్, చైతన్యకి కృతజ్ఞతలు తెలిపారు. ఇది వరకు దర్శకుడు రాజా దుస్సా హన్సికతో 105 మినిట్స్ అనే ఓ ప్రయోగాత్మక చిత్రాన్ని తీసి విజయాన్ని అందుకున్న సంగతి తెలిసిందే. హీరో కార్తిక్ రాజు మాట్లాడుతూ,80వ దశకంలో జరిగే కథతో ఈ చిత్రం రాబోతోంది. కాజల్ చౌదరి ప్రస్తుతం సక్సెస్ ఫుల్‌గా దూసుకుపోతోంది. ఆమెతో కలిసి నటిస్తుండటం ఆనందంగా ఉంది. మంచి కథను నాకు ఇచ్చిన మా దర్శకుడు రాజా దుస్సా, నిర్మాత గాలి కృష్ణకి థాంక్స్. ముమ్ముందు మా సినిమా నుంచి మరిన్ని అప్డేట్‌లు వస్తాయని అన్నారు. కాజల్‌చౌదరి మాట్లాడుతూ,ఈ చిత్రంలో నటిస్తుండటం ఆనందంగా ఉంది. కథ చాలా బాగుంటుంది. ఇదొక యూనిక్ స్టోరీ. మంచి టీంతో పని చేస్తున్నాను. తెలుగు ప్రేక్షకులు ప్రస్తుతం నా మీద ఎంతో ప్రేమనుకురిపిస్తున్నారు. ఈచిత్రంతోనూ నన్ను ఆదరిస్తారని కోరుకుంటున్నాను అని అన్నారు.

# ముక్కు మీద నలుపు పోయేదెలా?



చర్మ సమస్యలలో బ్లాక్ హెడ్స్ సర్వసాధారణం. అయితే, వీటిని తొలగించుకోకపోతే ముఖం కాంతి విహీనంగా కనిపిస్తుంది. చర్మరంధ్రాల్లో నూనె, మృతకణాలు, ధూళి చేరడం వల్ల ఇవి ఏర్పడతాయి. మరి వీటిని తొలగించుకోవడమెలానో చూద్దామా!

**స్టీమ్ ట్రీట్మెంట్:** బ్లాక్ హెడ్స్ తొలగించడానికి సులువైన మార్గాల్లో ఆవిరిపట్టడం ఒకటి. కనీసం ఐదు నుంచి పదినిమిషాల పాటు ఇలా చేయాలి. ఆపై తడి వస్త్రంతో మృదువుగా తుడిస్తే సరి. బ్లాక్ హెడ్స్ బయటకు వస్తాయి. లేదా వీటిని తొలగించడానికి ప్రత్యేకమైన సాధనం ఉంటుంది. దాన్ని ఉపయోగించి కూడా వీటిని తీయొచ్చు.

**తేనె స్క్రాబ్:** తేనెకు సహజంగా బ్యాక్టీరియల్ గుణాలు ఎక్కువ. దీన్ని ఒక టీస్పూన్ తీసుకుని అందులో కాస్త చక్కెర కలిపి ముఖానికి రాయండి. ఇప్పుడు వేళ్లను తడుపుతూ మృదువుగా స్క్రాబ్ చేసి 10 నిమిషాల తర్వాత కడిగేస్తే సరి. ఇది చర్మాన్ని మృదువుగా మార్చడమే కాదు... బ్లాక్‌డ్స్‌నై తగ్గుతుంది.

**బేకింగ్ సోడా పేస్ట్:** బేకింగ్ సోడా చర్మంలోని అదనపు నూనెను తొలగిస్తుంది. ఒక టీస్పూన్ బేకింగ్ సోడాలో నీరు కలిపి పేస్ట్ చేయండి. దీన్ని బ్లాకెడ్స్ ఉన్న చోట రాసి 5 నిమిషాలు ఆరనివ్వండి. ఆపై గోరువెచ్చని నీళ్లతో కడిగేస్తే సరి. అయితే, దీన్ని వారానికి ఒకసారి మాత్రమే చేయాలి. ఇలా కొన్నాళ్లు చేస్తే సహజం మస్య దూరమవుతుంది.

**గ్రీన్ టీ మాస్క్:** ఇందులోని యాంటీ ఆక్సిడెంట్ గుణాలు చర్మాన్ని శుభ్రపరుస్తాయి. వాడేసిన ఈ టీ పొడిని ముఖానికి రాసి 15 నిమిషాలు ఆరనివ్వండి. ఆపై చల్లని నీటితో కడగండి. ఈ మాస్క్ బ్లాక్‌హెడ్స్ తగ్గించడంతో పాటు చర్మానికి తాజాదనం ఇస్తుంది. అయితే, ఇవేవీ పనిచేయనప్పుడు సాలిసిలిక్ యాసిడ్ ఫేస్ వాష్‌ని ఎంచుకోవచ్చు. ఇది చర్మ రంధ్రాలను శుభ్రపరిచి బ్లాక్‌హెడ్స్ తొలగిస్తుంది. గ్లైకాలిక్ యాసిడ్ క్లెన్సర్. చర్మ రంధ్రాల్లో నూనె, దుమ్ము పేరుకోకుండా అడ్డుకుంటుంది. నోస్ స్ట్రిప్స్ మార్కెట్లో దొరుకుతాయి. దాన్ని ముక్కుపై వేసి పదినిమిషాల తర్వాత తీసేస్తే అవి సులువుగా వచ్చేస్తాయి. అప్పటికీ సమస్య తీవ్రంగా ఉంటే సొంతవైద్యం వదిలి చర్మ వైద్యులను సంప్రదించండి. □

# మహిళలే భాగస్వామ్యమైతే..

**ఇంటిని నడిపే ఇల్లాలి చేతికి స్టీరింగ్ ఇస్తే... వ్యవసాయం జీవనాధారంగా బతుకుతున్న వారికి సాంకేతికత పరిచయం చేస్తే... దానిలోనూ మహిళలే భాగస్వామ్యమైతే... ఇలాంటి వినూత్న ఆలోచనలకు వేదికైంది సంగారెడ్డి జిల్లా. క్షేత్ర స్థాయిలో వీటన్నింటినీ ముందుండి నడిపిస్తున్నారు అక్కడి పాలనాధికారి క్రాంతి, కార్యసాధనకోసం ఆమె అనుసరిస్తోన్న ప్రణాళికలు ఆమె మాటల్లోనే...**



"చిన్నప్పట్నుంచీ ఏ పని ప్రారంభించినా... పూర్తయ్యేదాకా వదిలిపెట్టేదాన్ని కాదు. అదే ఈ స్థాయి అధికారిగా నాకు పాలన తెచ్చిపెట్టింది. అయితే, ఈ రంగంలోకి రావడం... అమ్మానాన్నల కోరికతో పాటూ నా అభిలాష కూడా. అమ్మ లక్ష్మి ృ, నాన్నారెడ్డి. ఇద్దరు డాక్టర్లే. అక్క కూడా ఈ వృత్తిలోనే ఉంది. మాది కర్నూలు. నేను నాలుగో తరగతి చదువుతున్నప్పుడు అమ్మ నాకో మాట చెప్పింది. మహిళగా మనం మంచి స్థానంలో ఉన్నప్పుడే అట్టడుగు స్థాయి వాళ్లకి సాయం చేయగలం అని. నాన్న మాటల్లో ఐఎఎస్ గురించి తెలుసుకన్నా. సివిల్స్ సాధించాలన్న లక్ష్యం అప్పుడు ఏర్పడిందే. అందుకే మెకానికల్ ఇంజినీరింగ్ చేసినా.. రెండుసార్లు ఓటమి ఎదురైనా.. మూడో ప్రయత్నంలో 65వ ర్యాంకు9 సాధించా. ఈ పట్టుదలకు అమ్మే నా స్ఫూర్తి. ఆమె ఎండి చేయాలనుకున్నారు. దానికోసం రాత్రుళ్లు రెండు, మూడు వరకూ చదివింది. లక్ష్యసాధన కోసం కష్టపడటం ఆమె నుంచే నేర్చుకున్నా.

**ప్రోత్సహిస్తే చాలు..** మహిళలు ఏ రంగంలో రాణించాలన్నా.. వాళ్లకి కాస్త ప్రోత్సహం ఇస్తే చాలు. దేనిలో తీసిపోరని నిరూపించుకుంటారు. మహిళా అధికారిణిగా నేనే వాళ్లకు చేయూత అందించకపోతే.. ఇంకెవరు ఇస్తారు. అందుకే నేను పనిచేసే చోట మహిళలు, యువత ఆర్థిక స్వావలంబన కోసం.. మార్గాల్ని వెతుకుతుంటా. ఆడవాళ్లు బయటికి వస్తే చాలు. తిరిగి ఇంటికి వెళ్లేదాకా వాళ్లు ఎలా ఉన్నారో అన్న బెంగే. అందుకే క్యాబ్ డ్రైవర్లుగా ఆడవాళ్లే ఉంటే.. రక్షణ కల్పించొచ్చు అనిపించింది. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా.. 34 మంది మహిళలకు ఇందులో శిక్షణ ఇపించాం. లబ్ధిదారుల ఎంపిక నుంచి.. శిక్షణ, రుణాల మంజూరు, ఉపాధి వరకూ అన్నీ జిల్లా యంత్రాంగమే చూసుకుంది. క్షేత్రస్థాయిలో సమావేశాలు, పంచాయతీ అధికారులు, శిక్షణ కోసం టీచర్లు.. ఇలా ప్రతిదీ సవాలే. అన్నింట కోసం పరుగులు పెట్టాల్సిందే. అప్పుడే ప్రతిఫలాన్ని అందుకోగలం. ఏదైనా పని చేయాలా? వద్దా? అన్న ధర్మసంకటంలో పడితే.. వెంటనే నా భర్త ఆశిష్ సలహా తీసుకుంటా. తనే నా మొదటి గైడ్. ఆయినా కలెక్టరే. కామారెడ్డిలో విధులు నిర్వర్తిస్తున్నారు. ఎప్పుడైనా ఒత్తిడి అనిపించినా.. ఏకాగ్రత లోపించినా.. ఇష్టమైన పనుల వైపు మనసు మళ్లించుకుంటా. ఇప్పటికీ వారానికోసారైనా టెన్నిస్ ఆడతా.



**డ్రోన్ ఆపరేటర్లుగా...** పంటకు పట్టే చీడపీడల్ని తొలగించడానికి రసాయనాలు పిచికారీ చేయాలి. ఇలా చేయడానికి ఆధునిక పద్ధతులేమీ అందుబాటులో లేవు. ఉన్నా, అన్నీ ఆర్థికభారంతో కూడుకున్నవే. వీటన్నింటికి పరిష్కారంగా సాంకేతికతను పరిచయం చేయాలనుకున్నాం. 'నమో డ్రోన్ దీదీ' పథకం ద్వారా రాష్ట్రంలోనే తొలిసారి.. మహిళా సంఘాల సభ్యులకు డ్రోన్ ఆపరేటర్లుగా తర్ఫీదు నిప్పించాం. 54 మంది మహిళలకు 9 రోజులు ఈ శిక్షణ కొనసాగింది. క్షేత్రస్థాయిలో ఈ పథకం అందుబాటులోకి వస్తే.. సంప్రదాయ పద్ధతుల్లో రోజంతా చేసే పనిని.. డ్రోన్లు గంటల్లో పూర్తిచేస్తాయి. దీని కొనుగోలుకు రూ.10 లక్షల దాకా ఖర్చవుతుంది. ఇప్పటికే ఆరుగురికి 80 శాతం రాయితీతో కూడిన రుణం అందించాం. మిగతా వారికి గ్రామైక్య సంఘం, మండల సమాఖ్యల ద్వారా బ్యాంకు లింకేజీ, స్త్రీ నిధి రుణాలు ఇప్పించేందుకు ప్రణాళికలు తయారుచేస్తున్నాం. దీనివల్ల రైతులకు పెట్టుబడి ఖర్చులతోపాటు సమయం కూడా ఆదా కానుంది. □

# వేసవిలో సౌకర్యంగా ..





అసలే బయట ఎండలు పెరుగుతున్నాయి. ఆఫీసు నుంచి ఇంటికొచ్చి , పనంతా చేసేస్తాం. ఆపై స్నానం చేసి రిలాక్స్ అవుతాం. అందుకు మనం ఎంచుకునేది సాధారనంగా నైటీయే అవుతుంది కదా! కేవలం నిద్రపోయే ముందే కాదు, కొందరు తల్లులు కూడా సౌకర్యంగా ఉంటాయని రోజంతా అవే వేసుకోవాలనుకుంటారు. అలాంటప్పుడు అనుకోకుండా బయటకు వెళ్లాలన్నా, పిల్లల్ని అలా బస్‌దాకా వెళ్లి ఎక్కించి వద్దామన్నా లేదా ఇంటి ముందు మార్కెట్‌కి వెళ్లి అత్యవసరమైన వస్తువుల ఏదైనా తీసుకొద్దామన్నా ఈ నైటీతో బయటకి వెళ్లడానికి సంకోచం. అలా అని ప్రతిసారీ అవసరం వచ్చినప్పుడు డ్రెస్ మార్చుకోవాలంటే సమయం వృథానే కదా. పైగా సాధారణ నైటీలతో వచ్చే చిక్కేంటంటే పైనుంచి కిందకి ఒకేలా ఉండి చూడడానికి కొంచెం ఎబ్బెట్టుగా ఉంటాయి. ఇలాంటి ఇబ్బందులేమీ లేకుండా త్రీ ఫోర్త్, అంతకంటే తక్కువ లెంత్‌లో కూడా చూడడానికి గౌనులా ఉండే నైట్‌వేర్‌లు ప్రస్తుతం మార్కెట్లోకి వచ్చేశాయి. బయటకు వెళ్లాల్సి వచ్చినప్పుడు ఓ లెగ్గింగ్ వేసుకోవచ్చు. క్రేప్, కాటన్, శాటిన్, సిల్క్, రేయాన్. లాంటి ఎన్నో రకాల్లో అందుబాటులో ఉంటున్నాయి. తక్కువ బరువుతో, అచ్చం డ్రెస్సుల్లానే ఉండే ఈ నైట్‌వేర్‌లు ఇప్పుడు ట్రెండ్ అవుతున్నాయి. సౌకర్యంగా ఉండడంతోపాటు మంచి లుక్‌నీ ఇస్తాయివి. నాచ్చయా ఆన్‌లైన్లో వెతికేయండి.









# మేలు చేసే మల్బరీ



మల్బరీ పండ్లు.. వీటినే బొంతపండ్లు అనికూడా అంటారు. ఇవి నలుపు, ఎరుపు, తెలుపు రంగుల్లో ఉంటాయి. ఈ పండ్లలో ఆరోగ్యానికి మేలు చేసే ఫైటోన్యూట్రియంట్లు ఎక్కువ. అలానే, విటమిన్లు బి 1,2,3, సి,ఇ,కెతో పాటు పొటాషియం, జింక్ దీన్నుంచి తగినంతగా శరీరానికి అందుతాయి.

✦ వీటిలో జీర్ణక్రియను మెరుగుపరిచే పీచు సమృద్ధిగా ఉంటుంది. ఇది పేగు కదలికను సులభతరం చేస్తుంది. జీర్ణసంబంధిత వ్యాధులతో బాధపడే వారు రోజువారీ ఆహారంలో నీటిని చేర్చుకుంటే ఉపశమనం ఉంటుంది.

✦ మల్బరీల్లో ఉండే పీచు బరువుని తగ్గిస్తుంది. క్యాన్సర్ కణాలను నిర్మూలించే ఆంతో సైనిన్‌లు ఇందులో పుష్కలంగా ఉండి పెద్దపేగు, చర్మ, ప్రొస్టేట్ క్యాన్సర్లను దరిచేరనివ్వవు. ✦. ఈ పండ్లలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు రక్తనాళాల పనితీరుని మెరుగు పరుస్తాయి. దీంతో గుండె, ఇతర శరీర భాగాలకి రక్తప్రసరణ సరిగ్గా జరిగి రక్తపోటు అదుపులో ఉంటుంది. ఐరన్ శాతం ఎక్కువగా ఉండటం వల్ల ఎర్రరక్తకణాలూ వృద్ధి చెందుతాయి.

✦ రోగనిరోధకశక్తిని మెరుగు పరచడంలోనూ మల్బరీలు ప్రధానపాత్ర పోషిస్తాయి. వీటిలో ఉండే విటమిన్–సి ఇన్‌ఫెక్షన్లను దరిచేరనీయదు.

✦విటమిన్–కె, కాల్షియం, ఐరన్ పోషకాలు ఎముకలు గుల్లబారకుండా కాపాడతాయి. □

**చెలి చిట్కా**

బఠానీలను ఎనిమిది గంటల పాటు నానబెడితే రెండు రెట్లు విటమిన్లు పెరుగుతాయి. □

# మిలియరీ టి.బి

**ఆరోగ్య భాగ్యం**



డాక్టర్ కె.ఉమాదేవి
తిరుపతి

ఇది క్షయవ్యాధి యొక్క ఒక రూపం. ఇది ప్రాణాంతకమైన క్షయవ్యాధి. ఇది ప్రైమరీ ఇన్ఫెక్షన్ సోకిన కొన్నివారాలకి వస్తుంది. పెద్ద సంఖ్యలో బ్యాక్టీరియా రక్తంలో, లింఫ్ ద్వారా ప్రయాణించి శరీరమంతటా వ్యాపించినపుడు వస్తుంది. ఇది అనేక అవయవాల్ని ప్రభావితం చేయడం వల్ల దీన్ని డిసెమినేటెడ్ టి.బి. అని అంటారు. ఇది జనరలైజ్డ్ మాసివ్ ఇన్ఫెక్షన్ అని అంటారు. ఇది అన్ కంట్రోలబుల్ ట్యూబర్క్యులోసిస్. ఇది ఊపిరితిత్తులోని అల్వియోలార్ కణాలు దెబ్బతినడం వల్ల మాన‌క్రోఫేజ్‌లతో చుట్టబడి గ్రాన్యులోమాని ఏర్పరుస్తాయి. ఇవి చిన్నచిన్న మిల్లెట్ గింజల మాదిరి ఉండడం వల్ల దీనికి మిలియరీ ట్యూబర్క్యులోసిస్ అని పేరు వచ్చింది. ఇది లాటిన్ పదం మిలియారియస్ నుండి వచ్చింది. 1700లో జాన్ జాకబ్ మాంగెటనఅనే శాస్త్రవేత్త మెదట దీన్ని గుర్తించడమైనది. ఇది అంటువ్యాధి అని చెప్పవచున ఇవి ఆక్టివ్, విసరల్, కేషియస్ ట్యూబర్కుల్స్ లేదా నోడ్యుల్స్ అని చెప్పవచ్చు. ఇది లివర్ (40%), లంగ్స్ (70%), ప్లీహం (15%) క్లోమం (5%) కిడ్నీ, ఎడ్రినల్ గ్రంథులు, ఎముక యజ్జ, పెరికార్డి యం, కండ్లు, కేంద్రీయ నాడీ మండలం, లింఫాటిక్ సిస్టమ్ వంటి అవయవాల్ని ఎఫెక్ట్ చేస్తుంది. దీన్నే క్షయవ్యాధి క్యూటిస్, అక్యుటా జెనరలిసాటా, క్షయవ్యాధి క్యుటిస్ డిస్సెమినాటా అని కూడా అంటారు. ఇది పల్మోనరీ కేసుల్లో 2%, ఎక్స్‌ట్రా పల్మోపరీ కేసుల్లో 20% వ్యాప్తి చెందిన క్షయవ్యాధి ఇది 10–30% పెద్దలు, 20–40% పిల్లల్లో వస్తుంది.

**కారణాలు :** హెచ్ఐవి పోషకాహారలోపం, అపరిశుభ్రత. రోగనిరోధక వ్యవస్థ సరిగా పనిచేయని వ్యక్తుల్లో ఇది సర్వసాధారణం దీన్నే 'ఇమ్యూనోకాంప్రమైజ్' అంటారు. రక్తం, లింఫ్‌లో వేల సంఖ్యలో ట్యూబర్కుల్ బాసిల్లై గ్రాన్యులోమాటస్ రియాక్షన్‌ను కల్గి ఉంటాయి. దీనివల్ల ఊపిరితిత్తుల గాయాలు గ్రాన్యులోమాటస్ లోని మాక్రోఫాజ్‌లు మరియు లింఫోసైట్స్ కేసియస్ నెక్రోసిస్‌తో లేదా లేకుండా ఉంటాయి. ఇది టి.బి. కాంప్లికేషన్ వల్ల వస్తుంది. ఇది స్త్రీలలోకన్నా పురుషుల్లోనే ఎక్కువగా వస్తుంది.

**వ్యాధి లక్షణాలు :** నీరసం, ఆయాసం, జ్వరం, రాత్రిళ్ళు చెమలు కారడం, కడుపునొప్పి, రక్తంతో కఫం రావడం తలనొప్పి ఆకలి తగ్గడం, లింఫ్ గ్రంథుల వాపు, జలోదరం, ఫూర్లల్ ఎఫ్యూజన్. జ్వరం ఉదయాన ఎక్కువగా రావడం ఉంటుంది. వ్యక్తిత్వంలో మార్పు, మెంటల్ ఛేంజ్స్ రావడం వంటి వ్యాధి లక్షణాలుంటాయి. రక్తహీనతతో పాలిపోయి ఉంటారు.



**పిల్లలు :** విరేచనాలు, వాంతులు, ఫిట్స్, తలనొప్పి, జాండీస్, మెడ బిగదీయడం, వెలుతుర్ని చూడలేక పోవడం లివర్, స్ప్లీన్ వాపు రావడం, పోషకాహారలోపం, బరువు తగ్గడం, దగ్గు, ఆయాసం జ్వరం, రాత్రిళ్ళు చెమటలు పట్టడం వంటి వ్యాధి లక్షణాలుంటాయి. కొందరిలో జ్వరం ఉండదు. కాని శరీరం శుషించిపోయి మెటస్టాటిక్ కార్సినోమాలాగా ఉంటుంది. దీన్ని క్రిప్టిక్ మిలియరీ టి.బి. అని అంటారు. ఇది ముసలివారిలోలో ఎక్కువగా కన్పిస్తుంది. క్లినికల్‌గా వ్యాధి తీవ్రతను బట్టి రెండు రకాలుగా ఉంటుంది. □

# శని త్రయోదశి



భూమిపై, అక్కడ నివసించే జీవజాలం పై నవగ్రహాల ప్రభావం ఎప్పుడూ వుంటుంది. అన్ని గ్రహాలలోకీ ముఖ్యంగా శనిగ్రహానికి భయపడని మనిషి వుండరు. ఎందుకంటే శని యొక్క ప్రతికూల దృష్టికి వున్న శక్తి అటువంటిది కనుక.సూర్యభగవానుడు, ఛాయాదేవికి కలిగిన పుత్రుడే శని. యమధర్మరాజు, యమునలకు అగ్రజుడు. వారములలో శనివారం ఏడవది కనుక ఆయనకు ఏడు సంఖ్య అంటే ప్రీతి. ఆయన వాహనం కాకి. శని వల మాత్రమే కాక, మనిషికి కర్మానుసారంగా కూడా కష్టాలు ప్రాప్తిస్తాయి. దానిని ధర్మబద్ధంగా అమలుచేసే వాడు ఆయన. ప్రకోపిస్తే నానా యాతనల పాలుచేయటమేకాక, కరుణించిన వాళ్ళను అందలమెక్కించే శ్రేయోభిలాషి కూడా అవుతాడని చెప్తాయి. నువ్వులు, నల్లవస్త్రం, నీలం, ఇనుము, బద్దకం, అపతిశుభ్రత అన్నవి శనికి నిలయాలు. శని మహత్యంలో బృహస్పతి, దేవతలు, ఋషులు శని ప్రభావం వల్ల పడిన ఇబ్బందుల గురించీ వర్ణింపబడింది. పార్వతీదేవి నలుగు పిండికి ప్రాణంపోసి వినాయకోద్భవం జరిగినపుడు సకల దేవతలూ ఆశీర్వదించగా, శనిదేవుడు తల ఎత్తి చూడలేదని ఆమె కోపగించుకుంది. విధిలేక ఆయన చూసినందువల్లే మానవ రూపంలోని తలను కోల్పోవలసి వచ్చిందని 'బ్రహ్మవైవర్త పురాణం'లో చెప్పబడింది. విక్రమాదిత్య మహారాజుకూడా శనిగ్రహ పీడితుడే.అయితే, ఇందరిపై ప్రభావాన్ని నిరాటంకంగా చూపగలిగిన శని హనుమంతుని విషయంలో వెనుకడుగు వేయక తప్పలేదు. యధాప్రకారం ఆయననూ పట్టి పీడించాలని ప్రయత్నించగా ఆయన అమాంతంగా పెరిగిపోయి విదిలించి కొట్టాడట. సూర్యదేవుడు అదిచూసి హనుమంతుని భక్తితో పూజించిన వారికి శనిబాధలుండవనీ దీవించాడట. శనేశ్వరుడు స్వయంభుగా వెలసిన క్షేత్రం శని శింగణాపూర్. అహమద్ నగర్ జిల్లాలో వుంది. ఈ స్థల పురాణం ప్రకారం ఒకరోజు గొర్రెలకాపరి నేలను త్రవ్వుతుండగా ఆ ఇనుపచువ్వ ఒక రాయికి తగిలి రక్తం వచ్చిందట. అతని కలలోనే శనిదేవుడు కనిపించి తానే అక్కడ వెలసానని, నిత్యపూజలు, శనివారం తైలాభిషేకం చేయించాలని చెప్పారట. అంతే కాకుండా, తనకు ఎలాంటి గుడులూ కట్టకుండా అలా బహిరంగ దేశంలోనే వుంచమని చెప్పి, ఆ ఊళ్ళో దొంగతనాలు, దోపిడీలు జరగకుండా చూస్తానని వరం ప్రసాదించాడట. అందుకే, ఇప్పటికీ అక్క ఎవరింటికీ, షాపులకీ, కార్యాలయాలకూ తలుపులు వుండవు. శనేశ్వరునికున్న అతికొద్ది క్షేత్రాలలో ముంబైలోని దేవనార్, కర్ణాటక రాష్ట్రం లోని పావగడ మరియు తూర్పు గోదావరి జిల్లాలోని మందపల్లి ముఖ్యమైనవి. శని త్రయోదశి రోజున నువ్వులనూనె, బొగ్గులు, నల్ల వస్త్రం, ఇనుము, నవధాన్యాలు ఒక నల్లటి బట్టలో కట్టి దానమివ్వాలి. లేదా పారే నీటిలో వదలాలి. కాకికి ఆహారం పెట్టడం, పేదవారికి నల్లని వస్త్రదానం చేయటం మంచిది. శనివారం రోజున ఎటువంటి నూనెలుగానీ, తోలు సంబంధ వస్తువులు, గొడుగు, నవధాన్యాలను గానీ కొనకపోవటం చేయాలి. ఏ రాశి వాళ్ళయినా శని ప్రతికూలంగా వుంటే, లేదా ఏలినాటి శని దశ నడుస్తుంటే అష్టకష్టాలు పడతారు. కాబట్టి, శని యొక్క అనుకూల దృష్టికోసం శని త్రయోదశీ పూజ వలన శనిదేవుని ప్రసన్నం చేసుకోవటానికి తోడ్పడుతుంది. ఉపవాసంతో 108 సార్లు శనేశ్వర మంత్రాన్ని జపించి శుభానుగ్రహం పొందగలరు.

- దేగల అనితాసూరి,

ఆధ్యాత్మికం

# పని సులువు చేసే గ్లిజరిన్ !

గ్లిజరిన్‌నే గ్లిజరాల్ అని కూడా పిలుస్తారు. కూరగాయల నూనెలు, జంతువుల కొవ్వుల నుంచి తీసే నేచురల్ కాంపౌండ్ ఇది. పారదర్శకంగా ఉండే ఈ ద్రవానికి రంగూ, వాసనా ఉండదు. రుచిలో మాత్రం తియ్యగా ఉంటుంది. మరి దీంతో చాలా రకాల ప్రయోజనాలే ఉన్నాయట. అవేంటో తెలుసుకుందామా !



✪. మేకప్‌ని తొలగించడానికి కఠిన రసాయనాలున్న రిమూవర్లకు బదులుగా గ్లిజరిన్ వాడొచ్చు. ఇది సులువుగా తొలగించడమే కాదు. చర్మాన్నీ పొడిబార న్విదు. ✪ పని చేశాక తరచూ చేతుల్ని శుభ్రపరచుకోవడం తప్పనిసరి. అయితే, డబ్బులు, పెట్టి హ్యాండ్‌వాష్ కొనేబదులు మీరే దాన్ని గ్లిజరిన్ సాయంతో తయారు చేయండి. మనం స్నానం చేయడానికి వాడే సబ్బు అరిగిపోయి చివర్లో చిన్న చిన్న ముక్కలుగా మిగిలిపోతుంది. వాటిని పారేయకుండా సేకరించి ఓ డబ్బాలో వేయండి. అందులో కాసిన్ని నీళ్ల ఐదారు చుక్కల గ్లిజరిన్, రెండు చుక్కల లావెండర్ నూనె జతచేస్తే సరి హ్యాండ్ వాష్ సిద్ధమైపోయినట్లే.

✪ గ్లిజరిన్‌ని ఎక్కువగా బేబీ ప్రొడక్ట్స్‌లో వాడతారు. ఇది చర్మాన్నీ, జుట్టునీ మృదువుగా మారుస్తుంది. అంతేకాదు ఫేషియల్ క్లీనర్‌గానూ, తేమనందించే టోనర్‌గానూ ఉపయోగపడుతుంది.

✪. తాళంచెవి సరిగా పనిచేయపోయినా, డబ్బాల మూతలు ఓ పట్టాన రాకపోయినా, చేతులకు గాజులు ఎక్కకపోయినా నూనె రాయడం సహజమే. దానికి బదులుగా ఈ సారి కాస్త గ్లిజరిన్ ప్రయత్నించండి. ఏ మాత్రం జిడ్డు లేకుండానే మీ పని ఎంత సులువుగా అయిపోతుందో చూడండి.

✪ పూల పరిమళాలు ఆహ్లాదాన్నిపంచుతాయి. అలంకరణలో కనువిందు చేస్తాయి. మరి ఇవి ఎక్కువ సేపు తాజాగా ఉండాలంటే మాత్రం వాటిని ఉంచే నీళ్లల్లో రెండు చుక్కల గ్లిజరిన్ కలిపి చూడండి. □

# సెలవుల్లో సరదాగా..

వేసవి సెలవులు మొదలైన నాటి నుంచి జరిగే ప్రతి విషయమూ పిల్లలకెంతో నచ్చుతుంది. ఎన్నో మధుర అనుభూతుల్ని అందిస్తుంది. వాటిని పదిలంగా భద్రపర్చుకునే అవకాశం ఇవ్వండి. వారికి నచ్చేవన్నీ పొందుపరుస్తూ ఓ చక్కని స్క్రాప్ బుక్ తయారు చేసుకోనివ్వండి. కెమెరాలో నచ్చిన ప్రదేశాలూ, వస్తువులూ, వ్యక్తులను బంధించి.. వాటి కాపీలను అందులో జత చేస్తూ మనసు చెప్పినట్లు రాయనివ్వండి. ఎంత ఉత్సాహంగా చేస్తారో మీరే చూడొచ్చు. ఈ పని వారి సమయాన్ని చక్కగా సద్వినియోగం చేస్తుంది. చిన్నారుల ఊహలకూ, ఆలోచనలకూ ఊతం ఇస్తుంది. బంధాలనూ, చక్కగా వ్యక్తపరిచేందుకు తోడ్పడుతుంది. □



## ఐపిఎల్‌లో అత్యధికంగా..
# చెన్నై, ముంబైకే టైటిల్స్

### ప్లే ఆఫ్స్‌కు 12 సార్లు సూపర్ కింగ్స్

**న్యూఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2025, సీజను 18కి సంబంధించి లీగ్ దశ దాదాపు ముగింపుకు వచ్చేసింది. ఇక మిగిలింది ప్లే ఆఫ్, ఫైనల్ మ్యాచ్‌లే. ఈ నేపథ్యంలో ఇప్పటి వరకూ జరిగిన ఐపీఎల్ సీజన్లలో అత్యధికసార్లు టైటిల్ గెల్చిన జట్లుగా చెన్నై సూపర్ కింగ్స్, ముంబై ఇండియన్స్ నిలిస్తే కేకేఆర్ జట్టు మూడు సార్లు టోర్నీ గెల్చుకుంది. అయితే కొన్ని జట్లు టైటిల్




గెలవకపోయినా అత్యధిక సార్లు ప్లే ఆఫ్ చేరాయి. ఈ 18 సీజన్లలో చెన్నై సూపర్ కింగ్స్ 5 సార్లు టైటిల్ గెల్చుకుంది. ఇదే జట్టు 12 సార్లు అత్యధికంగా ప్లే ఆఫ్స్ చేరింది. ఈ జట్టు తాజాగా ఐపీఎల్ 2023లో టోర్నీ గెల్చుకుంది. ఇక చెన్నై సూపర్ కింగ్స్ తరువాత అత్యధికంగా ప్లే ఆఫ్ చేరిన జట్టుగా ముంబై ఇండియన్స్ గుర్తింపు తెచ్చుకుంది. 10 సార్లు ప్లే ఆప్ చేరగా 5 సార్లు టైటిల్ గెల్చుకుంది. ఈ జట్టు చివరిసారిగా 2020లో టైటిల్ సాధించింది. ఇక రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు పరిస్థితి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఒక్కసారి కూడా టైటిల్ గెలవలేకపోయిన ఆర్సీబీ 10 సార్లు ప్లే ఆఫ్ చేరింది. ఈ సీజన్‌లో 12 మ్యాచ్‌లలో 17 పాయింట్లు సాధించి 2వ స్థానంలో ఉంది.

కోల్‌కతా నైట్‌రైడర్స్ జట్టు ఇప్పటి వరకు 8 సార్లు ప్లే ఆఫ్‌కు చేరింది. మూడు సార్లు ట్రోఫీ గెల్చుకుంది. 2012, 2014 తరువాత గత ఏడాది 2024లో టైటిల్ గెల్చుకుంది. ఈసారి మాత్రం ప్లే ఆఫ్ చేరలేకపోయింది. ఇక సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు ఇప్పటి వరకు 7 సార్లు ప్లే ఆఫ్ చేరగా రెండు సార్లు టైటిల్ గెల్చుకుంది. 2009లో దెక్కన్ ఛార్జర్స్ పేరుతో 2016లో ఎస్ఆర్‌హెచ్ పేరుతో గెల్చుకుంది. గత ఏడాది 2024లో ఫైనల్‌లో పరాజయం చెందింది. ఈసారి ప్లే ఆఫ్ చేరలేకపోయింది. ఇక ఢిల్లీ కేపిటల్స్, రాజస్థాన్ రాయల్స్ జట్లు 6 సార్లు ప్లే ఆఫ్ చేరాయి. రాజస్థాన్ రాయల్స్ 2008లో ఓసారి టైటిల్ గెల్చుకుంది. ఈసారి ప్లే ఆఫ్ చేరలేకపోయింది. ఇక ఢిల్లీ కేపిటల్స్ ఒక్కసారి కూడా టైటిల్ గెలవలేదు. 2020లో ఫైనల్ వరకు చేరింది. పంజాబ్ కింగ్స్ లెవెన్ 3 సార్లు ప్లే ఆఫ్ చేరింది కానీ టైటిల్ గెలవలేకపోయింది. ఈసారి 17 పాయింట్లతో ఇప్పటికే ప్లే ఆఫ్ స్థానం ఖాయం చేసుకుంది. ఇక గుజరాత్ టైటాన్స్ జట్టు తొలి సీజన్ 2022లోనే ఛాంపియన్‌గా నిలిచింది. ఇప్పుడు మూడోసారి ప్లే ఆఫ్ చేరింది. లక్నో సూపర్ జెయింట్స్ రెండు సార్లు ప్లే ఆఫ్ చేరింది. ఈసారి ప్లే ఆఫ్‌కు ముందే నిష్క్రమించింది.



## జూ. ప్రపంచ కప్ షూటింగ్‌లో
# కనక్‌కు స్వర్ణం

**న్యూఢిల్లీ:** జూనియర్ ప్రపంచ కప్-2025లో భారత్ ఖాతాలో తొలి బంగారు పతకం చేరింది. భారత్ షూటర్ కనక్ పసిడి పతకంతో మెరిసింది. జర్మనీలోని సుహ్లాలో జరుగుతున్న అంతర్జాతీయ షూటింగ్ స్పోర్ట్ ఫెడరేషన్ (ఐఎస్ఎస్ఎఫ్) జూనియర్ ప్రపంచ కప్‌లో భాగంగా శుక్రవారం షూటర్ కనక్ భారతదేశానికి తొలి బంగారు పతకాన్ని అందించింది. గత సంవత్సరం లిమాలో జరిగిన జూనియర్ ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో రజత పతక విజేత కనక్, మహిళల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ ఫైనల్‌లో 239 పాయింట్లు సాధించి పసుపు లోహాన్ని కైవసం చేసుకుంది. ఆమె రెండుసార్లు ఒలింపియన్ మరియు ప్రస్తుత యూరోపియన్ ఛాంపియన్ అయిన మోల్డోవాకు చెందిన అన్నా డుల్సేను 1.7 పాయింట్ల తేడాతో అధిగమించింది. చైనీస్ తైపీకి చెందిన చెన్ యెన్‌చింగ్ కాంస్య పతకాన్ని గెలుచుకుంది. అదే సమయంలో, మరో భారత షూటర్ ప్రాచి ఐదవ స్థానంలో నిలిచింది. ఇతర ఈవెంట్లలో, భారత్‌కే చెందిన వంశిక తివారీ, యశస్వి రాథోడ్ మరియు మోహికా సిసోడియా వరుసగా 15వ, 19వ, 28వ స్థానాల్లో నిలిచారు. పురుషుల స్కీట్ విభా గంలో, హర్మెహర్ సింగ్ లల్లీ తృటిలో ఫైనల్స్‌కు దూరమ య్యాడు. 117 పాయింట్లతో క్వాలిఫయర్స్‌లో ఏడవ స్థానంలో నిలిచాడు. అంతకుముందు అడ్రియన్ కర్మాకర్ 50 మీటర్ల రైఫిల్ ప్రోన్ ఈవెంట్‌లో రజతంతో భారత్ పతక ఖాతాను తెరిచింది. స్కీట్ షూటర్ రైజా ధిల్లాన్ అద్భుతమైన ప్రదర్శనతో రజత పతకాన్ని సాధించింది. 21ఏళ్ల ధిల్లాన్ ఫైనల్స్‌లో తన 60 షాట్‌లలో 51 షాట్‌లను బద్దలుకొట్టింది, అలాగే 53షాట్‌లతో స్వర్ణం సాధించిన గ్రేట్ బ్రిటన్‌కు చెందిన ఫోబ్ బోడ్లీస్కాట్ తర్వాత రెండవ స్థానంలోనిలిచింది. ఈ ఈవెంట్‌లో ప్రస్తుత స్టాండింగ్స్ ప్రకారం భారత్ మొత్తం మూడు పతకాలతో ముందంజలో ఉంది.

# చెలరేగిన ఇంగ్లాండ్

### జింబాబ్వేపై 498 పరుగుల భారీ స్కోర్



**న్యూఢిల్లీ:** జింబాబ్వేతో జరుగుతున్న తొలి టెస్టులో ఇంగ్లాండ్ బ్యాటర్లు చెలరేగి ఆడుతున్నారు. నాటింగ్ హమ్ వేదికగా ట్రెంట్ బ్రిడ్జ్ లో ప్రారంభమైన మ్యాచ్‌లో తొలి రోజే భారీ స్కోర్ చేయడం విశేషం. పసికూన జింబాబ్వేపై ఇంగ్లాండ్ ప్రతాపం చూపించారు. ఆడుతుంది టెస్ట్ అయినప్పటికీ వన్డే తరహాలో బ్యాటింగ్ చేస్తూ ప్రత్యర్థికి చుక్కలు చూపించారు. దీంతో తొలి రోజే ఇంగ్లాండ్ 88 ఓవర్లలో 498 పరుగుల భారీ స్కోర్ చేయడం విశేషం. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ కు దిగిన ఇంగ్లాండ్ కు ఓపెనర్లు అదిరిపోయే ఆరంభం ఇచ్చారు. తొలి వికెట్ కు ఏకంగా 231 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ప్రమాదకరంగా మారుతున్న ఈ జోడీని మాధవీర విడగొట్టాడు. హిట్టింగ్ తో 134 బంతుల్లోనే 140 పరుగులు చేసిన బెన్ డకెట్ ఔటయ్యాడు. ఈ దశలో క్రాలీ, ఓలీ పోప్ ఇన్నింగ్స్ ను ముందుకు తీసుకెళ్లారు. రెండో వికెట్ కు వీరిద్దరూ 137 పరుగుల భాగస్వామ్యం నిర్మించారు. ఈ క్రమంలో సెంచరీ చేసిన క్రాలీ 124 పరుగుల వద్ద సికిందర్ రాజా బౌలింగ్ లో ఎల్బీడబ్ల్యూ రూపంలో వెనుదిరిగాడు. ఆ తర్వాత పోప్, రూట్ కలిసి మరో సెంచరీ భాగస్వామ్యం నెలకొల్పడం విశేషం. రూట్ 34 పరుగులు చేసి ఔటైనా పోప్ 170 పరుగులు చేసి జెయంగా నిలిచాడు. టాపార్డర్ లో ముగ్గురు సెంచరీలతో అదరగొట్టడంతో తొలి రోజు అట ముగిసే సమయానికి 3 వికెట్ల నష్టానికి 498 పరుగులు చేసింది. క్రీజ్ లో పోప్ (169), హ్యారీ బ్రూక్ (9) ఉన్నారు. జింబాబ్వే బౌలర్లలో మధవీర, సికిందర్ రాజా, ముజరభని తలో వికెట్ పడగొట్టారు.

# యూరప్‌లో జూన్ 7 నుండి హాకీ లీగ్

### భారత్ పురుషుల జట్టు ప్రకటన

**న్యూఢిల్లీ:** ఇంటర్నేషనల్ హాకీ ఫెడరేషన్ హాకీ ప్రొ లీగ్‌కు ఏర్పాట్లు తుది దశకు చేరుకున్నాయి. జూన్ 7వ తేదీ నుండి యూరప్‌లోని అమ్‌స్టెల్‌వీన్, నెదర్లాండ్స్, అంట్వెర్ప్, బెల్జియంలో భారత్ పురుషుల హాకీ జట్టు పర్యటించనుంది. 7, 9వ తేదీల్లో నెదర్లాండ్స్‌తోను, 11, 12 తేదీల్లో అర్జెంటీనాతో భారత్ జట్టు తలపడనుంది. తదుపరి 14, 15 తేదీల్లో ఆస్ట్రేలియాతోను, 21, 22 తేదీల్లో బెల్జియంతో మ్యాచ్‌లు ఆడనుంది. ఈ నేపథ్యంలో 24 మందితో కూడిన భారత్ జట్టును భారత్ హాకీ సమాఖ్య ప్రకటించింది. అనుభవజ్ఞులు, యువ ప్లేయర్లతో భారత్ హాకీ జట్టును సమతూకంగా ఏర్పాటు చేశారు. హాకీ ప్రపంచ కప్‌కు అర్హత సాధించిన నేపథ్యంలో ప్రతీ పాయింట్



కీలకం కావడంతో అన్ని మ్యాచ్‌ల్లోనూ విజయాలు సాధించేందుకు పట్టుదలతో జట్టును నిర్మించింది. ఇక భారత్ పురుషుల హాకీ జట్టులో గోల్ కీపర్స్‌గా కృషన్ బహదూర్ పాఠక్, సూరజ్, డిఫెండర్లుగా సుమిత్, అమిత్ రోహిదాస్, జుగ్‌రాజ్ సంగ్, నీలమ్ సంజీవ్, హర్మన్ ప్రీత్ సింగ్, జర్మన్ ప్రీత్ సింగ్, సంజయ్, యశ్ దీప్ సివాచ్, మిడ్ ఫిల్డర్లుగా రాజ్‌కుమార్ పాల్, నీలకంఠ శర్మ, హార్తిక సింగ్, రాజిందర్ సింగ్, మన్ ప్రీత్ సింగ్, వివేక్ సాగర్ ప్రాద్, శంషేర్ సింగ్, ఫార్వర్డ్స్‌గా గుర్జాంత్ సింగ్, అభిషేక్, శైలానంద్ లక్రా, మన్‌దీప్ సింగ్, లలిత్ కుమార్ ఉపాధ్యాయ్, దిల్ ప్రీత్ సింగ్, సుఖ్‌జీత్ సింగ్ ఉన్నారు.

# కొరియా ఓపెన్‌లో మెరిసిన సంధు




**న్యూఢిల్లీ:** కోలోన్ కొరియా ఓపెన్‌లో కఠినమైన పోటీ మధ్య యువరాజ్ సంధు మెరిశాడు. ఆసియా టూర్‌లో భాగంగా కోలోన్ కొరియా ఓపెన్‌లో చోటు దక్కించుకున్న ఏకైక భారతీయుడిగా యువరాజ్ సంధు నిలిచాడు. సంధు 2వ ఓవర్ 73తో ముగించి 48వ స్థానంలో నిలిచాడు. కొరియాకు చెందిన యుజున్ జంగ్ సవాలుతో కూడిన మొదటి రౌండ్‌ను నడిపించాడు.

సంధు 10వ హోల్ నుండి ఆట ప్రారంభించి, బర్డీతో ఓపెనింగ్ చేశాడు, మరో రెండు బర్డీలు మరియు రెండు బోగీలను సాధించి మొదటి తొమ్మిదిలో వన్ అండర్‌గా నిలిచాడు. అయితే, వెనుక తొమ్మిదిలో మూడు బోగీలను పడగొట్టడం వలన అతని స్కోరు 73కి చేరుకుంది. ఇక ఇంతలో, జీవ్ మిల్కా సింగ్ మరియు ఎస్ఎస్‌పి చౌరాసియా ఇబ్బందులను ఎదుర్కొన్నారు. సింగ్ 6 ఓవర్లలో 77 పరుగులు చేసి 110వ స్థానంలో నిలిచాడు, చౌరాసియా 10 ఓవర్లలో 81 పరుగులు చేసి 137వ స్థానంలో నిలిచింది.

# స్టాక్స్ వర్సెస్ బాండ్లు..

**ముంబై, మే 23:** స్టాక్ మార్కెట్లో పెట్టుబడి పెట్టడం అనేది కాస్త రిస్క్‌తో కూడిన వ్యవహారం అయినప్పటికీ, అధ్యయనం అదేవిధంగా మార్కెట్ పట్ల అవగాహన పెంచుకొని, నిపుణుల సలహాలు పాటిస్తూ ముందుకు వెళితే దీర్ఘకాలికంగా మంచి రిటర్న్ పొందే అవకాశం ఉంటుంది. అయితే స్టాక్ మార్కెట్లో పెట్టుబడులు అనేవి రిస్క్ వ్యవహారం అని చెప్పవచ్చు. ముఖ్యంగా అంతర్జాతీయ జాతీయ పరిణామాలు వీటిని ప్రభావితం చేస్తూ ఉంటాయి. దీంతో పాటు స్టాక్ మార్కెట్‌కు బదులుగా బాండ్ మార్కెట్ కూడా ఉంటుంది. వీటిని కార్పొరేట్ సంస్థలు ప్రభుత్వ సంస్థలు కూడా విడుదల చేస్తూ ఉంటాయి. ఈ బాండ్ల విలువ అనేది ఆ సంస్థల పెర్ఫార్మన్స్‌ను బట్టి ఉంటుంది. ఇండియన్ బాండ్ మార్కెట్లో కూడా కనిపిస్తోంది. కార్పొరేట్ బాండ్ మార్కెట్ 2.69 లక్షల కోట్ల డాలర్ల స్థాయిని అధిగమించింది.

ముఖ్యంగా సెబి రూల్స్ మార్చడంలో ఈ సారి బాండ్ మార్కెట్లో చక్కటి పెర్ఫార్మెన్స్ కనిపిస్తోంది. ముఖ్యంగా కార్పొరేట్ బాండ్ల ఫేస్ వాల్యూను రూ.10 లక్షల నుంచి రూ.10వేలకి తగ్గించడం ద్వారా చిన్న పెట్టుబడి దారులు కూడా బాండ్ మార్కెట్లో పెట్టుబడి పెట్టడం సులభంగా మారింది. మరోవైపు గ్లోబల్ బాండ్ ఇండెక్స్‌లో భారత్ ఎంట్రీ ఇవ్వడం జెపిమోర్గాన్, బ్లూమ్‌బర్గ్, ఎఫ్‌టిఎస్ఇ రుసేల్ వంటి గ్లోబల్ ఇండెక్స్‌లలో భారత్ బాండ్ మార్కెట్లో విదేశీ పెట్టుబడుల పెద్ద ఎత్తున రావడం ప్రారంభించాయి. అయితే ఆర్‌బిఐ వడ్డీరేట్లు తగ్గించినట్లయితే మాత్రం బాండ్లపై వడ్డీ ధర తగ్గుతుంది. తద్వారా తక్కువ ఆదాయం లభిస్తుంది. ఆదాయాన్ని బట్టి బేరీజు వేసుకున్నట్లయితే బాండ్లు స్థిరమైన ఆదాయం అందిస్తాయి.




ఎఎఎ రేటింగ్ ఉన్న బాండ్లు ఏడు నుంచి ఎనిమిది శాతం రాబడి అందిస్తాయి. అదే స్టాక్ మార్కెట్లో అయితే రిస్క్ ఎక్కువగా ఉంటుంది. అదే సమయంలో అధిక రాబడి కూడా లభించే అవకాశం ఉంటుంది. సాధారణంగా బాండ్లు మూడు రకాలుగా ఉంటాయి. షార్ట్ టెర్మ్: వీటిలో ప్రధానంగా ఎఎఎ షార్ట్ టెర్మ్ బాండ్లు ముఖ్యమైనవి. అలాగే రెండోది మిడ్ టెర్మ్: బాండ్లు, స్టాక్స్ మిక్స్ అయి ఉంటాయి. లాంగ్ టెర్మ్ 7 సంవత్సరాల కన్నా ఎక్కువ కాలం ఉంటాయి.

## ఈ యేడాదిలో అత్యధిక స్కూటర్ విక్రయాలు ఇవే..

**న్యూఢిల్లీ, మే 23:** భారతదేశం వరుసగా రెండవ సంవత్సరం ప్రపంచంలోనే అతిపెద్ద ఎలక్ట్రిక్ త్రీవీలర్ల మార్కెట్‌గా నిలిచింది. గత సంవత్సరం భారతదేశంలో ఎలక్ట్రిక్ త్రీవీలర్ల అమ్మకాలు దాదాపు 20 శాతం పెరిగి దాదాపు ఏడు లక్షల యూనిట్లకు చేరుకున్నాయి. ఈ సమాచారం అంతర్జాతీయ ఇంధన సంస్థ (ఐఇఎ) నివేదికలో అందించింది. ప్రపంచ ఎలక్ట్రిక్ త్రీవీలర్ మార్కెట్లో భారతదేశం



అత్యధిక వృద్ధిని సాధిస్తోందని పారిస్‌కు చెందిన ఎనర్జీ రెగ్యులేటర్ తన గ్లోబల్ 'ఇవి' ఔట్‌లుక్2025లో తెలిపింది. గత సంవత్సరంతో పోలిస్తే ప్రపంచ వ్యాప్తంగా త్రీవీలర్ మార్కెట్ ఐదు శాతం క్షీ ణించినప్పటికీ, ఎలక్ట్రిక్ త్రీవీలర్ అమ్మకాలు 2024 నాటికి 10 శాతం కంటే ఎక్కువ పెరిగి 1 మిలియన్ వాహ నాలను దాటవచ్చని అంచనా. మొత్తం త్రీవీలర్ అమ్మకాలలో ఎలక్ట్రిక్ త్రీవీలర్ అమ్మ కాలు దాదాపు నాలుగింట ఒక వంతు వాటా కలిగి ఉన్నాయి. 2023 నాటికి ఇది 20శాతానికి పైగా పెరుగుతుంది. ఈ మార్కెట్ చాలా కేంద్రీకృతమై ఉంది. వీటిలో చైనా, భారత దేశం కలిసి మొత్తం ఎలక్ట్రిక్, సాంప్రదాయ త్రిచక్ర వాహనాల అమ్మకాలలో 90 శాతానికిపైగా వాటా కలిగి ఉన్నాయి. గత మూడు సంవత్సరాలుగా చైనాలో మూడు చక్రాల వాహనాల విద్యుదీకరణ 15శాతం కంటే తక్కువగా స్తబ్దుగా ఉందని నివేదిక పేర్కొంది. 2023లో భారతదేశం చైనాను అధిగమించి ప్రపంచంలోనే అతిపెద్ద ఎలక్ట్రిక్ త్రీవీలర్ల మార్కెట్‌గా అవతరించింది. 2024లో ఈ స్థానాన్ని నిలుపుకుంది. అమ్మకాలు సంవత్సరానికి 20 శాతం పెరిగి దాదాపు 700,000 వాహనాలకు చేరుకున్నాయి. 2024లోవిద్యుత్ అమ్మకాలు రికార్డు స్థాయిలో 57శాతం వాటాను కలిగిఉంటాయి. ఇది గత సంవత్సరం కంటే మూడుశాతం ఎక్కువ. కొత్తపిఎంఇ- డ్రైవ్ పథకం కింద విధాన మద్దతు కారణంగా ఈపెరుగుతున్న ధోరణి కొనసాగే అవకాశం ఉందని పేర్కొంది. ఈపథకం కింద 2024లో వాణిజ్య ఉపయోగం కోసం 3,00,000 కంటే ఎక్కువ ఎలక్ట్రిక్ త్రీవీలర్లకు మద్దతు ఇవ్వడానికి బడ్జెట్ కేటాయించింది. చైనా, భారతదేశం, ఆగ్నేయాసియా ప్రపంచంలోనే అతిపెద్ద ద్విచక్ర, త్రిచక్ర వాహన మార్కెట్లు అని, 2024లో ఈ వాహనాల ప్రపంచఅమ్మకాలలో 80 శాతంవాటాను కలిగి ఉన్నాయని ఐఇఎ తెలిపింది.

## టాటా ఏస్ వాహనాల కోసం ప్రత్యేక కిట్

**ముంబై, మే 23:** ఇటీవల కాలంలో గ్రామీణ ప్రాంత యువత కొంత మంది వస్తు రవాణాకు అనుగుణంగా ఉండే టాటా ఏస్ వాహనాలను కొనుగోలు చేసి వాటి ద్వారా జీవనోపాధి పొందుతున్నారు. అయితే వారికి టాటా ఏస్ నిర్వహణ ఖర్చు ముఖ్యంగా డీజిల్ ఖర్చు అధికంగా ఉంటుంది. ఈ ఖర్చును తగ్గించుకునేలా ఓ కంపెనీ 'ఇవి' కిట్‌ను విడుదల చేశారు. సాంప్రదాయ ఐసీఈ ఇంజిన్ నుంచి ఎలక్ట్రిక్ వాహనాలుగా మార్చడానికి రూపొందించిన రెట్రోఫిట్ కిట్‌ను సన్ మొబిలిటీ బ్లూవీల్ భాగస్వామ్యంతో విడుదల చేసింది. ఈ కొత్త ఈవీల భారీ ధర లేకుండా ఫ్లీట్ ఆపరేటర్లు ఎలక్ట్రిక్ మొబిలిటీకి మారడాన్ని సులభతరం చేస్తుందని ఆ కంపెనీల ప్రతినిధులు చెబుతున్నారు. సన్ మొబిలిటీకు సంబంధించిన బ్యాటరీ స్వాపింగ్ టెక్నాలజీని సమగ్రపరచడం ద్వారా ఈ కిట్లు టాటా ఏస్ వాహనాలను మార్చు కోదగిన బ్యాటరీలతో ఎలక్ట్రిక్ యూనిట్లుగా పనిచేయడానికి వీలు కల్పిస్తాయి. తద్వారా గణనీయమైన ఖర్చు ఆదాతో పాటు కార్యాచరణ ప్రయోజనాలను పొందవచ్చు. రెట్రోఫిట్ కిట్లు మొదట ఎన్‌సీఆర్ ప్రాంతంలో అందుబాటులో ఉంటాయి. భవిష్యత్‌లో ఇతర రాష్ట్రాలకు విస్తరించే ప్రణాళికలు ఉన్నాయని కంపెనీ ప్రతినిధులు చెబుతున్నారు. 'ఇవి' రెట్రోఫిట్టింగ్ అంటే పెట్రోల్, డీజిల్ లేదా సీఎన్‌జీ వాహనాన్ని ఎలక్ట్రిక్ వాహనంగా మార్చే ప్రక్రియ. అంతర్గత దహన యంత్రాన్ని ఎలక్ట్రిక్ మోటారుతో భర్తీ చేసి బ్యాటరీ ప్యాక్‌ను ఇన్‌స్టాల్ చేస్తారు. ఈ మార్పిడిలో వాహన అసలు నిర్మాణం, డిజైన్‌ను అలానే ఉంచుతూ మోటారు, బ్యాటరీ, తరచుగా కొత్త నియంత్రణ వ్యవస్థ వంటి కొత్త భాగాలను అమరుస్తారు. ఈ విధానం బ్రాండ్‌న్యూ 'ఇవి'ని కొనుగోలు చేయకుండా ఎలక్ట్రిక్ మొబిలిటీకి మారడానికి ఖర్చుతో కూడుకున్న మార్గాన్ని అందిస్తుంది. సీఎన్‌జీ వాహనాల నుండి మారుతున్న ఫ్లీట్ ఆపరేటర్లు నెలవారీ ఖర్చులో దాదాపు 30 శాతం తగ్గింపును ఆశించవచ్చు. డీజిల్ నుండి మారుతున్న వారు 40 శాతం వరకు ఆదా పొందుతారు. ఈ మార్పిడి



ఆర్థిక ప్రయోజనాలను అందించడమే కాకుండా ఇప్పటికే ఉన్న వాహనాల జీవిత కాలాన్ని పొడిగించుకోవచ్చు. కొత్త రెట్రోఫిట్ సొల్యూషన్ ఎలక్ట్రిక్ వాహనాల స్వీకరణ వైపు ప్రభుత్వ ప్రోత్సాహానికి అనుగుణంగా ఉంటుంది. బ్రాండ్‌న్యూ వాహనాల్లో పెట్టుబడి పెట్టకుండా నియంత్రణ ప్రమాణాలను పాటించడానికి టాటా ఏస్ వాహనదారులకు ఆచరణాత్మక ప్రత్యామ్నాయాన్ని అందిస్తుంది.

## ఇపిఎఫ్ఒలో అమలైన ఐదు కీలక మార్పులు

**వాణిజ్యం**

**ముంబై, మే 23:** ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (ఇపిఎఫ్ఒ) 2025 సంవత్సరంలో తన సభ్యుల కోసం అనేక ప్రధాన మార్పులను చేసింది. ఇది ప్రక్రియలను సులభతరం, డిజిటల్, పారదర్శకంగా మార్చడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ మార్పులు ఉద్యోగులకు మాత్రమే అను కూలమైనవి కావు. కానీ అది వారి పొదుపు, పెన్షన్ సంబంధిత విషయాలను కూడా ప్రభావితం చేస్తుంది. ఈ ఐదు ప్రధాన మార్పులను మనం అర్థం చేసుకుందాం. ఇప్పుడు ఇపిఎఫ్ఒలో మీ ప్రొఫైల్‌ను అప్‌డేట్ చేయడం చాలా సులభం అయింది. మీ యూనివర్సల్ అకౌంట్ నంబర్ ఆధార్‌తో లింక్ చేయబడి ఉంటే, మీరు మీ పేరు, పుట్టిన తేదీ, లింగం, జాతీయత, తల్లిదండ్రుల పేరు, వైవాహిక స్థితి, జీవిత భాగస్వామి పేరు, ఉద్యోగ ప్రారంభ తేదీ వంటి వివరాలను ఎటువంటి పత్రం లేకుండా ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేయవచ్చు. అయితే, అక్టోబర్ 1, 2017కి ముందు గేతివి సృష్టించబడిన వారు, కొన్ని సందర్భాల్లో కంపెనీ నుండి అనుమతి తీసుకోవలసి ఉంటుంది. ఈ మార్పు ఉద్యోగుల సమయం, శ్రమను ఆదా చేయడంలో సహాయపడుతుంది. గతంలోఉద్యోగాలు మారేటప్పుడు పీఎఫ్ బదిలీ చేయడం సంక్లిష్టమైన, సమయం తీసుకునే ప్రక్రియ. దీనికి కంపెనీ ఆమోదం అవసరం. కానీ జనవరి 15, 2025 నుండి ఇపిఎఫ్ఒ దానిని సులభతరం చేసింది. ఇప్పుడు చాలా సందర్భాలలో పాత లేదా కొత్త కంపెనీ ఆమోదం అవసరంఉండదు. మీ యుఎఎన్ ఆధార్‌తో లింక్ చేయబడి, వివరాలు (పేరు, పుట్టిన తేదీ, లింగం) సరిపోలితే, పీఎఫ్ బదిలీ వేగంగా జరుగుతుంది. ఇది మీ పొదుపు నిర్వహణ, కొనసాగింపును నిర్ధారిస్తుంది. జనవరి 1, 2025 నుండి ఇపిఎఫ్ఒ కేంద్రీకృత పెన్షన్ చెల్లింపు వ్యవస్థను ప్రారంభించింది. ఇప్పుడు పెన్షన్ ఎన్‌పిసిఐ ప్లాట్‌ఫామ్ ద్వారా నేరుగా ఏదైనా బ్యాంకు ఖాతాకు పంపబడుతుంది. గతంలో పెన్షన్ చెల్లింపు కోసం పెన్షన్ చెల్లింపు ఆర్డర్‌ని ఒక ప్రాంతీయ కార్యాలయం నుండి మరొక ప్రాంతీయ కార్యాలయానికి బదిలీ చేయాల్సి వచ్చేది. దీని వలన ఆలస్యం జరిగింది. ఇప్పుడు ఈ ప్రక్రియ ముగిసింది. అలాగే, పెన్షనర్లు డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్‌ను సులభంగా సమర్పించగలిగేలా కొత్త పిపిఓని యుఎఎన్‌తో లింక్ చేయడం తప్పనిసరి. అధిక జీతం ఆధారంగా పెన్షన్ తీసుకోవాలనుకునే ఉద్యోగుల కోసం పెన్షన్ నియమాలను ఇపిఎఫ్ఒ స్పష్టంచేసింది. ఇప్పుడు అందరికీ ఒకే ప్రక్రియ అనుసరించబడుతుంది. ఉద్యోగిజీతం నిర్దేశించిన పరిమితి కంటే ఎక్కువగా ఉండి, అతను అదనపు సహకారాలు చెల్లిస్తే అతను అధిక జీతంతో పెన్షన్ పొందవచ్చు. ప్రైవేట్ ట్రస్టులను నడుపుతున్న కంపెనీలు కూడా ఇపిఎఫ్ఒ నియమాలను పాటించాల్సిఉంటుంది. ఈనియమం పెన్షన్‌మొత్తాన్ని పెంచడంలో సహాయపడుతుంది. జనవరి 16, 2025న జాయింట్ డిక్లరేషన్ (జెడి) ప్రక్రియను సులభతరం చేయడానికి ఇపిఎఫ్ఒ కొత్త మార్గదర్శకాలను జారీ చేసింది. ఇప్పుడు తప్పు లేదా అసంపూర్ణ సమాచారాన్ని సరిదిద్దడం సులభం అవుతుంది. క్లెయిమ్‌ల ప్రక్రియ వేగంగా, పారదర్శకంగా ఉంటుంది.




# ఎగుమతుల్లో భారత్ భేష్

**ముంబై, మే 23:** ఇటీవల విడుదలైన డేటా ప్రకారం దేశంలో పెట్రోలియం ఉత్పత్తులు, వజ్రాలు వంటి సాంప్రదాయ ఎగుమతులను అధిగమించి భారతదేశ స్మార్ట్‌ఫోన్ ఎగుమతులు గత మూడేళ్లల్లో బాగా పెరిగాయి. అమెరికాకు దాదాపు ఐదు రెట్లు, జపాన్‌కు దాదాపు నాలుగు రెట్లు పెరిగాయి. స్మార్ట్‌ఫోన్ ఎగుమతులు 2023-24లో 15.57 బిలియన్ల డాలర్లు, 2022-23లో 10.96 బిలియన్ల డాలర్ల నుంచి 2024-25లో 24.14 బిలియన్ల డాలర్లకు చేరుకున్నాయి. గత ఆర్థిక సంవత్సరంలో భారతదేశం స్మార్ట్‌ఫోన్ ఎగుమతుల్లో అత్యధిక వృద్ధిని నమోదు చేసిన మొదటి ఐదు దేశాలు అమెరికా, నెదర్లాండ్స్, ఇటలీ, జపాన్, చెక్ రిపబ్లిక్‌గా ఉన్నాయి. అమెరికాకు భారతదేశం ఎగుమతులు 2022-23లో 2.16 బిలియన్ల డాలర్ల నుంచి 2023-24లో 5.57 బిలియన్ల డాలర్లకు, 2024-25లో 10.6 బిలియన్ల డాలర్లకు పెరిగాయి. ఎగుమతుల విషయంలో జపాన్‌లో కూడా గణనీయమైన ఎగుమతి వృద్ధి నమోదైంది. ఈ దేశానికి ఎగుమతులు 2022-23లో 120 మిలియన్ల డాలర్లకు నుంచి 2025 ఆర్థిక సంవత్సరంలో 520 మిలియన్ల డాలర్లకు పెరిగాయి. ఈ వేగవంతమైన పెరుగుదల వల్ల స్మార్ట్ ఫోన్లు భారతదేశంలో అత్యధికంగా ఎగుమతి చేసిన వస్తువుల్లో ఒకటిగా మారిందని. పెట్రోలియం ఉత్పత్తులు, వజ్రాలు వంటి ఎగుమతులను అధిగమించడానికి దోహదపడిందని వాణిజ్య మంత్రిత్వ శాఖ అధికారి తెలిపారు. ఉత్పత్తిసంబంధిత ప్రోత్సాహక (పీఎల్ఐ) పథకం వంటి ప్రభుత్వ పథకాల వల్ల వృద్ధి వేగంగా పెరిగిందని నిపుణులు చెబుతున్నారు.




'మేక్ ఇన్ ఇండియా' సర్వీస్ నివేదిక ప్రకారం 2024లో భారతదేశ స్మార్ట్‌ఫోన్ ఎగుమతుల్లో ఆపిల్, సామ్‌సంగ్ దాదాపు 94 శాతం వాటాను కలిగి ఉన్నాయి. 2024లో మేడ్‌ఇన్ ఇండియా స్మార్ట్‌ఫోన్ ఎగుమతులు సంవత్సరానికి 6 శాతం పెరిగాయి. 2025లో భారతదేశంలో స్మార్ట్‌ఫోన్ తయారీ వృద్ధి అంచనా 2025లో రెండంకెలలో పెరుగుతుందని నిపుణులు స్పష్టం చేస్తున్నారు.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.